LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

లోకల్ గైడ్ www.localguidenews.com
తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జిలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,187 | పేజీలు -12 | ఆదివారం - 02 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-

## ఈ20 పెట్రోల్‌పై కేజ్రీవాల్ యుద్ధం
### 'అధ్యయనం లేదు.. స్పష్టత లేదు' అంటూ తీవ్ర విమర్శలు



- ఇలాంటి నిర్ణయాల వల్ల ప్రజలు నష్టపోతారన్న కేజ్రీవాల్
- వాహనాల మైలేజ్ గణనీయంగా పడిపోతుందని ఆందోళన
- ఈ20 విధానం ఏమాత్రం శ్రేయస్కరం కాదని వ్యాఖ్య

## అజిత్ దోవల్‌కు లోక్‌మాన్య తిలక్ జాతీయ పురస్కారం
### అమిత్ షా చేతుల మీదుగా ప్రధానం



- పుణేలో తిలక్ 106వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పురస్కారం అందజేత
- కార్యక్రమంలో పాల్గొన్న ఫడ్నవిస్, ఏక్ నాథ్ షిండే, సునేత్ర పవార్
- జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో పాటు రూ. 1 లక్ష నగదు బహుమతి

## చంద్రుడిని ఢీకొట్టనున్న స్పేస్‌ఎక్స్ రాకెట్..
### శాస్త్రవేత్తల్లో ఉత్కంఠ



- చంద్రుడివైపు దూసుకెళ్తున్న స్పేస్‌ఎక్స్ రాకెట్ శైదశ
- గంటకు 8,700 కి.మీ. వేగంతో ఢీకొట్టే అవకాశం
- ఐన్‌స్టీన్ క్రేటర్ సమీపంలో ప్రభావం
- కొత్త గుంత, ధూళి మేఘం ఏర్పడతాయని అంచనా

# భోగాపురం విమానాశ్రయం
# ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వే..
### భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ..

- ★ఈ గడ్డపై అడుగుపెట్టడం ఎంతో గర్వకారణం: ప్రధాని మోదీ
- ★ఉత్తరాంధ్ర పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ
- ★రూ.18 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం
- ★భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు అల్లూరి సీతారామరాజు పేరు ఖరారు
- ★గిరిజన మహిళల థింసా నృత్యం ప్రపంచ రికార్డు సాధించిందన్న ప్రధాని
- ★చంద్రబాబు దార్శనికతను మనస్ఫూర్తిగా అభినందించిన మోదీ
- ★ప్రారంభోత్సవంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్




భోగాపురం: పవిత్రమైన ఉత్తరాంధ్ర గడ్డపై అడుగుపెట్టడం తనకు ఎంతో గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సహా సుమారు రూ.18 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో, తెలుగులో అందరికీ నమస్కారం అంటూ ప్రసంగాన్ని ప్రారంభించారు. మిగతా 2 లో

### ఏ యాక్టర్ల ఫోన్లు ట్యాప్ కాలేదన్నారు..
# ఫేక్ న్యూస్‌పై కేటీఆర్

- ప్రగతి భవన్‌లో కేసీఆర్ క్యాంప్ ఆఫీస్ పెడితే 150 బెడ్‌రూమ్‌లున్నాయని ప్రచారం చేశారు...మరి ఇప్పుడక్కడ ఎవరుంటున్నారు..?
- రూ.84 వేల కోట్ల ఖర్చయిన కాళేశ్వరం ప్రాజెక్టును రూ.లక్ష కోట్ల కుంభకోణమని ప్రచారం చేశారు
- ఫోన్ ట్యాపింగ్‌లో నన్ను విచారణకు పిలిస్తే పోయాను. ఏ యాక్టర్ల ఫోన్లు ట్యాప్ అయ్యాయి

నిజం గడప దాటేలోపే అబద్ధం అంగీ లాగేసుకుని ఊరంతా తిరిగి వచ్చేస్తుంది



హైదరాబాద్: సోషల్ మీడియా ద్వారా ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మీడియాలో, సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ వస్తే అవును తప్పకుండా (ఫ్యాక్ట్ చెక్) నిజాలను నిర్ధారించుకోవాలని మిగతా 2 లో



### ఉగ్రరూపం దాల్చిన గోదావరి.. పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించిన మంత్రి సీతక్క

- భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులు
- మంగపేటలో అధికారులతో కలిసి పర్యటించిన సీతక్క
- వరద నిర్వాసితులతో నేరుగా మాట్లాడిన మంత్రి



### స్కిల్ వర్సిటీలో రిసెర్చ్ సెంటర్‌ను
# ఏర్పాటు చేయాలి

- పోర్టులకు అనుసంధానంగా రహదారులను అభివృద్ధి చేస్తాం
- భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం పోర్టు వరకు 12 లేన్ల రహదారి నిర్మిస్తున్నాం
- బిల్‌గేట్స్, బిల్‌క్లింటన్‌ను హైదరాబాద్‌కు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదే.. సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు

హైదరాబాద్: స్కిల్ యూనివర్సిటీలో రిసెర్చ్ సెంటర్ ఏర్పాటుచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇంజినీరింగ్ కాలేజీల్లోని విద్యార్థులకు మిగతా 2 లో

# పెట్టుబడులకు సురక్షిత స్థానమైన
# తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలి
### సీఐఐ ఉత్తరాది ప్రతినిధులతో భేటీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ పాలనలో కొన్ని పాలసీలు ప్రవేశపెట్టారని
- మీ పెట్టుబడులకు రక్షణ
- వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పిస్తున్నాం
- ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఫ్యూచర్ సిటీకి రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



హైదరాబాద్: పెట్టుబడులకు సురక్షిత స్థానమైన తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఉత్తరాది ప్రతినిధులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. పెట్టుబడులకు రక్షణగా నిలుస్తామని హామీ ఇచ్చారు. సీఎంతో సీఐఐ ఉత్తర భారత ప్రతినిధులు మిగతా 2 లో



## శ్రీశైలం అడవుల్లో పులి మృతిపై విచారణకు ఆదేశించిన పవన్

- అది సహజ మరణమా? లేక కుట్ర జరిగిందా? అనే కోణంలో దర్యాప్తు చేయాలని సూచన
- అటవీ ప్రాంతాల్లో పెట్రోలింగ్, క్షేత్రస్థాయిలో నిఘా పెంచాలని అధికారులకు కీలక ఆదేశాలు
- నల్లమల అడవుల్లో బుధవారం తొమ్మిదేళ్ల ఆడపులి మృతదేహాన్ని గుర్తించిన సిబ్బంది
- పులి శరీరంపై ఎలాంటి గాయాలు లేవన్న అటవీ అధికారులు

# ఉరకలెత్తుతున్న గోదావరి...
### ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక

- గోదావరి నదికి పెరుగుతున్న వరద ఉద్ధృతి
- ధవళేశ్వరం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
- బ్యారేజీ వద్ద 10 లక్షల క్యూసెక్కులు దాటిన ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో
- భద్రాచలం వద్ద 56 అడుగుల వద్ద కొనసాగుతున్న నీటిమట్టం
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచన




గోదావరి: గోదావరి నదికి వరద ఉద్ధృతి అంతకంతకూ పెరుగుతోంది. ఎగువ రాష్ట్రాలు, పరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నది మహోగ్ర రూపాన్ని దాల్చుతోంది. భద్రాచలం వద్ద నీటిమట్టం ప్రమాదకర స్థాయికి చేరడంతో, దాని ప్రభావం మిగతా 2 లో



### భోగాపురం ఎయిర్ పోర్టు క్రెడిట్ వార్..
# వైసీపీ ఆసక్తికర ట్వీట్

- ప్రాజెక్టుకు పునాది వేసింది జగనే అన్న వైసీపీ
- అన్ని అనుమతులు జగన్ హయాంలోనే సాధించామని వెల్లడి
- ప్రాజెక్టు విజయంలో చంద్రబాబు పాత్ర లేదన్న వైసీపీ

అమరావతి: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం



## ప్రతిపక్షాల హేళనలకు అభివృద్ధితో సమాధానమిచ్చాం రామ్మోహన్ నాయుడు

- భోగాపురం విమానాశ్రయాన్ని జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఈ విమానాశ్రయం సింహద్వారంలా నిలుస్తుందన్న రామ్మోహన్ నాయుడు
- ఉత్తరాంధ్రలో ప్రగతి పరుగులు పెడుతోందని వ్యాఖ్య

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## ఈ20 పెట్రోల్‌పై కేజ్రీవాల్ యుద్ధం
## 'అధ్యయనం లేదు.. స్పష్టత లేదు' అంటూ తీవ్ర విమర్శలు

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా వేగంగా అమలు చేస్తున్న ఈ20 (20 శాతం ఇథనాల్ కలిపిన) పెట్రోల్ విధానంపై ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సరైన అధ్యయనాలు, స్పష్టమైన ప్రణాళికలు లేకుండానే ఈ విధానాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖల మధ్యే ఈ విషయంపై ఎలాంటి సమన్వయం, స్పష్టత లేవని ఆయన ఎద్దేవా చేశారు. ఈ20 పెట్రోల్ వల్ల వాహనాల మైలేజీ ఎంత తగ్గుతుందనే దానిపై ఒక మంత్రిత్వ శాఖ 2 నుంచి 5 శాతం అని చెబితే, మరొకటి 4 శాతం అని చెబుతోందని కేజ్రీవాల్ ఎత్తిచూపారు. శాస్త్రీయమైన ఆధారాలు లేకుండా నిర్ణయాలు తీసుకోవడం వల్ల సామాన్య వాహనదారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ20 పెట్రోల్ వాడటం వల్ల వాహనాల ఇంజిన్లు వేగంగా దెబ్బతింటున్నాయని, మైలేజ్ గణనీయంగా పడిపోయి వాహనదారులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నప్పటికీ ఈ విధానాన్ని ఎందుకు నిర్బంధంగా అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఇందులో ప్రభుత్వానికి ఉన్న స్వార్థ ప్రయోజనాలేమిటో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలకు, వాహనదారుల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్న ఈ20 పెట్రోల్ విధానం ఏమాత్రం శ్రేయస్కరం కాదని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయంపై పునరాలోచన చేసి విధానాన్ని సమీక్షించాలని కేజ్రీవాల్ కోరారు.

## అజిత్ దోవల్‌కు లోక్‌మాన్య తిలక్ జాతీయ పురస్కారం అమిత్ షా చేతుల మీదుగా ప్రధానం

ఢిల్లీ: దేశ భద్రత, కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్లలో తిరుగులేని సేవలు అందించిన జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌ను 'లోక్‌మాన్య తిలక్ జాతీయ అవార్డు' వరించింది. మహారాష్ట్రలోని పుణేలో ఈరోజు బాలగంగాధర్ తిలక్ 106వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అజిత్ దోవల్‌కు అందజేశారు. ఈ వేడుకలో లోక్‌మాన్య తిలక్ స్మారక్ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ రోహిత్ తిలక్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలు ఏక్ నాథ్ షిండే, సునేత్ర పవార్‌లతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అవార్డు కింద ఒక జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో పాటు రూ. 1 లక్ష నగదు బహుమతిని అందజేశారు. దేశ భద్రత, దౌత్యం, ఇంటెలిజెన్స్ రంగాలలో సుదీర్ఘ అనుభవం ఉన్న అజిత్ దోవల్ (81) భారత రక్షణ వ్యవస్థలో కీలక పాత్ర పోషించారు. 'ఆపరేషన్ బ్లాక్ థండర్', డోక్లామ్ వివాదంలో వ్యూహాత్మక దౌత్య చర్చలు, బాలాకోట్ వైమానిక దాడుల రూపకల్పనలో ఆయన పాత్ర అత్యంత ప్రశంసనీయం. 1968 కేరళ కేడర్‌కు చెందిన ఈ మాజీ ఐపీఎస్ అధికారి, మూడు దశాబ్దాలకు పైగా భారత ఇంటెలిజెన్స్‌లో పనిచేసి, ఆ తర్వాత ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్‌గా సేవలు అందించారు. మిజోరం, సిక్కిం, పంజాబ్, జమ్మూకశ్మీర్ వంటి తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలతో పాటు ఇస్లామాబాద్, లండన్‌లలో భారత దౌత్య కార్యాలయాల్లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తమ రంగాల్లో సేవలు అందిస్తూ భారత్‌ను అత్యున్నత స్థాయిలో నిలిపిన ప్రముఖులకు ప్రతి ఏటా ఈ లోక్‌మాన్య తిలక్ జాతీయ అవార్డును ప్రధానం చేస్తున్నారు.

## చంద్రుడిని ఢీకొట్టనున్న స్పేస్‌ఎక్స్ రాకెట్.. శాస్త్రవేత్తల్లో ఉత్కంఠ

ఢిల్లీ: అంతరిక్షంలో ప్రయోగాల సంఖ్య పెరుగుతున్న కొద్దీ వ్యర్థాల సమస్య కూడా తీవ్రమవుతోంది. తాజాగా స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఓ రాకెట్ పైదశ నియంత్రణ కోల్పోయి చంద్రుడిని ఢీకొట్టే దిశగా దూసుకెళ్తోంది. ఇది ఉద్దేశపూర్వకంగా చేస్తున్న ప్రయోగం కాదు. అయినా ఈ ఘటనపై ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఘటన వల్ల చంద్రుడిపై ఏర్పడే గుంత, ఎగిసే ధూళిని పరిశీలించి విలువైన సమాచారం సేకరించాలని భావిస్తున్నారు. 2025 జనవరి 15న రెండు ప్రైవేటు చంద్రయాన ల్యాండర్లను స్పేస్‌ఎక్స్ రాకెట్ తీసుకెళ్లింది. పని పూర్తయ్యాక దాని పైదశ అంతరిక్షంలోనే తేలియాడుతూ ఉంది. కక్ష్యను మార్చే అవకాశం లేకపోవడంతో అది ఇప్పుడు చంద్రుడివైపు దూసుకెళ్తోంది. బుధవారం చంద్రుడి పశ్చిమ అంచున ఉన్న ఐన్‌స్టీన్ క్రేటర్ సమీపంలో గంటకు సుమారు 8,700 కిలోమీటర్ల వేగంతో ఢీకొంటుందని అంతరిక్ష ట్రాకింగ్ నిపుణుడు బిల్ గ్రే అంచనా వేశారు. ఇది శబ్ద వేగం కంటే దాదాపు ఏడు రెట్లు ఎక్కువ. ఈ ఢీకొట్టడం వల్ల దాదాపు 27 మీటర్ల వెడల్పు, ఐదు మీటర్ల లోతుతో కొత్త గుంత ఏర్పడే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రభావం క్షణాల్లో ముగిసినా, ధూళి, రాళ్ల శకలాలు చాలా కిలోమీటర్ల ఎత్తుకు ఎగిరే అవకాశముంది. చంద్రుడిపై గాలి లేకపోవడం, గురుత్వాకర్షణ తక్కువగా ఉండడం వల్ల ఆ ధూళి కొంతసేపు అంతరిక్షంలోనే కనిపించొచ్చని వారు అంచనా వేస్తున్నారు. ఈ దృశ్యాలను భూమిపై ఉన్న టెలిస్కోపులతో పాటు కక్ష్యలోని వ్యోమనౌకలు కూడా చిత్రీకరించనున్నాయి. ఈ ఘటనతో శాస్త్రవేత్తలకు మరో కీలక అవకాశం లభించనుంది. భవిష్యత్తులో చంద్రుడిపై మానవ స్థావరాలు ఏర్పడినప్పుడు ఇలాంటి అంతరిక్ష వ్యర్థాలు ఎంతటి ప్రమాదం కలిగిస్తాయో అంచనా వేసేందుకు ఈ ఘటన ఉపయోగపడనుంది. అమెరికా అంతరిక్ష సంస్థ నాసా లూనార్ రీకనైసెన్స్ ఆర్బిటర్‌తో పాటు దక్షిణ కొరియా దనూరి ఆర్బిటర్ కూడా ప్రమాదానికి ముందు, తర్వాత ఆ ప్రాంతాన్ని చిత్రీకరించనున్నాయి. ఇది చంద్రుడిని అనుకోకుండా ఢీకొట్టనున్న రెండో రాకెట్‌గా గుర్తింపు పొందుతోంది. 2022లో చైనా రాకెట్‌కు చెందిన ఓ భాగం చంద్రుడి అవతలి వైపు పడింది. ప్రస్తుతం అమెరికా, చైనా చంద్రుడిపై వ్యోమగాములను దింపే లక్ష్యంతో పోటీపడుతున్న వేళ అంతరిక్ష వ్యర్థాల పర్యవేక్షణ, ట్రాఫిక్ నియంత్రణపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

## శ్రీశైలం అడవుల్లో పులి మృతిపై విచారణకు ఆదేశించిన పవన్

శ్రీశైలం: నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్‌లో (ఎన్‌ఎస్‌టీఆర్) ఆడపులి మృతి చెందిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, పర్యావరణ-అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ విచారణకు ఆదేశించారు. ఈ ఘటన తన దృష్టికి వచ్చిందని, ప్రకృతి సమతుల్యతకు పులుల సంరక్షణ అత్యంత కీలకమని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఒక్క పులి ప్రాణం కోల్పోవడం కూడా తీవ్రంగా పరిగణించాల్సిన విషయమని, మన అడవులను, వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యతను ఈ ఘటన గుర్తు చేస్తోందని అన్నారు. ఈ మృతి వెనుక ఉన్న కారణాలను నిగ్గు తేల్చేందుకు సమగ్రంగా, పారదర్శకంగా విచారణ జరపాలని ఎన్‌ఎస్‌టీఆర్ ఫీల్డ్ డైరెక్టర్‌ను ఆదేశించినట్లు పవన్ తెలిపారు. "ఇది సహజ మరణమా? లేక వేట, విష ప్రయోగం వంటి మానవ తప్పిదాలు ఏమైనా ఉన్నాయా? అనే కోణాల్లో క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలి. వన్యప్రాణి సంరక్షణ నిబంధనల ప్రకారం పోస్ట్‌మార్టం, ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహించి అసలు కారణాలు తెలుసుకోవాలి" అని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అటవీ ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను వెంటనే పెంచాలని, క్షేత్రస్థాయిలో నిఘాను పటిష్ఠం చేయాలని అటవీ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ ఘటనలో ఎవరిదైనా నిర్లక్ష్యం ఉందని తేలితే కఠినమైన చర్యలు తప్పవని, అటవీ, వన్యప్రాణి సంరక్షణకు సంకీర్ణ ప్రభుత్వం కట్టుబడి ఉందని హెచ్చరించారు. నల్లమల అటవీ ప్రాంతంలో బుధవారం తొమ్మిదేళ్ల ఆడపులి మృతి చెందిన విషయం తెలిసిందే. ఆత్మకూరు, నాగలూటి ఫారెస్ట్ రేంజ్‌ల సరిహద్దులోని ఇసుక మడుగు వద్ద గస్తీ నిర్వహిస్తున్న సిబ్బంది పులి మృతదేహాన్ని గుర్తించారు. జాతీయ పులుల సంరక్షణ అథారిటీ నిబంధనల ప్రకారం గురువారం పోస్ట్‌మార్టం పూర్తి చేశారు. పులి శరీరంపై ఎలాంటి బాహ్య గాయాలు లేవని, అనుమానాస్పదంగా ఏమీ కనిపించలేదని అధికారులు ప్రాథమికంగా తెలిపారు.

## ప్రతిపక్షాల హేళనలకు అభివృద్ధితో సమాధానమిచ్చాం రామ్మోహన్ నాయుడు

భోగాపురం: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం జాతికి అంకితమైన చారిత్రాత్మక ఘట్టంతో ఇప్పుడు ప్రపంచం మొత్తం ఉత్తరాంధ్ర వైపు చూస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఆనందం వ్యక్తం చేశారు. విమానాశ్రయ ప్రారంభోత్సవం అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ప్రతిపక్షాల హేళనలకు తమ అభివృద్ధి పనులతోనే సమాధానమిచ్చామని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం విమానాశ్రయం ఒక బలమైన సింహద్వారంలా నిలుస్తుందని, దీని ద్వారా రాబోయే రోజుల్లో వేలాది మంది స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. "ఒకప్పుడు ఈ ప్రాంతాన్ని కేవలం ఎర్రబస్సులు మాత్రమే తిరిగే వెనుకబడిన ప్రాంతం అని కొందరు అవహేళన చేశారు. కానీ ఈ రోజు కళ్లు తెరిచి చూడండి.. ఎర్రబస్సులు తిరిగిన నేలపైనే అధునాతన ఎయిర్‌బస్సులు ల్యాండ్ అయ్యే స్థాయికి ఉత్తరాంధ్ర ఎదిగిందని నిరూపించాం" అని విమర్శకులకు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా అత్యంత వేగంగా ఉత్తరాంధ్రలో ప్రగతి పరుగులు పెడుతోందని వెల్లడించిన రామ్మోహన్‌నాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయకత్వంపై ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచం గర్వించే నాయకుడు ప్రధాని మోదీ నేతృత్వంలో 'వికసిత్ భారత్', ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో 'విజన్ 2047' లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి రావడంతో పారిశ్రామికంగా, పర్యాటకంగా ఉత్తరాంధ్ర ముఖచిత్రం పూర్తిగా మారిపోనుందని కేంద్రమంత్రి స్పష్టం చేశారు.

## ఉగ్రరూపం దాల్చిన గోదావరి.. పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించిన మంత్రి సీతక్క

హైదరాబాద్: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. భద్రాచలం వద్ద అధికారులు మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. గోదావరి పరీవాహక ప్రాంతంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోయారు. ఈ నేపథ్యంలో, మంత్రి సీతక్క స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలనకు దిగారు. భద్రాచలం ఎగువన ఉన్న మంగపేట మండల కేంద్రానికి ఈ ఉదయం చేరుకున్న ఆమె... గోదావరి ఉద్ధృతిని, కరకట్ట పనుల పురోగతిని సమీక్షించారు. లోతట్టు ప్రాంతాలు ఏ మేరకు ముంపునకు గురయ్యాయనే వివరాలను రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, ఐబీ అధికారులతో మాట్లాడి ఆరా తీశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పొద్మూరు, ముస్లిం వాడ, బీసీ కాలనీ పరిధిలోని ముంపు బాధితుల కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను మంత్రి సందర్శించారు. నిర్వాసితులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న భోజన, వసతి సౌకర్యాలు, ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. గోదావరి ఉద్ధృతి తగ్గేవరకు అధికారులు ఎవరూ హెడ్‌క్వార్టర్స్ వదలి వెళ్లకుండా నిరంతరం అందుబాటులోనే ఉండాలని, నిర్వాసితులకు అవసరమైన సహాయక చర్యలు త్వరితగతిన అందించాలని సీతక్క ఆదేశించారు. మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న లోతట్టు ముంపు పరిస్థితులపై తహసీల్దార్ తోట రవీందర్, ఎస్సై టీవీఆర్ సూరి, ఎంపీడీవో భద్రులు మంత్రికి నివేదించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మంత్రి సీతక్కతో పాటు రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, మండల పార్టీ అధ్యక్షుడు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, సీనియర్ నాయకులు మైల జయరాంరెడ్డి, వెంకట్ రెడ్డి, భగవాన్ రెడ్డి, మల్లయ్య, పెద్ది నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వే..

సింహాచలం అప్పన్న, పైడితల్లి అమ్మవారికి ప్రణామాలు అర్పించారు. నేటి రోజు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో, ముఖ్యంగా స్వర్ణాంధ్ర విజన్‌లో ఒక కీలకమైన రోజని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంప్రదాయ నృత్యమైన 'థింసా' ప్రదర్శన తనను మధురానుభూతికి లోనుచేసిందని ప్రధాని తెలిపారు. ఒకేసారి 13 వేల మంది గిరిజన మహిళలు ఈ నృత్యం చేయడం ఒక అద్భుతమని, ఇది ప్రపంచ రికార్డు సృష్టించిందని కొనియాడారు. ఈ నృత్యంలో మన తరతరాల వారసత్వం స్పష్టంగా కనిపించిందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతను ప్రధాని మోదీ హృదయపూర్వకంగా అభినందించారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఒక కొత్త 'రన్‌వే'గా పనిచేస్తుందని మోదీ ఉద్ఘాటించారు. ఇది ఆంధ్ర యువత ఉజ్వల భవిష్యత్తుకు ఒక 'లాంచ్‌ప్యాడ్' అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో దేశంలో ఎక్కడ విమానాశ్రయం నిర్మించినా ఒకే కుటుంబం పేర్లు కనిపించేవని, కానీ తమ ప్రభుత్వం మహనీయుల పేర్లను పెడుతోందని స్పష్టం చేశారు. "అయోధ్యలో విమానాశ్రయానికి వాల్మీకి మహర్షి పేరు పెట్టాం. పంజాబ్‌లో సంత్ రవిదాస్ పేరుతో ఎయిర్‌పోర్ట్ ప్రారంభించాం. అదేవిధంగా భోగాపురం విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాం" అని ప్రధాని వివరించారు. ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్‌ను వేగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

### భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ.. బొబ్బిలి వీణతో చంద్రబాబు సత్కారం

ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలకమైన భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానితో పాటు గవర్నర్ జస్టిస్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, అశోక్‌గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవం అనంతరం ప్రధాని మోదీ టెర్మినల్ భవనంలో కలియదిరిగి ఆధునిక సదుపాయాలను పరిశీలించారు. విమానాశ్రయం ప్రత్యేకతలు, నిర్మాణ విశేషాలను జీఎంఆర్ గ్రూపు ఛైర్మన్ జి.మల్లిఖార్జునరావు, బిజినెస్ ఛైర్మన్ జీబీఎస్ రాజు ప్రధానికి వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. ప్రధాని మోదీకి ఉత్తరాంధ్ర కళావైభవానికి ప్రతీకగా నిలిచే బొబ్బిలి వీణను బహూకరించి సత్కరించారు. అంతకుముందు సభా ప్రాంగణానికి ఓపెన్ టాప్ జీపులో వస్తూ మార్గమధ్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రధాని మోదీ వీక్షించారు. ఇటీవలే గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన థింసా నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేలాది మంది యువతులు ప్రదర్శించిన ఈ నృత్యాన్ని చూసి ప్రధాని ఆసక్తి కనబరిచారు. ఈ క్రమంలో ఆయన ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు.

# పెట్టుబడులకు సురక్షిత స్థానమైన తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలి

సీఎంతో సీఐఐ ఉత్తర భారత ప్రతినిధులు భేటీ అయ్యారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పాలనలో అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగ్‌రోడ్డు, ఫార్మా, ఐటీ కంపెనీలు హైదరాబాద్‌కు తరలివచ్చాయని సీఎం తెలిపారు. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ పాలనలో కొన్ని పాలసీలు ప్రవేశపెట్టారని.. వాటిని కొనసాగిస్తూనే తాము సరికొత్త పాలసీలు తీసుకువచ్చామని చెప్పారు. రాష్ట్రంలో విధానపరమైన స్తబ్దత లేదని.. నాయకులు ఎవరైనా, పార్టీ ఏదైనా మంచి పాలసీ తీసుకొస్తే అది కొనసాగుతోందన్నారు. ఫారూచ్యన్ 500 కంపెనీలు భారత్ ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టాలనేది తమ ఆకాంక్ష అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కాలుష్యంతో ఢిల్లీ, వర్షాలతో ముంబై, ట్రాఫిక్ కష్టాలతో బెంగళూరు, ప్రకృతి వైపరీత్యాలతో చెన్నై సతమవుతున్న నేపథ్యంలో భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని తెలంగాణను క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించామని సీఎం చెప్పారు. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ప్రాంతాన్ని క్యూర్‌గా గుర్తించామని, ఇక్కడ సేవా రంగానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. ఔటర్ నుంచి రీజనల్ రింగ్‌రోడ్డు వరకు ప్రాంతాన్ని ప్యూర్‌గా గుర్తించామని.. అక్కడ తయారీ రంగానికి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. రీజనల్ రింగ్‌రోడ్డు వెలుపల వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు రేవంత్ వివరించారు. హైదరాబాద్ పరిధిలోని పరిశ్రమలను ప్యూర్ ప్రాంతానికి తరలిస్తామని స్పష్టం చేశారు. రేడియల్ రోడ్లు నిర్మిస్తామని.. పోర్టుకు అనుసంధానంగా రహదారులు అభివృద్ధి చేస్తామన్నారు. ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం పోర్టు వరకు 12 లేన్ల రహదారి నిర్మిస్తున్నామని తెలిపారు. తెలంగాణ సంస్కృతి తమకు పెద్ద ఆస్తి అని.. హైదరాబాద్‌లో అన్ని రాష్ట్రాల ప్రజలున్నారని సీఎం చెప్పారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టిన దానికి రెట్టింపు ఆదాయం వస్తుందన్నారు. పారిశ్రామికవేత్తలు కోరిన వసతులు కలి?పస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిత్యం అందుబాటులో ఉంటారని చెప్పారు. పరిశ్రమల శాఖ మంత్రి రెండు నెలలకోసారి, తాను మూడు నెలలకోసారి అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. తెలంగాణను తమ సొంత ప్రాంతంగా భావించాలని సీఐఐ ప్రతినిధులకు సీఎం సూచించారు. ఏఐ సునామీతో వైట్‌కాలర్ ఉద్యోగాలు పోతున్నందున తాము నైపుణ్యాభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇందుకోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పామని చెప్పారు. ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నామని.. వాటిలో శిక్షణ పొందిన వారికి 100 శాతం ఉద్యోగాలు వచ్చాయన్నారు. డిమాండ్ ఉన్న కోర్సులనే బోధిస్తున్నామన్నారు. హైదరాబాద్‌లోని జీసీసీల్లో 200 కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయని చెప్పారు. డేటా సెంటర్లపై అమెజాన్ రూ. లక్ష కోట్లు, అదానీ రూ. 35 వేల కోట్లు పెట్టుబడి పెడుతున్నాయని వివరించారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు రామకృష్ణారావు, పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య, సీఐఐ ఉత్తరాది వైస్ చైర్మన్ శారదా సూరి మార్వా తదితరులు పాల్గొన్నారు.

### పారిశ్రామిక విధానాలకు ఆకర్షితులమయ్యాం..

తెలంగాణ పారిశ్రామిక విధానాలు చాలా బాగున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలు, ఇస్తున్న మద్దతుతో జీసీసీలు హైదరాబాద్‌కు క్యూ కడుతున్నాయి. పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం ఇక్కడ ఉంది. మౌలిక వసతులు, ప్రభుత్వ సహాయ సహకారాలు మెరుగ్గా ఉండటంతోనే సమావేశానికి హైదరాబాద్‌ను ఎంచుకున్నాం. ఇక్కడ అధ్యయనం చేసేందుకు వచ్చాం.

## స్కిల్ వర్సిటీలో రిసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

హైదరాబాద్: స్కిల్ యూనివర్సిటీలో రిసెర్చ్ సెంటర్ ఏర్పాటుచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇంజినీరింగ్ కాలేజీల్లోని విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. శుక్రవారం శక్తి శాఖ (కార్మికశాఖ)పై మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి నిర్వహించిన సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. స్కిల్ వర్సిటీలో విదేశీ భాషలు నేర్పేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేయాలని ఆదేశించారు. పాస్‌పోర్టు పొందడం నుంచి ఉద్యోగం పొందే వరకు టామ్‌కామ్ బాధ్యత వహించాలని సూచించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1994 నుంచి 2004 వరకు నాటి సీఎం చంద్రబాబునాయుడు అనేక పెట్టుబడులను ఆకర్షించారని సీఎం రేవంత్ కొనియాడారు. సీఐఐ ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బిల్‌గేట్స్, బిల్ క్లింటన్‌లాంటి అనేక దిగ్గజాలను హైదరాబాద్‌కు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదే అని ప్రశంసించారు. పోర్టులకు అనుసంధానంగా రహదారులను అభివృద్ధి చేస్తామని చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం పోర్టు వరకు 12 లేన్ల రహదారి నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ పాలన సాగించిందని, గత పాలకులు తీసుకొచ్చిన కొన్ని మంచి విధానాలు కొనసాగిస్తూనే కొత్త విధానాలను అమలు చేస్తున్నామని తెలిపారు.

## భోగాపురం ఎయిర్ పోర్టు క్రెడిట్ వార్.. వైసీపీ ఆసక్తికర ట్వీట్

అమరావతి: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఇవాళ ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభమయింది. మరోవైపు, ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవంపై వైసీపీ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. భోగాపురం ఎయిర్‌పోర్టు సాకారమవ్వడంపై మాజీ సీఎం జగన్ తరఫున ప్రజలకు వైసీపీ ధన్యవాదాలు తెలిపింది. ఈ ప్రాజెక్టుకు పునాది వేసి, కల నుంచి నిజం దిశగా నడిపించిన నాయకుడు ఎవరో రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా తెలుసని పేర్కొంది. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి నాయకులు ఎలాంటి పాత్ర లేకుండానే మొత్తం క్రెడిట్ వారి ఖాతాలో వేసుకునేందుకు తాపత్రయపడుతున్నారని తీవ్రంగా ఆరోపించింది. జగన్ ప్రభుత్వం ఉన్న సమయంలోనే ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం రూ.1,200 కోట్లు ఖర్చు చేసి భూసేకరణ ప్రక్రియను పూర్తి చేశామని తెలిపింది. నిర్వాసిత కుటుంబాలకు పరిహారం చెల్లించడంలో తమ ప్రభుత్వమే ముందడుగు వేసిందని స్పష్టం చేసింది. ప్రాజెక్టుకు అవసరమైన అన్ని రకాల కీలక పర్యావరణ, విమానయాన అనుమతులను జగన్ హయాంలోనే వేగవంతంగా సాధించామని తెలిపింది. ఎయిర్‌పోర్టు అనుసంధానతకు అవసరమైన రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు నాటి జగన్ ప్రభుత్వమే శ్రీకారం చుట్టిందని, అందువల్ల ఈ ప్రాజెక్టు విజయంలో చంద్రబాబు పాత్ర ఏమీ లేదని విమర్శించింది.

## ఏ యాక్టర్ల ఫోన్లు ట్యాప్ కాలేదన్నారు.. ఫేక్ న్యూస్‌పై కేటీఆర్

హైదరాబాద్: సోషల్ మీడియా ద్వారా ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మీడియాలో, సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ వస్తే అవును తప్పకుండా (ఫ్యాక్ట్ చెక్) నిజాలను నిర్ధారించుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నవతెలంగాణ దినపత్రిక 11వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సెమినార్‌లో 'రాజ్యాంగం--ప్రజాస్వామ్యం--పత్రికా స్వేచ్ఛ' అంశంపై కేటీఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రగతి భవన్‌లో కేసీఆర్ క్యాంప్ ఆఫీస్ పెడితే 150 బెడ్‌రూమ్‌లున్నాయని ప్రచారం చేశారు..మరి ఇప్పుడక్కడ ఎవరుంటున్నారు..? ఉన్నాయా 150 బెడ్‌రూమ్‌లు. అందులో బంగారు కప్‌బోర్డులున్నాయన్నారు. ఆ ఫేక్ న్యూస్ వ్యాపింపచేసింది ఎవరు..? రూ.84 వేల కోట్ల ఖర్చయిన కాళేశ్వరం ప్రాజెక్టును రూ.లక్ష కోట్ల కుంభకోణమని ప్రచారం చేశారు. అది ఫేక్ న్యూస్ కాదా..? ఇవన్నీ కూడా ఖచ్చితంగా ప్రశ్నించాలన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో ఎవరో సినిమా యాక్టర్ల ఫోన్లు మీడియాను అడ్డం పెట్టుకుని ట్యాప్ చేశామని ప్రచారం చేశారు.. ఫోన్ ట్యాపింగ్‌లో నన్ను విచారణకు పిలిస్తే పోయాను. ఏ యాక్టర్ల ఫోన్లు ట్యాప్ అయ్యాయి.. చెప్పు స్వామి కొద్దిగా నంబర్లు ఇయ్యమని అడిగా. ఎవరివీ కాలేదు సార్ అన్నడు. మరి ఎవరివీ కాకపోతే మీడియాకు చెప్పొచ్చు కదా ఇదేంది సోది అంటే.. చెప్పాను సార్ అని ఆ ఏసీపీ అన్నారు. ఎవరికి చెప్పారంటే ఆ పత్రికకు మాత్రం చెప్పానన్నారు. ఈ సోషల్ మీడియా వచ్చిన తర్వాత మేం కూడా బాధితులమే.. అధికారంలో ఉన్నవాళ్లు మాత్రమే కాదని కేటీఆర్ పేర్కొన్నారు. నిజం గడప దాటేలోపే అబద్ధం అంగీ లాగేసుకుని ఊరంతా తిరిగి వచ్చేస్తుంది, ఇది వాస్తవం. అందరం బాధితులమే. ఇందులో కాదనడానికి ఏం లేదు. వాస్తవాలు వాస్తవాలే కదా.. జరుగనివి జరిగినట్టుగా ఉన్నవి లేనట్టుగా లేనివి ఉన్నట్టుగా చూపిస్తున్నారన్నారు.

## ఉరకలెత్తుతున్న గోదావరి... ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక

గోదావరి: గోదావరి నదికి వరద ఉద్ధృతి అంతకంతకూ పెరుగుతోంది. ఎగువ రాష్ట్రాలు, పరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నది మహోగ్ర రూపాన్ని దాల్చుతోంది. భద్రాచలం వద్ద నీటిమట్టం ప్రమాదకర స్థాయికి చేరడంతో, దాని ప్రభావం ఆంధ్రప్రదేశ్‌లోని ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీపై స్పష్టంగా కనిపిస్తోంది. బ్యారేజీ వద్ద వరద ప్రవాహం 10 లక్షల క్యూసెక్కులు దాటడంతో, జలవనరుల శాఖ అధికారులు శనివారం ఉదయం మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. జలవనరుల శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం, శనివారం ఉదయం 10 గంటల సమయానికి ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటిమట్టం 11.75 అడుగులకు చేరుకుంది. ప్రస్తుతం బ్యారేజీలోకి 10.01 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, అంతే మొత్తంలో నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో గోదావరి హెడ్ వర్క్స్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అధికారికంగా మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసి, క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేశారు. మరోవైపు, తెలంగాణలోని భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపంతో ప్రవహిస్తోంది. అక్కడ నీటిమట్టం ఇప్పటికే 56 అడుగులకు చేరుకోవడంతో మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. భద్రాచలం నుంచి భారీగా నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో, ధవళేశ్వరం వద్ద ప్రవాహం మరింత పెరగనుంది. ఈ పరిణామాల నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) గోదావరి పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసింది. ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాల్లోని లంక గ్రామాలు, నదీ తీరంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించింది. అధికార యంత్రాంగం జారీచేసే సూచనలను పాటిస్తూ, ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరింది. సహాయక చర్యల కోసం అధికార యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉంది.

## భోగాపురం ఎయిర్‌పోర్టు ఉత్తరాంధ్రకు మణిహారం.. సరికొత్త చరిత్రకు నాంది పలికాం: సీఎం చంద్రబాబు

భోగాపురం: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మణిహారం లాంటిదని, ఈ ప్రాంత దశ, దిశను మార్చే శక్తి దీనికి ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో 'అల్లూరి సీతారామరాజు విమానాశ్రయం' ప్రారంభోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. ఒకప్పుడు ఈ ప్రాంతానికి ఎర్రబస్సు కూడా రాదంటూ అవహేళన చేసిన వారు ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయారని, కానీ నేడు ఇక్కడకు ఎయిర్‌బస్ వచ్చిందని వ్యాఖ్యానించారు. అభివృద్ధికి అడ్డుపడిన శక్తులను ప్రజలు తిరస్కరించారని అన్నారు. ఈ విమానాశ్రయానికి భూములిచ్చిన రైతులు ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని చంద్రబాబు ప్రశంసించారు. "రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో నేను, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చాం. ఆ హామీని నిలబెట్టుకున్నాం" అని ఆయన తెలిపారు. ఉత్తరాంధ్ర శక్తికి నిదర్శనంగా నిలిచే ఈ విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టడం గర్వకారణమని అన్నారు. ఉత్తరాంధ్ర వాసి జీఎమ్మార్ ఈ ఎయిర్‌పోర్టును నిర్మించడం, దీనికి తొలి అడుగులు వేసిన అశోక్ గజపతిరాజు, ప్రస్తుత కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు కూడా ఈ ప్రాంతం వారే కావడం విశేషమని గుర్తుచేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని కీలక ప్రాజెక్టుల పూర్తిపై చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని, 2028 నాటికి రాజధాని అమరావతి తొలి దశ పనులను పూర్తి చేసి ప్రారంభిస్తామని ప్రకటించారు. విశాఖ ఉక్కు సెంటిమెంట్‌ను కాపాడింది, రైల్వే జోన్, పోలవరం, అమరావతికి నిధులు ఇచ్చింది ప్రధాని నరేంద్ర మోదీనే అని కొనియాడారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుతో తెలంగాణ దశ మారినట్లే, భోగాపురం ఎయిర్‌పోర్టుతో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రెండేళ్లలో ప్రధాని సహకారంతో ఉత్తరాంధ్రలో రూ.6.13 లక్షల కోట్ల పెట్టుబడులతో 189 ప్రాజెక్టులు తీసుకొస్తామని, తద్వారా 5.57 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. రూ.2784 కోట్లతో 8 ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను మూడేళ్లలో పూర్తి చేస్తామని, 65 ఏళ్లుగా పెండింగులో ఉన్న నేరడి బ్యారేజీకి సైతం అనుమతులు వచ్చాయని తెలిపారు. విశాఖ నుంచి భోగాపురం వరకు బీచ్ కారిడార్ నిర్మించి, టూరిజం, ఫార్మా రంగాలను అభివృద్ధి చేసి ఉత్తరాంధ్ర స్వరూపాన్ని మారుస్తామన్నారు. త్వరలోనే ఇతర ప్రాంతాల నుంచి ఉత్తరాంధ్రకు వలసలు వచ్చే రోజులు వస్తాయని, ప్రభుత్వం కల్పించే అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.

## ఉత్తరాంధ్రకు భోగాపురం ఎయిర్‌పోర్ట్ కొత్త అధ్యాయం.. మోదీని విమర్శిస్తుంటే బాధపడ్డా

భోగాపురం: ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖించబోతోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామి రాష్ట్రంగా మారబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రశంసలు కురిపించారు. ప్రధాని మోదీ 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ దేశాన్ని 'వికసిత్ భారత్' దిశగా వేగంగా నడిపిస్తున్నారని పవన్ కొనియాడారు. ఆయన నాయకత్వంలో దేశం ప్రగతి పథంలో దూసుకుపోతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఎదుర్కొన్న విమర్శలను పవన్ గుర్తుచేసుకున్నారు. గతంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ప్రధానిని కొందరు విమర్శిస్తున్నప్పుడు తాను చాలా బాధపడ్డానని తెలిపారు. ఎన్ని అవమానాలు ఎదురైనా, వెనక్కి లాగే ప్రయత్నాలు జరిగినా మోదీ ఎక్కడా భయపడలేదని ప్రశంసించారు. మోదీ లాంటి ప్రధాని దేశానికి లభించడం అందరి అదృష్టమని, తనను దూషించిన వారిని కూడా క్షమించే గొప్ప గుణం ఆయనదని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు.

## వాట్సాప్ అంకుల్స్‌పై ఇన్‌స్టా పిల్లలు గెలిచారు: కేటీఆర్

హైదరాబాద్: వచ్చే ఎన్నికల్లో 50 శాతానికి పైగా జెన్-జీ తరం ఓటర్లే కీలక పాత్ర పోషించబోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇటీవల నీట్ పరీక్ష వైఫల్యంపై జరిగిన పోరులో 'ఇన్‌స్టా పిల్లలు' విజయం సాధించారని ఆయన వ్యాఖ్యానించారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మారుతున్న రాజకీయ సమీకరణాలు, యువతరం ప్రాధాన్యతపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "యువతరం సరికొత్త రీతిలో ఢిల్లీలో కదం తొక్కింది. ఎవరితోనైతే ఘర్షణకు వెళ్లకూడదో, ప్రధాని మోదీ సరిగ్గా వారితోనే తలపడ్డారు. ఇటీవల జరిగిన పరిణామాల్లో 'వాట్సాప్ అంకుల్స్'తో సాగిన పోరులో 'ఇన్‌స్టా పిల్లలు' ఎలా పైచేయి సాధించారో దేశం మొత్తం చూసింది" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోదీ సైతం అర్ధరాత్రి సమయంలో ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో పోస్ట్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియా లేకపోతే పాలకుల్లో జవాబుదారీతనం ఉండేది కాదని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. నేటి యువత వార్తాపత్రికలు చదవడం గానీ, టీవీ ఛానెళ్లు చూడటం గానీ తగ్గించారని, 18 నుంచి 24 ఏళ్ల మధ్య వయసున్న వారు వార్తలను సైతం రీల్స్ రూపంలోనే వీక్షిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

## అసెంబ్లీలో విద్వేష ప్రసంగాలకు చెక్ తెలంగాణ స్పీకర్ ఛాంబర్‌లో కమిటీ కీలక భేటీ

హైదరాబాద్: అసెంబ్లీలో విద్వేషపూరిత, రెచ్చగొట్టే వ్యాఖ్యలను నిరోధించేందుకు తెలంగాణ ప్రభుత్వం సన్నాహకాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్‌లో సెలెక్ట్ కమిటీ చైర్మన్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఈరోజు కీలక సమావేశం జరిగింది. ఈ భేటీకి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు కమిటీ సభ్యులు దానం నాగేందర్, మధుసూదన్ రెడ్డి, యశస్విని రెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, కోవ లక్ష్మి, కూనంనేని సాంబశివరావు, మాణిక్ రావు హాజరయ్యారు. సమావేశంలో విద్వేష ప్రసంగాలు, క్రైమ్ బిల్లు ప్రతిపాదనలపై సమగ్రంగా చర్చించారు. సమావేశం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ... అసెంబ్లీ పరిధిలో సభ్యులు భావప్రకటనా స్వేచ్ఛను వినియోగించుకుంటూనే, ఇతరులను వ్యక్తిగతంగా దూషించడం లేదా విద్వేషపూరిత ప్రసంగాలు చేయకుండా ఉండేలా బలమైన చట్టం తీసుకురావడమే తమ కమిటీ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. శాసనసభ వర్షాకాల సమావేశాలు ముగిసేలోపు ఈ క్రైమ్ అండ్ హేట్ స్పీచ్ బిల్లుపై పూర్తి నివేదికను అసెంబ్లీకి సమర్పించే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. వారం రోజుల్లో కమిటీ మరోసారి సమావేశం కానుంది. వివిధ రాజకీయ పార్టీలతో పాటు సమాజంలోని ప్రముఖులు, నిపుణుల సలహాలను పరిగణనలోకి తీసుకుని నివేదికను తుదిరూపు ఇస్తామన్నారు. ఈ చట్టం ఎవరి హక్కులనూ కాలరాయదని, కేవలం సభ గౌరవాన్ని, వ్యక్తుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకేనని భరోసా ఇచ్చారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: శిలకమర్రి రంగారెడ్డి



## తల్లి పాలే శిశువుకు తొలి రక్షణ కవచం --
## రేగులగూడెంలో తల్లి పాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ

సర్పంచ్ వీసాం మోతీ వీరస్వామి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లతో అవగాహన కార్యక్రమం



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 1:రేగులగూడెం గ్రామపంచాయతీలో సర్పంచ్ వీసాం మోతీ వీరస్వామి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్ల సహకారంతో ప్రపంచ తల్లి పాల వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ శిశువుల ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు అందించడం అత్యంత అవసరమని, తొలి ఆరు నెలల పాటు ఎలాంటి ఇతర ఆహారం, నీరు ఇవ్వకుండా కేవలం తల్లిపాలే ఇవ్వాలని సూచించారు. తల్లిపాల వల్ల శిశువుకు అవసరమైన అన్ని పోషకాలు అందడంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. అలాగే తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లి ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని తెలిపారు.సర్పంచ్ వీసాం మోతీ వీరస్వామి మాట్లాడుతూ, ప్రతి తల్లి తన బిడ్డకు అందించే తొలి వరం తల్లిపాలేనని అన్నారు. శిశువు ఆరోగ్యంగా, బలంగా ఎదగాలంటే తల్లిపాలను మించిన ఆహారం మరొకటి లేదని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా తల్లిపాలపై సరైన అవగాహన కల్పించడం అత్యంత అవసరమని, ఇందుకోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న తల్లి పాల వారోత్సవాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని చెప్పారు.గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి కుటుంబం తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి, తొలి ఆరు నెలల పాటు శిశువుకు కేవలం తల్లిపాలే అందించాలని సూచించారు. అపోహలను నమ్మకుండా వైద్యులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.గ్రామపంచాయతీ పరిధిలో తల్లి--శిశు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గర్భిణులు, బాలింతలకు అవసరమైన పోషకాహారం, వైద్య సేవలు అందేలా గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం మహిళలతో కలిసి తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇసం రవి కుమార్, ఉపసర్పంచ్ ఆవుల సత్యనారాయణ, పంచాయతీ పాలకవర్గం సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గర్భిణులు, బాలింతలు, మహిళలు, పిల్లలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలపై నిర్లక్ష్యం వీడాలి

కారేపల్లి జూనియర్ కళాశాలలో సమస్యలపై సీపీఎం, ప్రజా సంఘాల సర్వే

ప్రహరీ గోడ, అదనపు తరగతి గదులు, హాస్టల్ భవనం, ఖాళీ పోస్టుల భర్తీకి డిమాండ్



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి) : లోకల్ గైడ్, :కారేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించాలని సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కళాశాలలో ఉన్న మౌలిక వసతులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు శుక్రవారం సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమగ్ర సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, సీఐటీయూ మండల కన్వీనర్ కె. నరేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన సమయంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని విమర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలంటే ముందుగా కళాశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుతం కళాశాలలో సుమారు 380 మంది విద్యార్థులు, 7 గ్రూపులు, 14 సెక్షన్లు ఉన్నప్పటికీ అందుకు తగినన్ని తరగతి గదులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్ వంటి కీలక విభాగాలు కూడా ఇరుకు గదుల్లోనే కొనసాగుతున్నాయని, కనీసం ఆరు అదనపు తరగతి గదులు నిర్మించి విద్యార్థులకు అనుకూలమైన విద్యా వాతావరణాన్ని కల్పించాలని కోరారు.కళాశాలకు ఇప్పటికీ ప్రహరీ గోడ లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. ప్రహరీ లేకపోవడంతో కళాశాల ఆవరణలోకి పశువులు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయని, విద్యార్థుల ఆటస్థలం గొర్రెలు, బర్రెల మేత భూమిగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా వెంటనే ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వ హాస్టల్ సౌకర్యం లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం కిరాయి భవనంలో కొనసాగుతున్న హాస్టల్‌లో కనీస సౌకర్యాలు కూడా లేవని, ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉన్నప్పటికీ శాశ్వత హాస్టల్ భవనం నిర్మాణంపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. వెంటనే హాస్టల్ భవనం నిర్మాణం చేపట్టి విద్యార్థులకు మెరుగైన వసతి కల్పించాలని కోరారు.కళాశాలలో ఆఫీస్ సబ్ ఆర్డినేట్, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు చాలా కాలంగా ఖాళీగా ఉండడంతో విద్యా, పరిపాలనా వ్యవస్థపై ప్రభావం పడుతోందన్నారు. నిర్వహణ కోసం బిల్లులు సమర్పించినప్పటికీ ప్రభుత్వం మెయింటెనెన్స్ నిధులను విడుదల చేయకపోవడంతో కళాశాల నిర్వహణ కష్టంగా మారిందని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు గడిచినా విద్యార్థులకు ఇప్పటికీ యూనిఫాంలు పంపిణీ చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.సర్వే సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమారి, అధ్యాపకులు, విద్యార్థులతో నాయకులు సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల్లో నిర్వహిస్తున్న సర్వేలో గుర్తించిన సమస్యలను జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. అధికారులు స్పందించకపోతే విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాసంఘాలను ఐక్యం చేసి ప్రభుత్వంపై ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాసంఘాల నాయకులు యనమనగండ్ల రవి, అజ్మీర శోభన్ బాబు, వల్లబోయిన కొండలరావు, ముక్క సీతారాములు, ధారావత్ వినోద్, షేక్ సైదులు, వెంకటేశ్వర్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఏబీవీపీ నాయకుడు సొప్పరి నరేందర్

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో చేరిక



( లోకల్ గైడ్ షాద్నగర్ కేశంపేట మండల పరిధిలోని కోనాయపల్లి గ్రామానికి చెందిన ఏబీవీపీ నాయకుడు సొప్పరి నరేందర్ శనివారం షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారి సమక్షంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమం, తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వంపై విశ్వాసంతో యువత బీఆర్ఎస్‌లో చేరడం ఆనందదాయకమని పేర్కొన్నారు. పార్టీలో చేరిన సొప్పరి నరేందర్ కు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తూ, పార్టీలో తగిన గుర్తింపు, ప్రోత్సాహం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి,సర్పంచులు సొప్పరి ధనలక్ష్మి రామకృష్ణ, వేణు గోపాల చారి, మాజీ సర్పంచ్ కామ్లెకార్ నవీన్ కుమార్, నాయకులు శ్రీహరి యాదవ్, సలీం, రంగు శ్రీకాంత్, అయిలాపురం సంతోష్ రెడ్డి, కాకర్ల సునీల్, చిత్రమోని చెన్నయ్య, సోమరాజు మహేష్, రంగు రాకేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల
## మధిర లో యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం

డ్రగ్స్ పదార్థాలకు దూరంగా ఉండాలని మహాత్మా గాంధీ శాంతి సేన విద్యార్థులకు పిలుపు




మధిర, ఆగస్టు 1: లోకల్ గైడ్:మహాత్మా గాంధీ శాంతి సేన ఆధ్వర్యంలో మధిర జూనియర్ కాలేజీ విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమానికి మధిర టౌన్ ఎస్సై కిషోర్ పాల్గొని,మాట్లాడుతూ... యువత దేశానికి భవిష్యత్తని, క్షణిక ఆనందం కోసం మత్తు పదార్థాల బారిన పడకుండా ఉండాలని, డ్రగ్స్‌కు దూరంగా ఉండి చదువు, క్రీడలు, సేవా కార్యక్రమాలపై దృష్టి సారించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ... యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా కుటుంబ విలువలు, దేశ అభివృద్ధికి పాటుపడాలని , విద్యార్థి విద్యార్థులు తన స్నేహితులను డ్రగ్స్‌కు దూరంగా ఉంచే బాధ్యత తీసుకోవాలి.ప్రముఖ న్యాయవాది సుబ్రహ్మణ్యం గారు తెలియజేస్తూ మత్తు పదార్థాలకు సంబంధించిన నేరాలపై చట్టాలు కఠినంగా ఉన్నాయని, అమాయకులైన యువత ఎందరో శిక్షలకు గురవుతున్నారని తెలియజేశారు. చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు.ప్రముఖ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ... డ్రగ్స్ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం తీవ్రంగా దెబ్బ

## గిరిజన గురుకులంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

విద్యార్థుల తాగునీటి సమస్యకు పరిష్కారం చూపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్






( లోకల్ గైడ్ షాద్నగర్ )కొత్తూర్ మండలం ఇన్ముల్ నర్వ గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండటంతో అధ్యాపక బృందం, సర్పంచ్ లలిత గోపాల్ నాయక్, గ్రామస్థులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ కి సమస్యను వివరించారు. వారి విజ్ఞప్తికి వెంటనే స్పందించిన రవీందర్ యాదవ్ పాఠశాల ఆవరణలో సొంత ఖర్చులతో బోర్ వేయించి విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ విద్యార్థుల ఇబ్బందిని గుర్తించి ఆలస్యం చేయకుండా బోర్ ఏర్పాటు చేయించిన రవీందర్ యాదవ్ సేవాభావాన్ని అభినందించారు. విద్యార్థుల సంక్షేమం కోసం ఎప్పటికప్పుడు ముందుండి సహాయ సహకారాలు అందిస్తున్న ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు పెంటనోళ్ళ యాదగిరి, సర్పంచ్ నర్సమ్మ శ్రీను, మాజీ సర్పంచులు జంగయ్య, సంతోష్ నాయక్, రమేష్, మాజీ ఎంపీటీసీ వద్దె బాలయ్య, నాయకులు మిట్టు నాయక్, నరసింహా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాములు, సిరాజోద్దీన్, గోపి నాయక్, యాదగిరి, శ్యామ్ సుందర్ రెడ్డి, సతీష్ గుప్తా, మల్లేష్, హనుమంతు, డీలర్ కుమార్, కోట్యా నాయక్, మోహన్ నాయక్, ఈ. జంగయ్య, చెన్నయ్య, రఘు, శ్రీను, బాబు రాజు తదితరులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## దేశ్ ముఖ్ భూస్వాములను తరిమిన మహావీరుడు.

కాచం కృష్ణమూర్తి 20వ వర్ధంతి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నాటి భూస్వాములను నిజాం రజాకార్లను తరిమిన మహావీరుడు కాచం కృష్ణమూర్తిలి అని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య తెలియజేశారు .వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం నల్లగొండలోనిదొడ్డి కొమురయ్య భవన్లో కాచం కృష్ణమూర్తి 20వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం అనేక ఆటుపోట్లు నిర్బంధాలను అధిగమించి పీడిత ప్రజల పక్షాన నిలిచి మహోత్సవ తెలంగాణ సాయుధ రైతన్న పోరాటంలో సముచిత పాత్రను పోషించారన్నారు.విపత్కర పరిస్థితి ఎదురైనప్పుడు మెలకువగా చాకచక్యంగా వ్యవహరించడంలో బహు నేర్పరి ఐలమ్మ భూ పోరాటం దొడ్డి కొమరయ్య నేలకొరిగిన ఉదాంతం నుంచి కృష్ణమూర్తి గారి కార్యాచరణ ముమ్మురమైందని వారన్నారు .భాంచన్ కాల్మొక్త దొరా బక్క చిక్కిన పేదలతో బంధుకు పట్టించి దొరలను జాగిందారలను తరిమి కొట్టి దున్నేవాడికి భూమిని పంచి వేలాది గ్రామాల ప్రజలను విముక్తి చేసి కూలి పోరాటాలకు నాయకత్వం వహించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేస్తూ గ్రామీణ పేదలకు వ్యవసాయ కూలీలకు అండగా నిలిచారని వారన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం పనిచేస్తుందని దేశాన్ని కార్పొరేట్ శక్తులకు దారతత్వం చేస్తూ గ్రామీణ పేదలకు జీవన ఆధారంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వేదం చేయడానికి విబిజి రాంజీ పథకాన్ని అమలు చేయడం దుర్మార్గమైన చర్య అని వారన్నారు. ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వం కొత్త నిబంధనలకు పేరుతో కూలీలను పనులకు దూరం చేస్తూ గ్రామీణ ప్రజల పుట్టపడుతుందని మండిపడ్డారు,రోజుకు 700 రూపాయలు కనీసం కూలి ఇవ్వకుండా రెండు పూటలా ఫోటో క్యాప్చర్ లాంటి ఇబ్బందికర నిబంధనలతో కూలీలను వేధించడం సిగ్గుచేటని మనిపడ్డారు. నేటి తరానికి విష్ణుమూర్తి జీవితం ఆదర్శమని వారు నడిచిన పోరుబాటలో ప్రజలను చైతన్యం చేస్తూ కష్టజీవుల రాజ్య స్థాపన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు నిర్వహిస్తూ క్విట్ ఇండియా స్ఫూర్తితో ఆగస్టు పదిన జై బరువు కార్యక్రమాన్ని సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు నిర్వహిస్తున్నాయని కార్మికులు కర్షకులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జైలు బరువు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు , ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పాలడుగు నాగార్జున సయ్యద్ హాషం పాలడుగు ప్రభావతి దండం పల్లి సరోజ గండమల్ల రాములు దండంపల్లి సత్తయ్య పుచ్చకాయల నర్సిరెడ్డి పింజర్ల సైదులు. గంజి మురళీ ధర్ కొండ అనురాధ. మల్లం మహేష్ నలప రాజు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుగట్టులో దుకాణం ఇల్లులు పూర్తిగా దగ్ధమై , అపద లో ఉన్న రెండు కుటుంబాలకు వైశ్య వికాస వేదిక తరపున ఆర్థిక సహాయం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.చెరువుగట్టులోని రామలింగేశ్వర స్వామి దేవస్థానంలోని దుకాణము ఇల్లులు పూర్తిగా దగ్ధమై అవస్థలో ఉన్న రెండు కుటుంబాలకు వైశ్య వికాస్ వేదిక తరపున కాచం సత్యనారాయణ 30 వేల రూపాయలు , నల్గొండ వ్యాపారవేత్త ఉప్పలకోటయ్య 6000 రంగ శ్రవణ్ కుమార్, కర్నాటి ఎల్లయ్య లకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్ ,ప్రధాన కార్యదర్శి లక్ష్మి శెట్టి శ్రీనివాస్, చండూరు ఒకటవ వార్డు కౌన్సిలర్ తేలుకుంట్ల రాజకుమారి, బెస్ట్ సేవా సొసైటీ అధ్యక్షులు బుక్కా ఈశ్వరయ్య, కాచం శేఖర్ ,వాస విద్యాసాగర్, బుస్సా శ్రీనివాస్, నార్కట్పల్లి మండల అధ్యక్షులు బిల్లకండి శ్రీకాంత్ ,పట్టణ అధ్యక్షులు పసునూరి శ్రీనివాస్ ,గౌరవ అధ్యక్షులు ఇడు కుల్ల బిక్షమయ్య ,దేవస్థాన కమిటీ డైరెక్టర్ ఇడుకుళ్ళ సంపత్, వాసవి అన్నపూర్ణ సత్రం అధ్యక్షులు రంగా సీతయ్య ,పట్టణ ఆర్యవైశ్యులు పాల్గొనినారు

## చందానగర్‌లో బంగారు దుకాణంలో భారీ చోరీ

-- బజాజ్ ఎలక్ట్రానిక్స్ సమీపంలోని షాప్‌ను లక్ష్యంగా చేసుకున్న దుండగులు

-- సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు



లోకల్ గైడ్ సైబరాబాద్:చందానగర్‌లోని ఓ బంగారు దుకాణంలో జరిగిన భారీ చోరీ స్థానికంగా కలకలం రేపింది. బజాజ్ ఎలక్ట్రానిక్స్ సమీపంలో ఉన్న గోల్డ్ షాప్‌లోకి గుర్తు తెలియని దుండగులు చొరబడి విలువైన బంగారు ఆభరణాలను అపహరించినట్లు సమాచారం. శనివారం ఉదయం దుకాణం తెరిచిన యజమాని లోపల వస్తువులు చెల్లాచెదురుగా కనిపించడంతో పాటు బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనపై అప్రమత్తమైన చందానగర్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలను సేకరించారు. క్లూస్ టీమ్ సహాయంతో దుకాణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.దుండగులు ఏ మార్గంలో దుకాణంలోకి ప్రవేశించారు, ఎంత మొత్తంలో బంగారం చోరీకి గురైంది, చోరీకి ఒకరే పాల్పడ్డారా లేక ముఠాగా వచ్చారా అనే అంశాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలిస్తూ నిందితుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టాయి. చోరీకి గురైన బంగారు ఆభరణాల విలువపై యజమాని నుంచి పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నామని, నిందితులను త్వరలోనే గుర్తించి అరెస్టు చేస్తామని పోలీసులు వెల్లడించారు.

## చీకుపల్లి--పెద్దగొల్లగూడెం
## వద్ద దెబ్బతిన్న డైవర్షన్ రోడ్డును పరిశీలించిన మంత్రి సీతక్క...

వాజేడు, (లోకల్ గైడ్) :–గోదావరి వరద శాంతించాలనిశనివారం వాజేడు మండలం లోని ముళ్ళకట్ట



– పూసూరు వంతెన వద్ద రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ,జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పిఓ లెనిన్ వస్తల్ టోప్పో లతో కలిసి పరిశీలించి గోదావరి వరద శాంతించాలని ప్రత్యేక పూజ చేశారు. అనంతరం చీకుపల్లి --పెద్దగొల్లగూడెం గ్రామాల మధ్య ఇసుకవాగు వంతెన వద్ద భారీ వర్షాలకు దెబ్బతిన్న డైవర్షన్ రోడ్డును పరిశీలించి, పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.గోదావరి నది వరద ప్రవాహంపై అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, బ్యాక్ వాటర్ ద్వారా గ్రామాలు కాలనీలు ముంపుకు గురైతే వెంటనే ఆ కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ



కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏ ఎస్ పి మనన్ భట్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి,ఆర్డీవో కృష్ణవేణి, తహసిల్దార్, ఎం పి డి ఓ, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వంగూరి వాచకం- నవరత్నాలు

1. ఎంత కష్టపడినా
మనిషి కాలేదు కదా మృగం
కష్టపడకుండానే
మనిషి కాగలడుగా మృగం.

2.జిందగీలో ఎత్తుపల్లాలంటే ఏలపడతారు అగచాట్లు
ఈసీజీలో ఎత్తుపల్లాలుంటేనే
మనిషి ప్రాణాలతో ఉన్నట్లు

3.పోలిక లేకుంటే
నీవే కదా ఏలిక
పెద్ద గీత లేకుంటే
చిన్నగీతేగా ఎంపిక.

4.పూయవచ్చుగాక
తెల్లని పూలు
కానే కాదు కదా
ఉల్లి సిరిమల్లె.

5.ఉన్నది నిలుపుకోవాలని
ఒకరి ఆరాటం
లేనిది కలుపుకోవాలని
మరొకరి ఉబలాటం

6.కళ్ళలో దాచిన
కోపం
కాళ్లకు తెచ్చాను
శాపం.

7.జీవితంలో
నటించడమే
నటనలో
జీవించడమే .

8.హద్దు మీరిన మాట
తెలుపు అహంకారం
ఆచితూచిన మాట
కలుపు అలంకారం.

9.జీవితమంటే
కల కాదు కదా
కిరీటం ఉంటే
రాజు కాదు కదా.

వంగూరి గంగిరెడ్డి
9652286270
షాద్ నగర్



RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# ఎర్రుపాలెంలో ముగిసిన ప్రక్రియ బి ఎల్ ఓసర్పంచ్ అభినందనలు



ఖమ్మం జిల్లా మధిర లోకల్ గైడ్,ఆగస్టు 01 ఎర్రుపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న సర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ శనివారంతో విజయవంతంగా పూర్తయింది. ఈ కార్యక్రమాన్ని బ్లాక్ లు సాదే గోపి, షేక్ జానీ, సూరంశెట్టి రాజేష్, దేవరకొండ ఏడుకొండలు చురుకైన నాయకత్వంలో, గ్రామ సర్పంచ్ నంద్రు అశ్వని సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నంద్రు అశ్వని మాట్లాడుతూ... బూత్ స్థాయిలో పార్టీని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో బ్లాక్ ల పాత్ర అత్యంత కీలకమైనదని కొనియాడారు. ఒక్క ఓటు కూడా కోల్పోకుండా కాకుండా నూటికి నూరు శాతం అర్హులైన ఓటర్ల నమోదు ప్రక్రియను పూర్తి చేసేందుకు బ్లాక్ లు అవిశ్రాంతంగా కృషి చేశారని ప్రశంసించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు నమోదు ఎంతో ప్రాముఖ్యమైనదని, ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి సర్ ప్రక్రియను విజయవంతం చేసిన బ్లాక్ లు సాదే గోపి, షేక్ జానీ, సూరంశెట్టి రాజేష్, దేవరకొండ ఏడుకొండలులకు సర్పంచ్ అభినందనలు తెలియజేశారు.

## గ్రామాల అభివృద్ధికి గ్రామస్తులందరూ కలిసికట్టుగా ఉండాలి.

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. గ్రామాల అభివృద్ధికి గ్రామస్తులందరూ కలిసికట్టుగా ఉండాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా, నల్గొండ, తిప్పర్తి మండలాలలో వివిధ గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా నల్గొండ మండలం, చిన్న సూరారం గ్రామ పంచాయతీ గ్రామపైన పాఠశాల గూడెంలో కోటి 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పిడబ్ల్యూడి రోడ్డును మంత్రి ప్రారంభించారు. చిన్న సూరారం, పెద్ద సూరారం, చందనపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన సమావేశాలలో గ్రామస్తులతో మాట్లాడారు. మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడి సాధికారత సాధించేలా ప్రభుత్వం తరఫున మహిళా సంఘాలకు రైస్ మిల్లులు, గోదాములు,ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తామని, మహిళలు చిన్నచిన్న వ్యాపారాలతో పాటు, రైస్ మిల్లులను నిర్వహించాలని కోరారు. ఆగస్టు 15 న చిన్న సూరారం గ్రామ మహిళా సంఘాలకు 3 కోట్ల రూపాయలు, పెద్ద సూరారం గ్రామ సంఘాలకు రెండున్నర కోట్లు, చందనపల్లి గ్రామ మహిళా సంఘాలకు కోటి 50 లక్షల రూపాయల రుణాల చెక్కులను అందించనున్నట్లు మంత్రి వెల్లడించారు. చిన్న సూరారం, పెద్ద సూరారం గ్రామాల మధ్య వెర్ హౌసింగ్ గోదాం లేదా రైస్ మిల్ ఏర్పాటు చేసేందుకు 5 నుండి 10 ఎకరాల స్థలాన్ని చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పాఠశాల గూడెంలో చౌకధర దుకాణాన్ని మంజూరు చేయడమే కాకుండా, వెంటనే డీలర్ ను నియమించాలని ఆదేశించారు. ఆయా గ్రామాలలో నిర్మాణంలో ఉన్న గ్రామ సంఘాల భవనాలను నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మహిళా సంఘాలకు గరిష్టంగా బ్యాంకు లింకేజీ రుణాలు ఇవ్వాలని డి ఆర్ డి ఓ ను ఆదేశించారు.మహిళలు తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించాలని కోరారు. మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని తద్వారా కుటుంబాల అభివృద్ధి చెందుతాయన్నారు. నల్గొండ, కనగల్, తిప్పర్తి మండలాలలో మహిళా సంఘాల చేత రైస్ మిల్లులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం గుడిసెల్లో ఎవరు ఉండరాదన్న ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నదని, మొదటి విడత రాష్ట్రవ్యాప్తంగా ఇండ్లు ఇవ్వడం జరిగిందని,రెండవ విడత గుడిసెలలో నివసించేవారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్లాట్లు ఉన్న వారికి కూడా ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. అందరికీ రేషన్ కార్డులతో పాటు, సన్న బియ్యం ఇస్తున్నామని,రాష్ట్ర వ్యాప్తంగా మూడు కోట్ల 25 లక్షల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో 20000 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రహదారులను నిర్మిస్తున్నామన్నారు. ఇకపై తాను గ్రామాలలో నిరంతరం పర్యటిస్తానని, వారానికి ఒకరోజు గ్రామాలు తిరుగుతానని, ఆదివారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో పర్యటిస్తానని, అభివృద్ధి కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని చెప్పారు. చందనపల్లి గ్రామ డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, గ్రామ సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ ను వెత్తను ఖాళీ చేయిస్తున్నామని, ప్రజలు లేని చోట డంపింగ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఇదివరకే జిల్లా కలెక్టర్ ను ఆదేశించినట్లు చెప్పారు. ప్రతి గ్రామంలో ఒక సర్ ప్లేస్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ,70% గ్రామాలలో సబ్సేషన్లు ఉన్నాయని మంత్రి తెలిపారు. అలాగే గ్రామాలలోని పాఠశాలలలో కంప్యూటర్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు .జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ మోహన్, పంచాయతీ రాజ్ ఈ ఈ గిరిధర్, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ధనలక్ష్మి, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పరకాల ,ఎంపీడీవో యాకూబ్, అధికారులు,ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు మంత్రి వెంట ఉన్నారు.

## మాంటిస్సోరి పాఠశాలలో ఘనంగా ఫ్రెండ్షిప్ డే వేడుకలు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఆగస్టు 1 : కారేపల్లి మాంటిస్సోరి పాఠశాలలో ఫ్రెండ్షిప్ డే వేడుకలను పాఠశాల ప్రిన్సిపాల్ మినీ జోజ్ ఆధ్వర్యంలో అధ్యాపక బృందం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యార్థులు పరస్పరం ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకుని స్నేహానికి ఉన్న గొప్పతనాన్ని చాటిచెప్పారు. స్నేహం అనేది మనిషి జీవితంలో ఎంతో విలువైన బంధమని, పరస్పర గౌరవం, ప్రేమ, సహకారం, విశ్వాసం వంటి విలువలకు ప్రతీకగా ఫ్రెండ్షిప్ డే నిలుస్తుందని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మినీ జోజ్ మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నప్పటి నుంచే మంచి స్నేహితులను ఎంచుకొని పరస్పరం సహకరించుకునే స్వభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. స్నేహం అనేది కేవలం ఒక రోజు జరుపుకునే వేడుక మాత్రమే కాకుండా జీవితాంతం నిలిచే అనుబంధమని పేర్కొన్నారు. చదువుతో పాటు మంచి నడవడి, స్నేహభావం, మానవీయ విలువలను పెంపొందించుకోవడం ప్రతి విద్యార్థి బాధ్యత అని తెలిపారు.వేడుకల్లో భాగంగా విద్యార్థులు స్నేహంపై పాటలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ, స్నేహం, ప్రేమతో, నిజాయితీతో కొనసాగించాలని ఆకాంక్షించారు. పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఫ్రెండ్షిప్ డే వేడుకలను విజయవంతం చేశారు.

# బాధిత కుటుంబానికి రూ 3.లక్షల, 16 వేల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే నాయిని..



హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్ట్01(లోకల్ గైడ్ న్యూస్):జూలైవాడ హనుమకొండ లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 51వ డివిజన్ జూలైవాడకు చెందిన నేరెళ్ల నవీన్ -- ప్రియాంక దంపతుల కుమారుడు నేరెళ్ల శ్రేయాన్ భార్గవ్ ఇటీవల విద్యుత్ ప్రమాదంలో గాయపడిన ఘటనపై స్పందించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి, బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే చొరవతో విద్యుత్ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబానికి రూ.3,16,000ల ఆర్థిక సాయాన్ని మంజూరు చేసింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారులతో కలిసి బాధిత కుటుంబాన్ని వారి నివాసంలో పరామర్శించి, రూ.3.16 లక్షల ఆర్థిక సాయం చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రమాద బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా వెంటనే స్పందించి సహాయం అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నెక్కొండ కవిత కిషన్,డివిజన్ ఇంచార్జ్ కౌటిల్ రెడ్డి,నాయకులు మానస రామ్ ప్రసాద్,నేపాల్ రెడ్డి,రాజ్ కుమార్ విద్యుత్ శాఖ డిఇ సాంబారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియకు అందరి సహకారం అభినందనీయం

పారదర్శకంగా, పకడ్బందీగా కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ

జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు01(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్--ప్రక్రియ అధికారులు, బీఎల్వోలు, బీఎల్ఏలు, గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారంతో విజయవంతంగా కొనసాగుతోందని హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి తెలిపారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై అధికారులతో పాటు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పురోగతిని ఇన్చార్జి కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా మరణించిన ఓటర్లు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్ల వివరాలకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి, వరంగల్ పశ్చిమ ఈఆర్వో, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్ సమగ్రంగా సమాధానాలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియకు తొలుత నిర్ణయించిన ఆగస్టు 3 గడువును భారత ఎన్నికల సంఘం ఆగస్టు 10 వరకు పొడిగించిందని తెలిపారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పోల్చితే ఎస్ఐఆర్ ప్రక్రియ అమలులో హనుమకొండ జిల్లా మంచి గుర్తింపు పొందిందన్నారు.జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి నిరంతర సమీక్షలు, సమన్వయ చర్యలతో ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీఎల్వోల ద్వారా సేకరించిన ఎస్ఐఆర్ దరఖాస్తుల డిజిటలైజేషన్ వేగంగా కొనసాగుతోందని, ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలను రీ-వెరిఫికేషన్ చేస్తున్నట్లు చెప్పారు.ఇప్పటికీ ఎస్ఐఆర్ ఫారాలను సమర్పించని ఓటర్లు గడువులోగా సంబంధిత బీఎల్వోలకు తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే తహసీల్దార్ కార్యాలయం,ఆర్డీవో కార్యాలయం లేదా జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన హెల్ప్డెస్క్లను సంప్రదించాలని కోరారు.ఈ సమావేశంలో హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, కాంగ్రెస్ పార్టీ తరఫున ఎం.డి. నేహాల్, బీజేపీ తరఫున రావు అమరేందర్ రెడ్డి, ఎలుక నిశాంత్, బీఆర్ఎస్ తరఫున బి. ప్రవీణ్ కుమార్, టీడీపీ తరఫున కుసుమ శ్యామ్ సుందర్, వైఎస్సార్సీపీ తరఫున నాగబెల్లి రజనీకాంత్, ఏఐఎంఐఎం తరఫున సయ్యద్ ఫైజుల్లా, అబ్దుల్ సత్తార్, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుద్యోగులను కించపర్చ డాన్ని నిరసిస్తూ పేటలో సి ఎం దిష్టి బొమ్మ దగ్ధం



నారాయణపేట ఆగస్టు 1:నిరుద్యోగుల కోసం, విద్యా ర్థుల ఫీజు రియంబర్స్మెంట్ కోసం పోరాడుతున్న నిరుద్యోగులను సి ఎం రేవంత్ రెడ్డి క్రిమినల్స్ అంటూ,అడ్డా మీది కూలీలు అంటూ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో సి ఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు.ఈ కార్యక్రమంలో బి జె వై ఎంజిల్లా అధ్యక్షుడు భరత్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి స్థాయిలో ఉండి విద్యార్థులను క్రిమి నల్స్ అనడం సిగ్గుచేటు అని అన్నారు, రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాల ని, హామీ ఇచ్చినట్లుగా 2 లక్షల ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రసిడెంట్ మణిశంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్, మణి మోడీ, ప్రకాష్, చేతన్, శ్రీకాంత్, అరవింద్, అన్వేష్, పోలమోని శివ,కురుమూర్తి యాదవ్, చక్రి, చరణ్దాస్, రవి, వెంకటేష్, సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పోలీసుల వీక్లీ పరేడ్ ఆర్ ఐ నరసింహా



నారాయణపేట ఆగస్టు 1:జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్లో శనివారం ఆర్ఐ నరసింహా ఆధ్వర్యంలో వారాంత పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది క్రమశిక్షణ, సమయపాలన, శారీరక దారుఢ్యం, వృత్తి నైపుణ్యాలను మరింత మెరుగుపరిచే ఉద్దేశంతో వివిధ రకాల డ్రిల్ కార్యక్రమాలు నిర్వహించారు.పరేడ్లో భాగంగా పోలీసు సిబ్బందికి యూనిఫాం నీట్ టర్న్అవుట్, ఫుట్ డ్రిల్, ఆర్మ్స్ డ్రిల్, వెపన్స్ హ్యాండ్లింగ్, కవాతు విధానాలు, ఆదేశాల అమలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ప్రతి పోలీసు సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేలా ఇలాంటి పరేడ్లు ఎంతో ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఆర్ఐ నరసింహా మాట్లాడుతూ... పోలీసు శాఖలో క్రమశిక్షణ అత్యంత కీలకమని అన్నారు. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. యూనిఫాం పరిశుభ్రత, విధి నిర్వహణలో నిబద్ధత, ఆయుధాల నిర్వహణలో నైపుణ్యం, శారీరక దృఢత్వం ప్రతి పోలీసుకు తప్పనిసరి లక్షణాలని పేర్కొన్నారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా వృత్తి నైపుణ్యాన్ని నిరంతరం పెంపొందించుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మరికల్ సీఐ భగవంత్ రెడ్డి, ఆర్ఐ విజయ్ భాస్కర్, ఎస్ఐలు రమేష్, విజయ్ కుమార్, సతీష్ రెడ్డి, శివ శంకర్, శ్వేత, శిరీష, మహేశ్వరి, సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు మరియు హోమ్ గార్డ్స్ పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్



నారాయణపేట ఆగస్టు 1:నారాయణపేట మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని శాఖలు సమన్వ యంతో పని చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ కోరారు.శనివారం వివిధ శాఖల పనులపై సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొని తమ తమ శాఖల పరిధిలో జరు గుతున్న అభివృద్ధి పను లు, ప్రజలకు అందిస్తున్న సేవలు, పెండింగ్లో ఉన్న అంశాలపై వివరాలను సమర్పించారు.ఈ సంద ర్భంగా చైర్పర్సన్ కొండ స్వేత సత్య యాదవ్ మాట్లాడుతూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రతి అధికారి బాధ్యతా యుతంగా పనిచేయాలని సూచించారు. ప్రజా సమ స్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారా నికి వేగంగా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు.మున్సిపల్ పరిధిలో పారి శుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, రహదారులు, డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాల నిర్వహ ణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం ప్రతి శాఖ బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు.ప్రజల సంక్షేమం, పట్టణ అభివృద్ధే మున్సి పాలిటీ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజల విశ్వాసాన్ని నిలబె ట్టాలని చైర్పర్సన్ సూచించారు.

# ఆపరేషన్ ముష్కాన్ విజయవంతం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట ఆగస్టు 1:నారాయణపేట జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూ లన లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్--౺×× విజయ వంతంగా పూర్తయిందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం ఆపరేషన్ స్మైల్ , ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తు న్నామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా తప్పిపోయిన, వదిలివేయ బడిన బాలలను గుర్తించి వారి కుటుంబాలకు చేర్చడంతో పాటు, కిరాణా దుకాణాలు, మెకానిక్ షాపులు, హోటళ్లు, ఇటుక బట్టీలు, పరిశ్రమలు, ఇతర వాణిజ్య సంస్థలు మరియు రోడ్లపై భిక్షాటన చేస్తున్న బాలలను గుర్తించి రక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. అవసరమైతే బాలలను సంబంధిత స్టేట్ హోమ్లకు తరలిస్తూ, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ అందిస్తున్నట్లు తెలిపారు.ఆపరేషన్ముస్కాన్--౺××లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించి మొత్తం 61 మంది బాల కార్మికులను పట్టుకొని వీరిలో 59 మంది బాలురు, ఇద్దరు బాలికలు ఉన్నారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై మొత్తం 32 ఎఫ్ఐఆర్లు నమోదు చేయగా, నిబంధనలు ఉల్లంఘించిన నలుగురు యజమానులకు రూ.27,000 జరిమానా విధించినట్లు ఎస్పీ వెల్లడిం చారు.విముక్తి చేసిన బాలలకు, వారి తల్లిదండ్రు లకు బాలల హక్కులు, నిర్బంధ విద్య, బాల కార్మిక వ్యవస్థ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించి, తిరిగి పాఠశాలల్లో చేర్పించేలా కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ శాఖ, విద్యాశాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం, వైద్య ఆరోగ్య శాఖ తదితర ప్రభుత్వ శాఖల సమన్వ యంతో విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నా రు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ బాలల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించా లంటే ప్రజల సహకారం ఎంతో అవసరం. చిన్నారు లను పనుల్లో పెట్టకుండా విద్యాబాట పట్టించడం ద్వారా వారి భవిష్యత్తును సురక్షితం చేయవచ్చు అని అన్నారు.ఎక్కడైనా బాలల ను పనిలో పెట్టుకున్నా, బాల కార్మికులు కనిపిం చినా, తప్పిపోయిన లేదా వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసినా వెంటనే చైల్డ్ హెల్ప్లైన్-- 1098 లేదా డయల్-- 100కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బాల కార్మికులను పనిలో పెట్టుకునే యజమానులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు.ఆపరేషన్ ముస్కా న్--౺×× కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పోలీసు శాఖతో సమన్వ యంగా పనిచేసిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారు లు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఆపరేషన్ ముస్కాన్--ద్వారా నల్లగొండ జిల్లా పోలీసుల విశేష విజయాలు..

124 మంది చిన్నారులకు రక్షణ -- 108 కేసుల నమోదు -- బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై చట్టపరమైన చర్యలు. -జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.పిల్లల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, త ́ వి ్ర పో ంుుున , నిరాశ్రయులైన మరియు ప్రమాదకర పరిస్థితుల్లో జీవిస్తున్న చిన్నారులను గుర్తించి రక్షించే లక్ష్యంతో రా ష్ట్ర వ్యా ప్ త ం గా నిర్వహించిన "ఆపరేషన్ ముుస్కాన్ --౺××" కార్యక్రమంలో నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ విశేష ఫలితాలు సాధించిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. జూలై నెల మొత్తం ప్రత్యేక కార్యాచరణగా చేపట్టిన ఈ ఆపరేషన్లో జిల్లా పోలీస్ శాఖలోని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో మహిళా ఽ శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం , చైల్డ్ వెల్ఫేర్ కమిటీ తదితర శాఖల సమన్వయంతో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైస్ మిల్లులు, బేకరీలు, హోటళ్లు, వర్క్షాపులు, పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు, నిర్మాణ ప్రదేశాలు మరియు ఇతర ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా మొత్తం 124 మంది చిన్నారులను సంరక్షించినట్లు ఎస్పీ వెల్లడించారు. వీరిలో 122 మంది బాలురు, ఇద్దరు బాలికలు ఉన్నారని తెలిపారు. చిన్నారులను అక్రమంగా పనుల్లో నియమించుకున్న 108 మంది యజమానులపై కేసులు నమోదు చేసి, సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. సంరక్షించిన చిన్నారుల్లో అధిక సంఖ్యలో బీహార్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నారని, వీరిలో చాలామంది రైస్ మిల్లులు, బేకరీలు, హోటళ్లు , ఇతర వాణిజ్య సంస్థల్లో పనిచేస్తున్నట్లు గుర్తించామని తెలిపారు.రక్షించిన చిన్నారులందరినీ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఎదుట హాజరుపరిచి, వారి కుటుంబ వివరాలను సేకరించి, చట్టపరమైన నిబంధనల మేరకు తల్లిదండ్రులకు అప్పగించడం లేదా అవసరమైన సంరక్షణ గృహాలకు తరలించడం జరిగిందని తెలిపారు. అలాగే వారి విద్య, పునరావాసం, సంక్షేమం కోసం సంబంధిత శాఖల ద్వారా అవసరమైన చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, బాల కార్మిక వ్యవస్థ సమాజానికి శాపమని, ప్రతి చిన్నారికి విద్య, రక్షణ, ఆరోగ్యం, సురక్షితమైన బాల్యం అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను ఎలాంటి పనుల్లోనూ నియమించడం చట్టవిరుద్ధమని, అలాగే 14 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలలను ప్రమాదకర పరిశ్రమల్లో పనిలో పెట్టడం కూడా నేరమేనని స్పష్టం చేశారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.ప్రజలు తమ పరిసరాల్లో బాల కార్మికులు పనిచేస్తున్నట్లు గమనించినా, ఏ చిన్నారి ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నట్లు తెలిసినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు లేదా డయల్--100/112, చైల్డ్ హెల్ప్లైన్--1098కు సమాచారం అందించి చిన్నారుల రక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆపరేషన్ ముస్కాన్--౺×× కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు నెల రోజుల పాటు అదనపు ఎస్పీ రమేష్ గారి పర్యవేక్షణలో డీసీఆర్బీ సీఐ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో మూడు సబ్ డివిజనల్ ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి పనిచేసి బాలలను రక్షించిన యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎస్ఐ అంజలి మరియు సిబ్బంది, కార్మిక శాఖ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం గణేష్, ఎన్జీఓ శోభారాణి మరియు వారి సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

## పేటలో రాష్ట్ర ప్రభుత్వ జెపి మహేష్ రాజే కు ఘన సన్మానం



నారాయణపేట ఆగస్టు 1:నారాయణపేటకు శనివారం వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ జిపి ఫర్ హోమ్స్ మహేష్ రాజే ను ఘనంగా సన్మానించారు.పసుపులలోని దత్తక్షేత్రంలోని దత్తాత్రేయ దర్శనానికి వెళ్తూ మధ్యలో వ్యక్తిగత పనుల పైన నారాయణపేట కు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ జిపి ఫర్ హోమ్స్ హైకోర్టు న్యాయవాది మహేష్ రాజేని స్థానిక న్యాయవాది కోటకొండ సీతారామారావు గృహం లో కలిసి నారాయణ పేటలో చత్రపతి విగ్రహం ప్రతిష్టాపన కమిటీ తరఫున వారికి చత్రపతి శివాజీ చిత్రాన్ని బహుకరించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్,సీనియర్ న్యాయవాది కోటకొండ సీతారామారావు, గజ్జల శ్రీనివాస్ హైకోర్టు న్యాయవాది తదితరులు పాల్గొన్నారు.

## పేట జిల్లాలో పెన్ డౌన్ విజయవంతం



నారాయణపేట ఆగస్టు 1:పే స్కేలును తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ నారాయణపేట జిల్లా ఉపాధి హామీ ఉద్యోగులు శనివారం జిల్లా డి ఆర్ డి ఎ కార్యాలయం ఎదుట పెన్‌డౌన్ నిర్వహించి శాంతి యుత నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి, పే స్కేలును ప్రకటించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగు తున్న ఉద్యమంలో భాగం గా నారాయణపేట జిల్లా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటారు."పే స్కేల్ మా హక్కు -- వెంటనే ప్రకటించ చాలి!" అనే నినాదాలతో ఉద్యోగులు ప్రభుత్వ దృష్టిని ఆకర్షించారు

## -వాజేడు మండలం లో పర్యటించిన రాష్ట్ర మంత్రి సీతక్క

పలువురిని కలిసి పరామర్శించిన సీతక్క. .

. వాజేడు,లోకల్ గైడ్ :- ములుగు జిల్లా వాజేడు మండలం లో రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి శనివారం వాజేడు మండలం లో పర్యటించి మొదటిగా చీకుపల్లి నయాగార బోగత జలపాతాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులని అడిగి తెలుసుకున్నారు.అనంతరం వాజేడు లో షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైన ఫోటో గ్రాఫర్ కుటుంబం చెన్నం రాజు ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు, వారికి ప్రభుత్వం తరుపున డబల్ బెడ్ రూమ్ ఇల్లు వచ్చేవిధంగా కృషిచేస్తానని హామీ ఇచ్చారు, సత్వర సహాయంగా 20,000 వేలు ఇస్తానని హామీ ఇచ్చారు.అలాగే తన ఉపాధి కోల్పోయాడని తనకు కొన్ని నిత్యావసర సరుకులు అలాగే కార్పొరేషన్ ద్వారా లోన్ మంజూరుకు సహకారం చేస్తానని అన్నారు.తరువాత ఇటీవల కాలం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రసాద్ గుండెపోటుతోమరణించిన అయన నివాసనికి వెళ్లి వారిని ఓదార్చారు పార్టీని నమ్ముకొని పని చేసిన ప్రతి కార్యకర్తకు తప్పకున్నదా ప్రభుత్వం అండగా ఉంటుందని వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసికెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. అనంతరం గోదావరి తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో గ్రామాలలో పారిశుధ్యం విషయం లో చర్యలు తీసుకోవాలని అధికారులకు పిలుపునిచ్చారు.తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు అన్నారు.

## జైల్ భరోను జయప్రదం చెయ్యండి

## సిఐటీయూ సింగరేణి మండల కన్వీనర్ కే. నరేంద్ర పిలుపు



ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 1 : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న నిర్వహించనున్న 'జైల్ భరో' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ సింగరేణి మండల కన్వీనర్ కే. నరేంద్ర పిలుపునిచ్చారు.సింగరేణి మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జనరల్ బాడీ సమావేశం మండల కార్యదర్శి అనగా రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కే. నరేంద్ర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజా ఉద్యమాల ద్వారానే తిప్పికొట్టాలని, అప్పుడే కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు.స్వాతంత్ర్య సమరంలో కీలక ఘట్టమైన క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎన్నో దశాబ్దాల పోరాటాల ఫలితంగా కార్మికులు సాధించుకున్న హక్కులను కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం నిర్వీర్యం చేయడం అన్యాయమని విమర్శించారు.మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే విధంగా కేంద్రం చర్యలు తీసుకుంటోందని, పని దినాల విధానంలో మార్పులు తీసుకురావడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలతో పాటు పేద ప్రజలు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. అలాగే రైతుల కోసం ప్రకటించిన కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ ఇప్పటికీ ఇవ్వకపోవడం రైతాంగాన్ని మోసం చేయడమేనని ఆరోపించారు.వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం, విద్యుత్ చట్టంలో మార్పుల ద్వారా రైతులపై అదనపు భారం మోపే ప్రయత్నం జరుగుతోందని, దీనివల్ల ఉచిత విద్యుత్ పథకానికే ప్రమాదం ఏర్పడే అవకాశముందని పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వంపై గట్టిగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కులను పరిరక్షించేందుకు ఆగస్టు 10న నిర్వహించే జైల్ భరో కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కే. నరేంద్ర పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీఐటీయూ సీనియర్ నాయకులు ముక్క సీతారాములు, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు గజ్జల శ్రీనివాస్, ఆధర్ల ఉపేందర్, నారాయణ, వెంకటేశ్వర్లు, రమేష్, చిలుముల కిరణ్, హరియా, దండేపల్లి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావి వద్ద విషాదం విద్యుదాఘాతంతో మహిళా రైతు మృతి

భర్త భోజనానికి వెళ్లిన సమయంలో జరిగిన దుర్ఘటన -- కుటుంబంలో విషాదం



ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ): లోకల్ గైడ్, ఆగస్టు 01 : ఖమ్మం జిల్లా కారేపల్లి మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామంలో విద్యుదాఘాతంతో మహిళా రైతు మృతి చెందిన విషాదకర సంఘటన శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వద్దే ఉమ (45) వ్యవసాయ పనుల నిమిత్తం తన భర్త రమేష్‌తో కలిసి గ్రామ సమీపంలోని పొలానికి వెళ్లింది.మధ్యాహ్న సమయంలో భోజనం చేసేందుకు రమేష్ ఇంటికి వెళ్లగా, ఉమ పొలంలోని వ్యవసాయ బావి వద్దకు వెళ్లింది. ఈ క్రమంలో విద్యుత్ మోటార్‌కు సంబంధించిన వైరు తగలడంతో ఆమె తీవ్ర విద్యుదాఘాతానికి గురై బావిలో పడిపోయింది.భోజనం ముగించుకుని తిరిగి పొలానికి వచ్చిన రమేష్‌కు ఉమ కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికాడు. అనంతరం బావిలో చూడగా ఆమె నీటిలో తేలియాడుతూ కనిపించింది. వెంటనే స్థానికులకు సమాచారం అందించగా గ్రామస్తులు, బంధువుల సహాయంతో మృతదేహాన్ని బావి నుంచి బయటకు తీశారు.ఈ ఘటనతో విశ్వనాథపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతురాలు ఉమకు ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.విద్యుత్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన మహిళా రైతు కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆర్థికంగా ఆదుకుని, తగిన నష్టపరిహారం అందించాలని గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.

## వెలుగుల దిశగా దశాబ్దాల చీకటి ప్రయాణం : గంగిరెద్దుల, రాజాల కుటుంబాల జీవితాల్లో కొత్త అధ్యాయం!

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చొరవతో తీరిన దశాబ్దాల నిరీక్షణ.. నేడు విద్యుత్ సరఫరాను ప్రారంభించనున్న తుంబూరు దయాకర్ రెడ్డి





నేలకొండపల్లి, ఆగస్టు 1: లోకల్ గైడ్:తరతరాలుగా ఆ ఇళ్లలో రాత్రులంటే చీకట్లతో సావాసమే.. ఎన్నో ప్రభుత్వాలు మారినా, ఎందరో పాలకులు వచ్చినా ఆ నిరుపేదల జీవితాల్లో పొద్దు పొడవలేదు! కానీ, వారి దశాబ్దాల చీకటి కష్టాలకు ఎట్టకేలకు తెరపడింది.నేలకొండపల్లి రెండో వార్డు బౌద్ధ స్తూపం సమీపంలో నివసించే సుమారు 30 గంగిరెద్దుల, రాజాల కుటుంబాల ఆవేదనను పాలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి (శీనన్న) వినడమే కాకుండా, పట్టుబట్టి పరిష్కరించారు.మూడు నెలల క్రితం బాధితులు ఇచ్చిన వినతికి తక్షణమే స్పందించిన మంత్రి పొంగులేటి విద్యుత్ అధికారులను ఆదేశించి ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు ప్రతి ఇంటికీ కరెంట్ సౌకర్యాన్ని సమకూర్చారు.నేడు విద్యుత్ సరఫరా ప్రారంభంఈ రోజు సాయంత్రం (శనివారం) 6:30 గంటలకు మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్విచ్ ఆన్ చేసి విద్యుత్ సరఫరాను అధికారికంగా ప్రారంభించనున్నారు. దశాబ్దాల నాటి తమ చీకటి జీవితాల్లో వెలుగులు నింపి, మానవత్వం చాటుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ఆ కుటుంబాల ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## పర్యావరణానికి మణి హారం పచ్చని చెట్లు----ప్రగతికి మెట్లు..

గ్రామ ప్రజలు బాధ్యతగా ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలీ

గ్రామంలో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ బోయ అశోక్




లోకల్ గైడ్ న్యూస్ 01 కొందుర్గ్..కొందుర్గ్ మండలంలోని పర్వతాపూర్ గ్రామంలో హరితహారం కార్యక్రమాన్ని చాలా చక్కగా నిర్వహించారు వారు గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి పర్యావరణ ప్రాణ వాయువునిచ్చే మొక్కలను పంపించేశారుఈసందర్భంగా గ్రామ సర్పంచ్ బోయ అశోక్ మాట్లాడుతూ ఒక్కో కుటుంబం లో ఎంత మంది ఉంటే అని మొక్కలను నాటాలని వాటిని చాలా బాధ్యతగా తీసుకొని పెంచి పెద్దవి చేయాలని కోరారు -- అవి మన గ్రామాన్ని మరింత పచ్చదనంతో, పరిశుభ్రంగా ఉంచుతూ జీవావరనాన్ని మందరికి ఎక్కువగా పంచుతాయి అన్నారు మొక్కలు నేటి అవసరం మాత్రమే కాదు,రాబోయే తరాలకు మనం అందించే అమూల్యమైన కానుక అందుకు మనందరం విధిగా మొక్కలు నాటే కార్యక్రమం ఒక బాధ్యతగా తీసుకుందాం మరి అలాగే మొక్కలు ఏపుగా పెరిగి మంచి వాతావరణాన్ని ఇవ్వటమే కాకుండా వేసవిలో చల్లటి గాలిని సకాలంలో మంచి వర్షాలను మంచి పాడి పంటలను మరి ముక్యంగా మన గ్రామాలను సకల ఐశ్వర్యాలతో ఉంచటానికి తోడ్పడతాయి అని తెలిపారు..ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయ అశోక్ ,ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ కాశ జంగయ్య ,వార్డు మెంబర్ మరాఠి సురేష్ , స్కూల్ టీచర్ హారిక కాశ వరలక్ష్మి , దర్గ వెంకటయ్య మరియు గ్రామస్తులు,పాల్గొని సహకరించిన గ్రామ పెద్దలకు, మహిళలకు, యువతకు మరియు గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.

## గూడూర్ లో ఐమాక్స్ లైట్స్ ప్రారంభోత్సవం

ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి

కొత్తూరు మండలంలోని పలు గ్రామాలకు సొంత నిధులతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తా

మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి



కొత్తూర్ ఆగస్టు 01 (లోకల్ గ్రైడ్)కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో సర్పంచ్ కంటెస్టెంట్ క్యాండిడేట్ పెండ్లిమడుగు రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐమాక్స్ లైట్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కొత్తూరు మండలంలోని పలు గ్రామాలకు సొంత నిధులతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి,ఉపసర్పంచ్లు మీసాల ఆరోగ్యం,రాములు గౌడ్,సర్పంచ్ మీనాక్షి దశరత్ నాయక్,మాజీ సర్పంచ్ లు కాట్న రాజు,రవి నాయక్,మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్,వార్డు సభ్యులు జయేందర్ రెడ్డి,బోకుల రాజు,సదానందం,అరవింద్ గౌడ్,నాయకులు యాదయ్య, గోపాల్ నాయక్,చందర్ నాయక్,బీటెక్ రాందాస్,దయ్యాల పాండు, బాలయ్య,పోచయ్య,కుమ్మరి రాములు,హరికృష్ణ,శివలింగం, మైలారం నరేందర్,కవాలి మల్లేష్,మైలారం రవి,కావలి కృష్ణ, మహేందర్,మున్నూర్ రాకేష్,మోహన్ నాయక్,బ్యాగరీ పోచయ్య,లింగం గౌడ్,శివరాజ్,మహిపాల్ రెడ్డి, దయానంద్ రెడ్డి,పాపిరెడ్డి,రాజు,గుండు రఘు,యాదగిరి,కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు డిజిటలైజేషన్ ప్రక్రియకు సహకరించండి

బిఆర్ఎస్ నాయకులు



గండిపేట్,ఆగస్టు 1 (లోకల్ గైడ్): ఓటు హక్కు డిజిటలైజేషన్ ప్రక్రియకు యువత సహకరించాలని మణికొండ బిఆర్ఎస్ నాయకులు కోరారు. శనివారం మణికొండ జాగిర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తలపెట్టిన ‘ సర్ ‘ ఓటర్ జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) సహాయక శిబిరంలో ప్రజలకు అవగాహన కల్పించారు. మణికొండ, నేక్నంపూర్ డివిజన్ పరిధిలోని యువత ప్రతి ఒక్కరు మేల్కొని ఓటు హక్కు ప్రక్రియకు సహకరించాలని కోరారు. భవిష్యత్తు తరాలకు బాసటగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. సర్ ప్రత్యేక సమగ్ర సవరణ కు సంబంధించిన వివరాలు బి ఎల్ ఓ అధికారిని సంప్రదించి పూర్తి వివరాలను సమయానుకూలంగా అందించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుట్ట మీది నరేందర్, అందే లక్ష్మణరావు, షైక్ ఆరిఫ్, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరపడండి మిగిలింది రెండు రోజులే..

## ఓటును సురక్షితం చేసుకోండి

## కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ



నారాయణపేట ఆగస్టు 1: ఎన్నికల సంఘం ఇచ్చిన గడువు కేవలం రెండు రోజులే మిగిలాయని ఆలోగా ప్రతి ఒక్కరు ఎస్ ఐ ఆర్ లో పాల్గొని మీ ఓటును సురక్షితం చేసుకో వాలనీ కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకటనలో కోరారు.ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రతి ఒక్కరికి ఓటు తొలిగి పోకుండా అందర్నీ చైతన్య పరచాలని కోరారు. సర్ ప్రక్రియలో అందరూ భాగస్వాములై ప్రభుత్వా నికి బి ఎల్ ఓ లకు సహకరించాలని కోరారు. ఇందులో మీకు మా పార్టీ నాయకులు మిగతా రాజకీయ పార్టీ నాయకులు అందుబాటు లో ఉంటారని ఇది అందరి బాధ్యతగా గుర్తించాలని పిలుపు నిచ్చారు.

## పర్సపూర్ లో ఘనంగా టి ఆర్ ఎస్ జెండా పండుగ

పార్టీ బలోపేతానికి నాయకుల పిలుపు



నారాయణపేట ఆగస్టు 1:నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం, మద్దూర్ మండలం, పర్స పూర్ గ్రామంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యం లో శనివారం జెండా పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్, కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జి నీలి జనార్దన్, జిల్లా యువత అధ్యక్షులు మనోజ్ గౌడ్, మద్దూర్ మండల అధ్యక్షులు రవి కుమార్, మండల ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, బాలచందర్ గౌడ్, నరేష్ , సంజీవయ్య , మాధవ్, ప్రసాద్, పాకిరప్ప, మహిపాల్, లాలప్ప, నర్సాపూర్ గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఇతర జిల్లాల మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, జిల్లాలో పార్టీ అభివృద్ధికి ప్రతి నాయకుడు, కార్యకర్త అంకితభావంతో పనిచేయా లని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలపై నిరం తరం పోరాటం చేస్తూ వారి హక్కుల సాధన కోసం పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుం దని తెలిపారు. అలాగే కొడంగల్ నియోజకవర్గంలో పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయ డానికి అందరూ కలిసి పనిచేయాలని సూచించా రు.కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జి నీలి జనార్దన్ మాట్లాడుతూ నియోజకవ ర్గంలోని అన్ని గ్రామాల్లో పార్టీ జెండాలను ఎగురవేసి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్తా మని తెలిపారు. తెలంగాణ రక్షణ సేన పార్టీని బలోపే తం చేసి కవిత అక్కను తెలంగాణ ముఖ్యమంత్రిగా చూడడమే తమ లక్ష్యమని అన్నారు.జిల్లా యువత అధ్యక్షులు మనోజ్ గౌడ్ మాట్లాడుతూ, పార్టీ పంచ జన్యం కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని, పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమం పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసమేనని పేర్కొన్నారు.మద్దూర్ మండల అధ్య క్షులు రవి కుమార్ మాట్లా డుతూ మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని, ప్రతి గ్రామంలో పార్టీ కార్యక్రమాలను విస్త రిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉత్తమ ఎచ్ ఎం,ఉపాధ్యాయులు,లకు అంతర్జాతీయ విద్యా అధ్యయన పర్యటన దరఖాస్తులకు ఆహ్వానం

నారాయణపేట ఆగస్టు 1: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ వినూత్న బోధన, పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదలలో విశేష కృషి చేసిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు అంతర్జాతీయ విద్యా అధ్యయన పర్యటన లో పాల్గొనేందుకు దరఖాస్తు లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమా న్ని పాఠశాల విద్యాశాఖ, తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. జిల్లాకు వివిధ కేటగిరీలలో మొత్తం 5 మంది ఎంపిక చేయబడతారనీ తెలిపారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటైన ఎంపిక కమిటీ, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అభ్యర్థులను ఎంపిక చేస్తుందన్నారు.దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలలో పేర్కొన్న అర్హతలను తప్పనిసరిగా కలిగి ఉండాలనీ.ప్రభుత్వ / జిల్లా పరిషత్ / మండల పరిషత్ / తెలంగాణ గురుకుల / తెలంగాణ మోడల్ పాఠశాలలలో పనిచేస్తున్న రెగ్యులర్ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు మాత్రమే అర్హులు అని తెలిపారు.సంబంధిత కేడర్‌కు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన కనీస సేవా అర్హత కలిగి ఉండాల న్నారు.గతంలో అంతర్జా తీయ ఎక్స్‌పోజర్ విజిట్‌లో పాల్గొనని వారు ఉండాల న్నారు.సేవా రికార్డు సంతృప్తికరంగా ఉండాలనీ బోధనలో వినూత్న పద్ధతులు, విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదల, పాఠశాల అభివృద్ధి, సమాజ భాగస్వామ్యం, అకడమిక్ నాయకత్వం వంటి అంశాలలో విశేష కృషి చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందనీ తెలిపారు.కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వృత్తిపరమైన నిబద్ధత, సృజనాత్మకత, విద్యా రంగంలో చేసిన ప్రత్యేక కృషి తదితర అంశాలను కూడా ఎంపికలో పరిగణనలోకి తీసుకుంటారన్నారు.అర్హులైన అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తు నమూనాలో తమ సేవా వివరాలు, అర్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలు, సాధించిన విజయాలకు సంబంధించి న ఆధారాలను జతచేసి నేటి నుంచి 5 వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు జిల్లా విద్యాశాఖ కార్యాలయం నారాయణపే టలో సమర్పించాలనీ సూచించారు.దరఖాస్తుల పరిశీలన, ధ్రువపత్రాల నిర్ధారణ ఈ నెల 5 న జిల్లా స్థాయి ఎంపిక కమిటీ చేస్తుందని ఇంటర్వ్యూ 6న నిర్వహించి ఎంపికైన అభ్యర్థుల పేర్లు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయబడతాయనీ తెలిపారు.అభ్యర్థులు దరఖాస్తు సమర్పించే ముందు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ను పూర్తిగా పరిశీలించి, అవసరమైన అన్ని ధ్రువప త్రాలను జతపరచాలని జిల్లా విద్యాశాఖ అధికారి సూచించారు.

## ఆపదలో ఆపన్న హస్తం అందించిన మంత్రి దనసరి సీతక్క..

20 వేల ఆర్థిక సాయం హామీ -ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు చర్యలు -- -

నిత్యావసర సామాగ్రి -౧కార్పొరేషన్ ద్వారా రుణం అందేలా సహకారం



వాజేడు, లొకల్ గైడ్ తెలంగాణ :- ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా పూరిల్లు దగ్ధమై తీవ్రంగా నష్టపోయిన ఫోటోగ్రాఫర్ చెన్నం రాజును రాష్ట్ర మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారు పరామర్శించారు. అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి, ప్రమాదానికి సంబంధించిన వివరాలను చెన్నం రాజును అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అగ్నిప్రమాదం వల్ల ఇల్లు, ఇంట్లోని సామాగ్రి దగ్ధమై తీవ్రంగా నష్టపోయిన చెన్నం రాజుకు మంత్రి సీతక్క గారు ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ఆపద సమయంలో బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు.తక్షణ సహాయంగా రూ.20 వేల ఆర్థిక సాయం అందజేస్తామని మంత్రి సీతక్క గారు హామీ ఇచ్చారు. అదేవిధంగా బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి శాశ్వత నివాసం కల్పించే దిశగా ప్రభుత్వం నుంచి సహకారం అందేలా చూస్తామని పేర్కొన్నారు.అదనంగా, చెన్నం రాజుకు అవసరమైన నిత్యావసర సామాగ్రి కార్పొరేషన్ ద్వారా రుణం (లోన్) మంజూరయ్యేలా సంబంధిత అధికారులతో మాట్లాడి సహకారం అందిస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. అగ్నిప్రమాదం కారణంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబం తిరిగి సాధారణ జీవనం కొనసాగించేలా అవసరమైన సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ప్రభుత్వం అండగా ఉంటుంది: మంత్రి సీతక్కఅగ్నిప్రమాదం వంటి దురదృష్టకర ఘటనలతో నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి సీతక్క గారు తెలిపారు. బాధితులకు అవసరమైన ఆర్థిక, గృహ, నిత్యావసర సహాయాలు అందేలా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ప్రజలు ఇబ్బందుల్లో ఉన్న సమయంలో వారికి అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యత అని, బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత రైతు మహాసభలు జయప్రదం చేయండి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. నవంబర్ లో నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగు అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు.శనివారం నల్గొండ నియోజకవర్గస్థాయి విస్తృత సమావేశం ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు కార్మిక వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆరోపించారు. రైతాంగానికి మద్దతు ధర చట్టం చేయకుండా విద్యుత్ సంస్కరణల బిల్లు తెచ్చి మోటార్లకు మీటర్లు బిగిస్తామని చెప్పడం దురదృష్టకరమని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని ,అంబానీలకు అప్పచెప్పుతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. రైతు చేతిలో భూమి లేకుండా కార్పోరేట్ వ్యవసాయాన్ని తెచ్చి రైతులు కూలిగా మార్చే కుట్ర చేస్తుందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా రైతాంగం వ్యవసాయాన్ని రక్షించుకోవడానికి ఉద్యమాలకు సిద్ధమవుతున్నారని అన్నారు. ఉపాధి హామీ రక్షణ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో సేవ్ ఇండియా నినాదంతో ఆగస్టు 10న జైల్ బరో కార్యక్రమం అన్ని మండల పట్టణ కేంద్రాలలో నిర్వహించాలని పిలుపునిచ్చారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దున్నేవాడికి భూమి దక్కాలని సాగిన వీర తెలంగాణ సాయుధ పోరాట లో ప్రముఖ పాత్ర పోషించిన నల్లగొండ గడ్డ పై ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ మహాసభలు జరగడం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. మహాసభల నిర్వహణ, సెమినార్లు వేలాదిమందితో కవాతు, ట్రాక్టర్ ర్యాలీలు నిర్వహించి రైతు ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డిమాట్లాడుతూ విద్యా వైద్యం ప్రభుత్వ రంగంలో కొనసాగాలని ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి వరకు బస్తీ దవాఖానలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏరియా హాస్పిటల్స్ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యా ,వైద్య విధానంపై సర్వే నిర్వహించి అందులో జరుగుతున్న లోపాలను ప్రభుత్వం దృష్టికి తేవాలని పిలుపునిచ్చారు. స్థానిక సమస్యలపై సర్వేలు నిర్వహించి సమస్యలపై అధ్యయనం చేసి అధికారులకు వినతి పత్రాలు ఇవ్వాలని అన్నారు ఎస్ ఐ ఆర్ పై బిఎల్ఏలు అప్రమత్తంగా ఉండి అర్హులు ఓట్లు పోకుండా చూడాలని అన్నారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ లు ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ,జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి, కొండ అనురాధ ,నల్లగొండ తిప్పర్తి మండల కార్యదర్శి నలపరాజు సైదులు, మన్నెం బిక్షం,,సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి పట్టణ,మండల తుమ్మల పద్మ ,అవుట రవీందర్ , దండెంపల్లి సరోజ, బ్రహ్మానంద రెడ్డి, దొంగరి వెంకన్న, భీమగాని గణేష్ ,సుల్తానా, గుండాల నరేష్, గండమల్ల రాములు, కొండ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## తిప్పర్తి మండలంలోని హిందూ స్మశాన వాటిక సమస్యను పరిష్కరించాలి.

బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.తిప్పర్తి మండలంలోని హిందూ స్మశాన వాటికలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించి, డంపింగ్ యార్డ్‌ను మరో అనుకూల ప్రదేశానికి తరలించి, స్మశాన వాటికను యథావిధిగా నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూ స్మశాన వాటిక పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న డంపింగ్ యార్డ్‌ను వెంటనే తొలగించి, ప్రత్యామ్నాయ స్థలంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతాస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు వంగూరి రవి గారు, జిల్లా నాయకులు కొండూరు శ్రీనివాస్ వడ్డే శ్రీనివాసరెడ్డి మండల ప్రధాన కార్యదర్శులు నకరికంటి మహేష్ ధర్నేబోయిన గంగాధర్ ఉపాధ్యక్షులు నల్ల పోతు రమేష్ బీజేవైఎం మండల అధ్యక్షులు దేశోజు శివశంకర్ దుప్పలపల్లి గణేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ జీఓలను తక్షణమే రద్దు చేయాలి.

రాష్ట్ర రోడ్లు భవనారా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి

మాల మహానాడు ప్రతినిధి బృందం వినతి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.నల్గొండ జిల్లా కేంద్రంలో పర్యటించిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఇటీవల అమల్లోకి తెచ్చిన ఎస్సీ వర్గీకరణ చట్టం , దానికి అనుబంధంగా జారీ చేసిన జీఓల వల్ల మాల సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని పేర్కొంటూ, వాటిని తక్షణమే రద్దు చేయాలని కోరుతూ మాల మహానాడు ప్రతినిధి బృందం శనివారం నల్గొండలో రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి మాట్లాడుతూ రాష్ట్రంలో అమల్లో ఉన్న షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ చట్టం--2025 ప్రభుత్వం జారీ చేసిన జి ఓ ఎం ఎస్ నెంబర్ నోఇం 9, 10, 99 వల్ల మాల మరియు దాని 25 ఉపకులాలకు తీవ్ర నష్టం జరుగుతోందని తెలిపారు. సమాన సామాజిక న్యాయం పేరుతో అమలు చేస్తున్న ఈ విధానం ఆచరణలో మాల యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రారంభ రోస్టర్ పాయింట్లలో మాలలకు అవకాశం లేకపోవడం అన్యాయం100 పాయింట్ల రోస్టర్ విధానంలో త్వరగా ఉద్యోగ అవకాశాలు వచ్చే ప్రారంభ రోస్టర్ పాయింట్లలో మాల సామాజిక వర్గానికి ఎక్కడా ప్రాతినిధ్యం కల్పించలేదని తెలిపారు. ముఖ్యంగా గ్రూప్–కు మొదటి రోస్టర్ పాయింట్‌ను 22వ స్థానంలో కేటాయించడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. అనంతరం 41, 62, 77, 91 పాయింట్లలో మాత్రమే అవకాశం కల్పించడం వల్ల చిన్న సంఖ్యలో వెలువడే నోటిఫికేషన్లలో మాల అభ్యర్థులకు ఒక్క పోస్టు కూడా దక్కే పరిస్థితి లేకుండా పోయిందని వివరించారు .చిన్న నోటిఫికేషన్లలో మాల యువతకు అవకాశం లేకుండా పోతోందిపోలీస్ శాఖ నియామకాలు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ మరియు వివిధ ప్రభుత్వ శాఖల్లో 5 నుంచి 15 పోస్టుల మధ్య వెలువడే నోటిఫికేషన్లలో మాల అభ్యర్థులకు అవకాశం లేకుండా పోతోందని తెలిపారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15(4), 16(4)లలో పేర్కొన్న సమాన అవకాశాల స్ఫూర్తికి విరుద్ధమని, ఆచరణలో "రివర్స్ డిస్క్రిమినేషన్"కు దారితీస్తోందని పేర్కొన్నారు. మాల మహానాడు ప్రధాన డిమాండ్లుశాస్త్రీయ ఆధారాలు లేకుండా తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ జీఓలను తక్షణమే రద్దు చేయాలి.రోస్టర్ పాయింట్లను పునఃపరిశీలించి, 1 నుంచి 16 పాయింట్లలోపే మాల సామాజిక వర్గానికి (గ్రూప్--×××) కనీసం రెండు రోస్టర్ పాయింట్లు కేటాయించాలి. రోస్టర్ పునర్వ్యవస్థీకరణ పూర్తయ్యే వరకు రాష్ట్రంలోని అన్ని ఉద్యోగ నోటిఫికేషన్లను తాత్కాలికంగా నిలిపివేయాలి. ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మాలలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాల మహానాడు ప్రతినిధులు కోరారు.వినతిపత్రంలోని అంశాలను పరిశీలించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతపల్లి లింగమయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎన్నమల్ల అనిల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతపల్లి బాలకృష్ణ, రాష్ట్ర కమిటీ మెంబర్ చిలుకూరి అభినవ్, విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిచింతపల్లి వెంకన్న , అనుముల పూరి సుధాకర్.రావిరాల వరప్రసాద్ ,బోగరి రవీందర్ ,ఏర్రమళ్ళ ప్రభాకర్ ,మాల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జూరాల 29 గేట్లు ఎత్తివేత

### జోగులాంబ గద్వాల: ప్రియదర్శిని జూరాల 29 గేట్లు ఎత్తివేత



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ఆగస్టు 01 జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని ప్రియదర్శిని జూరాల (పీజేపీ) ప్రాజెక్టుకు శనివారం ఉదయం 6 గంటల నాటికి 1,52,400 క్యూసెక్కుల వరద ప్రవాహం నమోదైంది. వరద ఉధృతి నేపథ్యంలో ప్రాజెక్టు 29 గేట్లను ఎత్తి, స్పిల్‌వే ద్వారా 1,05,000 క్యూసెక్కులతో పాటు పవర్‌హౌస్, కాలువల ద్వారా మొత్తం 1,45,884 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం డ్యామ్‌లో 8.631 టీఎంసీల నీటి నిల్వ ఉంది. కృష్ణానది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. 6 గంటల నాటికి 1,52,400 క్యూసెక్కుల వరద ప్రవాహం నమోదైంది. వరద ఉధృతి నేపథ్యంలో ప్రాజెక్టు 29 గేట్లను ఎత్తి, స్పిల్‌వే ద్వారా 1,05,000 క్యూసెక్కులతో పాటు పవర్‌హౌస్, కాలువల ద్వారా మొత్తం 1,45,884 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం డ్యామ్‌లో 8.631 టీఎంసీల నీటి నిల్వ ఉంది. కృష్ణానది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేయాలి: జిల్లా కలెక్టర్ కే. హైమావతి

కేంద్ర,--రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రగతిపై జిల్లా అధికారులతో సమీక్ష





సిద్దిపేట, ఆగస్టు 1(లోకల్ గైడ్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు సమర్థవంతంగా చేరేలా అధికారులు పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారులను ఆదేశించారు.శనివారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, పేద ప్రజల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. విద్య, వైద్యం, రైతు సంక్షేమం, ఉద్యానవనం, పశుసంవర్ధకం, మత్స్య సంపద, గ్రామీణాభివృద్ధి, పునరుత్పాదక ఇంధనం, మౌలిక వసతులు, భూగర్భ జలాల పెంపు, గృహ నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణం, మహిళా సాధికారత, మానవ వనరుల అభివృద్ధి వంటి రంగాల్లో అమలవుతున్న పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియకు ఆగస్టు 10 వ తేదీ వరకు గడువు పొడిగింపు.

అదనపు

సమయాన్ని నాణ్యత పెంపునకు

వినియోగించాలి - భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్.

ఎస్ఐఆర్ అమలుపై రంగారెడ్డి జిల్లా అధికారులతో

జిల్లా కలెక్టరేట్‌లో సమావేశం, అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన.




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): భారత ఎన్నికల సంఘం ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (సర్ ) కార్యక్రమానికి ఆగస్టు 10 వ తేదీ వరకు గడువు పొడిగించిన నేపథ్యంలో, లభించిన అదనపు సమయాన్ని పూర్తిగా నాణ్యత పెంపునకు వినియోగించాలని భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్ అధికారులను ఆదేశించారు.శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం అమలుపై సమీక్షా సమావేశానికి హాజరైన భారత ఎన్నికల సంఘం కార్యదర్శికి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు కె. కిరణ్మయి, చంద్రారెడ్డి ఘన స్వాగతం పలికారు.సమీక్షా సమావేశంలో భారత ఎన్నికల సంఘం కార్యదర్శి మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లా అధికారులు, ఎన్నికల సిబ్బంది చేసిన కృషిని అభినందించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఓటరు అవగాహన కార్యక్రమాలు, ఫారం ఫిల్లింగ్ మేళాలు ప్రజల్లో ఎన్నికల ప్రక్రియపై విశ్వాసాన్ని పెంచాయని ప్రశంసించారు. ప్రారంభంలో రాష్ట్ర సగటుతో పోలిస్తే డిజిటైజేషన్ వేగం తక్కువగా ఉండటంతో పురోగతిని సమీక్షించేందుకు జిల్లాకు వచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల సంఘం అదనంగా ఏడు రోజుల గడువు కల్పించిన నేపథ్యంలో, ఇప్పటికే డిజిటైజ్ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు, ఫోటోలు, పత్రాల అప్‌లోడ్ తదితర అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా నిర్ధారించాలని సూచించారు. ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నాణ్యతను ధృవీకరించాలని ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని, ప్రతి పోలింగ్ కేంద్రాన్ని అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భవనాలు అందుబాటులో ఉన్న చోట వాటినే పోలింగ్ కేంద్రాలుగా వినియోగించాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రైవేట్ భవనాలను ఉపయోగించాలని స్పష్టం చేశారు. మరణించిన, చిరునామా మార్చుకున్న లేదా గుర్తించలేని ఓటర్ల వివరాలను మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి కుటుంబ సభ్యులు, స్థానిక సమాచారం ఆధారంగా పూర్తిస్థాయిలో ధృవీకరించాలని సూచించారు. తద్వారా భవిష్యత్తులో వచ్చే అభ్యంతరాలు, నోటీసుల సంఖ్య తగ్గుతుందని పేర్కొన్నారు. అవసరమైతే అదనపు సహాయ ఎన్నికల నమోదు అధికారులను నియమించి పనిభారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఓటర్ల జాబితాలో పేర్లు గుర్తించలేకపోతున్నామని, బీఎల్‌వోలు అందుబాటులో లేరనే ఫిర్యాదులు ఎన్నికల సంఘానికి వస్తున్నాయని పేర్కొంటూ, అలాంటి సందర్భాల్లో బీఎల్‌వోలు ప్రజలకు పూర్తి సహకారం అందిస్తూ అవసరమైన దరఖాస్తులు స్వీకరించి ఎన్నికల ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కల్పించాలని ఆదేశించారు.రంగారెడ్డి జిల్లాలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేస్తున్న తీరు సంతృప్తికరంగా ఉందని, ఇదే ఉత్సాహంతో మిగిలిన ప్రక్రియను నాణ్యతతో పూర్తి చేసి ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భారత ఎన్నికల సంఘం కార్యదర్శి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 3,501 పోలింగ్ కేంద్రాలు, 36,99,743 మంది ఓటర్లు ఉన్నారని, ఒక్కో పోలింగ్ కేంద్రానికి సగటున 1,056 మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు. శేరిలింగంపల్లి, ఎల్.బీ.నగర్, రాజేంద్రనగర్, మహేశ్వరం వంటి పట్టణ నియోజకవర్గాల్లో ఓటర్ల సంఖ్య అధికంగా ఉండటంతో మ్యాపింగ్ ప్రక్రియ సవాలుగా మారిందన్నారు. కొన్ని గ్రామాలు, పోలింగ్ కేంద్రాలు రెండు జిల్లాల పరిధిలో ఉండటంతో ప్రత్యేక సమన్వయంతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 63.53 శాతం మ్యాపింగ్ పూర్తయ్యిందని, మిగిలిన ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని, గ్రామీణ నియోజకవర్గాల్లో మంచి పురోగతి నమోదవుతుండగా, పట్టణ ప్రాంతాల్లో పెండింగ్ మ్యాపింగ్, అనామలీస్, డూప్లికేట్, నో మ్యాపింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వివరించారు. ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్ ప్రకారం ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణకు ఆగస్టు 10 వరకు గడువు పొడిగించడం జిల్లాకు ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. ఈ అదనపు సమయాన్ని పూర్తిగా వినియోగించుకొని ప్రతి కేసును క్షుణ్ణంగా పరిశీలిస్తామని తెలిపారు. బీఎల్‌వోలు, బీఎల్‌ఏలతో కలిసి పెండింగ్ కేసులను సంయుక్తంగా ధృవీకరించి, అవసరమైన చోట ఓటర్లను నేరుగా సంప్రదించి వివరాలు సేకరిస్తామని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలతో ఇప్పటికే విస్తృత సమావేశాలు నిర్వహించి అపోహలను తొలగించామని, మరోసారి ఈఆర్‌వో స్థాయిలో సమావేశాలు నిర్వహించి మిగిలిన ప్రక్రియను వేగవంతం చేస్తామని తెలిపారు. గేటెడ్ కమ్యూనిటీలకు దూరంగా ఉన్న పోలింగ్ కేంద్రాలను సాధ్యమైనంత వరకు అదే కమ్యూనిటీల్లో ఏర్పాటు చేసే ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని, ఓటర్లకు మరింత సౌకర్యవంతమైన పోలింగ్ కేంద్రాల ఏర్పాటే లక్ష్యమని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రారంభం నుంచి జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక శిబిరాలు, ఫారం ఫిల్లింగ్ మేళాలు నిర్వహించడం వల్ల ప్రజల నుంచి మంచి స్పందన లభించిందన్నారు. ప్రతి అర్హుడైన ఓటరు వివరాలు ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఖచ్చితంగా నమోదయ్యేలా అత్యున్నత నాణ్యతతో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.సమీక్ష అనంతరం భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్, అదనపు కలెక్టర్ కె. కిరణ్మయితో కలిసి కొంగర, బొంగులూరు, ఎల్‌బీ నగర్ ప్రాంతాల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. బీఎల్‌వోలతో మాట్లాడి ప్రక్రియ నిర్వహణ, ఎదురవుతున్న సమస్యలు, ప్రజల స్పందన తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కె. కిరణ్మయి, చంద్రారెడ్డి, జోనల్ కమిషనర్లు, ఈఆర్‌వోలు, జిల్లా అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అభివృద్ధి మాటల్లోనేనా? అశ్వారావుపేట డిగ్రీ కళాశాల దుస్థితికి బాధ్యులెవరు?

ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకోవడానికే సరిపోయిందా?

నూతన తరానికి విద్యాబుద్ధులు నేర్పే విద్యాలయం వైపు చూసే దిక్కేది!

తక్షణమే

పరిష్కారించాలంటున్న విద్యార్థులు




లోకల్ గైడ్ : అశ్వారావుపేట పట్టణంలో ఎంతో అర్భాటంగా ప్రారంభించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నేడు ప్రభుత్వాల నిర్లక్ష్యానికి, అధికారుల నిద్రాణస్థితికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. ఏళ్లు గడుస్తున్నా కళాశాలకు కనీస నిధులు విదిల్చకపోవడం, ఒక రూపాయి కూడా కేటాయించకపోవడం చూస్తుంటే ఇది విద్యార్థుల భవిష్యత్తుపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధా? అని స్థానికులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.బందెల దొడ్డిలా కళాశాల - ఇదా విద్యా వ్యవస్థకు మీరిచ్చే గౌరవంకళాశాల ప్రారంభమైన మొదటి రోజే విద్యాబుద్ధులు నేర్చుకోవడానికి వచ్చిన విద్యార్థులకు తీవ్ర నిరాశే ఎదురైంది. అడుగుపెడితే చెత్తాచెదారంతో ఒక బందెల దొడ్డిని తలపించేలా ఉన్న గదులను చూసి విద్యార్థులు దిగ్భ్రాంతి చెందారు.బోర్డు లేదు... భవనం లేదుబయటకు కళాశాల అని చెప్పుకోవడానికి కనీసం ఒక పేరు బోర్డు కూడా లేకపోవడం శోచనీయం. సొంత భవనం లేక ప్రభుత్వ జూనియర్ కళాశాల పై అంతస్తులో అరకొర గదుల్లో తరగతులు నిర్వహిస్తున్నారు.శుభ్రం చేసేవారే లేరుఅడ్మిషన్లు పూర్తయి తరగతులు ప్రారంభమైనా, గదులను శుభ్రపరిచే కనీస పారిశుధ్య సిబ్బంది కూడా లేకపోవడం ఇక్కడి దయనీయ పరిస్థితికి అద్దం పడుతోంది.పడిపోతున్న అడ్మిషన్లుమౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు చేరేందుకు ఆసక్తి చూపడం లేదు. గతేడాది 20 మంది, ఈ ఏడాది 35 మందితో మొత్తం 55 మంది విద్యార్థులు, 7 గురు గెస్ట్ ఫ్యాకల్టీతో మాత్రమే ఈ కళాశాల నామమాత్రంగా నడుస్తోంది.కాకతీయ యూనివర్సిటీ నిద్రపోతోందా? అధికారులు ఏం చేస్తున్నారు కళాశాల మంజూరై మూడేళ్లు అవుతున్నా కాకతీయ యూనివర్సిటీ యాజమాన్యం గాఢ నిద్రలో మునిగిపోయిందా? అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.?ఇన్‌ఛార్జిపాలనతో మభ్యపెడుతున్నారాసత్తుపల్లి జేవియర్ డిగ్రీ కళాశాల రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా ఉన్న గోపి ను ఇక్కడ ఇన్‌ఛార్జిగా నియమించారు. రెండు చోట్లా బాధ్యతలు నిర్వర్తించలేక, ఇక్కడ పూర్తిస్థాయి దృష్టి పెట్టలేక కళాశాల వెనుకబడిపోతోంది. పూర్తిస్థాయి ప్రిన్సిపాల్‌ను నియమించడంలో యూనివర్సిటీ, విద్యాశాఖ అధికారులు చూపుతున్న అలసత్వం స్పష్టంగా కనిపిస్తోందని ప్రజలు విమర్శిస్తున్నారు.?ఎమ్మెల్యే హామీలు నీటి మూటలేనా??స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కళాశాలకు అద్దె భవనాన్ని ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారని చెప్తున్నారు. కానీ ఆ హామీలు ఎప్పుడు కార్యరూపం దాలుస్తాయి? ప్రజా ప్రభుత్వం' అని ప్రచారాలు చేసుకోవడమే తప్ప, గిరిజన, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత చదువులు అందించాలనే తపన స్థానిక ప్రజాప్రతినిధుల్లో గానీ, ప్రభుత్వంలో గానీ ఏకోశానా కనిపించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇన్ఛార్జి ప్రిన్సిపాల్ వివరణ ఈ విషయమై కళాశాల ఇన్ఛార్జి ప్రిన్సిపాల్ గోపి ను వివరణ కోరగా సోమవారం నుండి పారిశుధ్య పనులు చేపడతామని, ఇప్పటికీ గెస్ట్ లెక్చర్లను నియమించామని, త్వరలోనే స్థానిక ఎమ్మెల్యే అద్దె భవనాన్ని ఏర్పాటు చేయిస్తామని చెప్పారని, పట్టణ ప్రజలందరి సహాయ సహకారాలు అందించాలని, ప్రిన్సిపాల్ కోరారు.?తక్షణమే చర్యలు తీసుకోకపోతే పోరాటం తప్పదు!?అశ్వారావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు తక్షణమే సొంత భవనం, అవసరమైన నిధులు మంజూరు చేయాలని, పూర్తిస్థాయి సిబ్బందిని, పారిశుధ్య కార్మికులను నియమించి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించాలని, కాకతీయ యూనివర్సిటీ అధికారులు, ప్రభుత్వం ఇకనైనా నిద్రమత్తు వదిలి స్పందించకపోతే అశ్వారావుపేట విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరిస్తున్నారు.

## గాయత్రి కళాశాలలో ఘనంగా ఆషాడమాసం గోరింటాకు సంబరాలు




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి: ఆగస్టు 1( లోకల్ గైడ్):చౌటుప్పల పట్టణ కేంద్రంలోని గాయత్రి కళాశాలలో శనివారం విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు చేతులకు గోరింటాకు అలంకరించుకొని సాంస్కృతి సంప్రదాయాలు, నృత్యాలతో ఆషాడ మాస గోరింటాకు సంబరాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ బండారు మయూర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ గోరింటాకు మన తెలుగు సంస్కృతికి ప్రతీక ఆనందం, శుభం, సాంప్రదాయాలకు చిహ్నమని అన్నారు. ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం వెనుక శాస్త్రీయ దృక్పథం ఉందని చర్మ వ్యాధులకు గోరింటాకు చెక్ పెడుతుందని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత ఐక్యత సాంస్కృతిక విలువలను పెంపొందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మారగోని దయాకర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, ఆగస్టు 1(లోకల్ గైడ్): గౌరవెల్లి ప్రాజెక్టుతో పాటు పాలమూరు--రంగారెడ్డి, సీతమ్మ సాగర్ ప్రాజెక్టులకు గతంలో మంజూరైన పర్యావరణ అనుమతులను కొనసాగిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన సంప్రదింపులు, సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి సహా న్యాయ నిపుణులతో సుప్రీంకోర్టులో ప్రభుత్వం సమర్థవంతంగా పోరాడిన ఫలితంగానే ఈ అనుకూల తీర్పు వచ్చిందని పేర్కొన్నారు.గౌరవెల్లి,పాలమూరు--రంగారెడ్డి, సీతమ్మ సాగర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు ఈ తీర్పు కొత్త ఊపునిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే లక్షల ఎకరాలకు సాగునీరు అందడమే కాకుండా తాగునీటి అవసరాలు కూడా తీరుతాయని, రైతులు మరియు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఇవి ఎంతో దోహదపడతాయని మంత్రి వివరించారు.తెలంగాణ హక్కులను పరిరక్షించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూపిన చొరవ, రాష్ట్ర ప్రభుత్వం సాగించిన న్యాయపోరాటం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: అలకమల్ల రాంరెడ్డి

జనరల్ న్యూస్

ఆదివారం - 02- ఆగష్టు - 2026

## వరదలు తగ్గే వరకు
## పునరావాస కేంద్రాల్లోనే ఉండాలి : సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట



దుమ్ముగూడెం : లోకల్ గైడ్ న్యూస్ :గోదావరి వరదల కారణంగా ముంపుకు గురైన గ్రామాల ప్రజలు పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి చేరుకునే వరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట సూచించారు. పునరావాస కేంద్రాల్లో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత, వైద్య సేవలు, సురక్షిత తాగునీరు వంటి మౌలిక సదుపాయాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. శనివారం దుమ్ముగూడెం మండలం గంగోలు గ్రామంలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీతో పాటు ప్రగళ్లపల్లె రైతు వేదికలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన సబ్ కలెక్టర్, బాధితులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని సూచించారు. ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని, సురక్షిత తాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న వరద బాధితులతో మాట్లాడిన మృణాల్ శ్రేష్ట, వరదలు పూర్తిగా తగ్గే వరకు కేంద్రాలను వీడి ఇళ్లకు వెళ్లవద్దని సూచించారు. భోజనం, ఆరోగ్యం లేదా పారిశుధ్యానికి సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, గర్భిణీల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, గర్భిణీలను అవసరమైతే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రసవం పూర్తయ్యే వరకు తగిన వైద్య సంరక్షణ అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో దుమ్ముగూడెం తహసీల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో వివేక్ రామ్, ఎంపీఓ వీరారెడ్డి, ఆర్ఐ వెంకటేశ్వర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## భద్రాచలం వద్ద గోదావరికి
## మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది

56 అడుగులకు చేరిన నీటిమట్టం.. క్షేత్రస్థాయిలో వరద పరిస్థితులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాచలం : లోకల్ గైడ్ న్యూస్ ( భద్రాద్రి జిల్లా బ్యూరో) :భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. శనివారం ఉదయం 10 గంటలకు గోదావరి నీటిమట్టం 56 అడుగులకు చేరుకోగా, ప్రస్తుతం 15,90,778 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అంకిత్ భద్రాచలం గోదావరి స్నాన ఘాట్లు, కరకట్ట ప్రాంతం, భద్రాచలం--కూనవరం ప్రధాన రహదారి వెంట వరద పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రవాహం, ప్రభావిత గ్రామాల పరిస్థితి, సహాయక చర్యల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను టామ్‌టామ్, మైకింగ్ ద్వారా నిరంతరం అప్రమత్తం చేయాలని, ప్రమాద ముప్పు ఉన్న గ్రామాల ప్రజలను ఆలస్యం చేయకుండా సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, నాణ్యమైన భోజనం, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భద్రాచలం--కూనవరం ప్రధాన రహదారిపై వరద నీరు చేరిన ప్రాంతాల్లో వెంటనే బ్యారికేడ్లు ఏర్పాటు చేసి, ప్రజలు వాటిని దాటి వెళ్లకుండా పోలీసు శాఖ కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు గోదావరిలో స్నానాలు చేయడం, ఈత కొట్టడం, వరద నీటిలోకి వెళ్లడం, ప్రమాదకర ప్రాంతాల్లో సెల్ఫీలు దిగడం, వంతెనలు, కరకట్టలు, వరద ప్రవాహ ప్రాంతాలకు వెళ్లడం, చేపల వేట లేదా పడవ ప్రయాణాలకు ప్రయత్నించడం పూర్తిగా మానుకోవాలని హెచ్చరించారు. వదంతులను నమ్మకుండా అధికారిక సమాచారాన్నే విశ్వసించాలని, అత్యవసర పరిస్థితుల్లో జిల్లా 24ఐ7 ఫ్లడ్ కంట్రోల్ రూమ్ 08744-241950 లేదా వాట్సాప్ నంబర్ 9392919743ను సంప్రదించాలని సూచించారు. విద్యుత్ తీగలు నీటిలో పడిన ప్రాంతాలకు వెళ్లరాదని, చిన్నారులను వరద నీటి సమీపానికి అనుమతించవద్దని, పశువులను కూడా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ సహాయక చర్యలను విస్తృత స్థాయిలో కొనసాగిస్తున్నామని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. అధికారులు సూచించిన జాగ్రత్తలను పాటిస్తే అవాంఛనీయ ఘటనలను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు.

## ఆత్మీయ మిత్రుడికి సత్కారం
## నాట్కో కంపెనీ ఎంప్లాయ్ బండారు లక్ష్మీనారాయణ రిటైర్మెంట్

పూలమాల శాలువాతో సత్కరించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్



కొత్తూర్ ఆగస్టు 01 (లోకల్ గ్రైడ్) కొత్తూరు నాట్కో కంపెనీలో ఎంప్లాయ్ గా 35 సంవత్సరాలు సేవానందించి నేడు పదవి విరమణ పొందిన బండారు లక్ష్మీనారాయణ ను ఆత్మీయ మిత్రుడు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ వారి నివాసంలో పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నట్కో కంపెనీలో 35 సంవత్సరాలుగా సేవలందించి



కొత్తూరు మున్సిపాలిటీ,రంగాపూర్ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న వ్యక్తి లక్ష్మీనారాయణ అని కొనియాడారు. సేవాభావం, నిజాయితీ, ప్రజల పట్ల అంకితభావంతో పనిచేసి ప్రతి ఒక్కరి అభినందనలు అందుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, నాయకులు రవి నాయక్, మేకల రాఘవేందర్ యాదవ్, డ్రైవర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో జరగబోయే అసమానతలు లేని సమాజం కోసం వివక్షత లేని సమాజం కోసం జరిగే పోరాటంలో 50 జాతిని మొత్తం ఏకం చేయడం నూతన కమిటీల బాధ్యత.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మేడి శంకర్ మాదిగ.

ఎమ్మార్పీఎస్ చిట్యాల మండలం నూతన కమిటీ ఎన్నిక.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.చిట్యాల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మేడి శంకర్ మాదిగ విచ్చేసి మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు భవిష్యత్తులో జరగబోయే అసమానతలు లేని సమాజం కోసం మరియు వివక్షత లేని సమాజం కోసం జరిగే పోరాటంలో యావత్ జాతిని మొత్తం ఏకం చేయడం కోసం నూతన కమిటీల బాధ్యత ఉంది అని అన్నారు. అందులో భాగంగా నే గౌరవ మందకృష్ణ మాదిగ గారు మొత్తం కమిటీలను రద్దు చేయడం జరిగింది కావున అందులో భాగంగానే ఈరోజు చిట్యాల మండల కేంద్రంలో నూతన ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఎంపిక చేసుకోవడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు ఎరసాని గోపాల్ మాదిగ ఎం ఎస్ పి మండల అధ్యక్షులు నోముల పురుషోత్తం మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు మేడి కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు

జోగు సురేష్ మాదిగ,నల్లబెల్లి రమేష్ మాదిగ,జోగు లింగస్వామి మాదిగ, సుక్క నరసింహ మాదిగ ,పెరిక లింగస్వామి మాదిగ, బోయ దేవి వరప్రసాద్ మాదిగ ,అనంతరం ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీని ఎంపిక చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుపోలిమేరదశరథమాదిగ,అధికారప్రతినిధి ఎరసాని లింగస్వామి మాదిగ ,ప్రధానకార్యదర్శి జోగు ప్రవీణ్ మాదిగ, ఉపాధ్యక్షులుగా ఉప్పిల రవి మాదిగ ,జోగు నగేష్ మాదిగ, కార్యదర్శిలుగా మా శీకాల శ్రీను మాదిగఅంబాల నవీన్ మాదిగ, సహాయకార్యదర్శిమేడి లింగస్వామి మాదిగ లనుఎనుకోవడం జరిగింది

## ఉపాధ్యాయుల సంక్షేమమే పిఆర్టియు లక్ష్యం

పి అర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి పి వెంకట్ రెడ్డి



నారాయణపేట ఆగస్టు 1:ఉపాధ్యాయుల సంక్షేమనే పి ఆర్ టి యు లక్ష్యం అని ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం మాగనూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాడ్వాట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాగనూర్ ఎంపీయుపిఎస్ కొత్తపల్లి ఎంపీపీ ఎస్ వాడ్వాట్ మాగనూర్ తదితర పాఠశాలలో పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పి ఆర్ టి యు టి ఎస్ నిరంతరము ఉపాధ్యాయు ల సంక్షేమము, శ్రేయస్సు కోసము పనిచేస్తుందని అన్నారు. ప్రస్తుతము రాష్ట్ర ప్రభుత్వము పదోన్నతులు బదిలీలు రెండు సంవత్స రాలు చేయడం జరిగిందని అందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఇన్ సర్వీస్ టీచర్ల కోసం ప్రత్యేకంగా టెట్ నిర్వహిం చడం జరుగుతుందని టెట్ ఫలితాలు అనంతరము పదోన్నతులు బదిలీలు చేపట్టాలని కోరారు. హెల్త్ కార్డులు త్వరగా పకడ్బం దీగా అమలయ్యేలా చూడటం జరుగుతుందని ఎవరు ఎలాంటి ఆందోళ నలకు గురికా వద్దని సూచించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వము ఈ నెల 31వ తేదీ లోగా పి ఆర్సీ డిఏలు ప్రకటించకపోతే సిపిఎస్ మీద నిర్ణయం తీసుకోకపోతే పెద్ద మొత్తంలో ఉద్యమ బాటకు సిద్ధపడి ఇప్పటికే రాష్ట్ర సంఘం ధర్నా నోటీసును ఇవ్వడం జరిగిందని అన్నారు. ఉపాధ్యాయులు పనిచేసే సంఘాలను గుర్తించాలని సూచించారు. వీరి మాటలకు ఆకర్షణ చెంది యుటిఎఫ్ మండల అధ్యక్షులు రాఘవేంద్ర చారి పి అర్ టి యు సంఘంలో చేరారు. రాఘవేంద్ర చారి కి జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి వారి చేతుల మీదుగా సభ్యత్వం అందజే సి సంఘంలోకి ఆహ్వానము పలుకుతూ పి అర్ టి యు కుటుంబంలో అందరం కలిసి మెలిసి ఉపాధ్యా యుల సంక్షేమం కోసం అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎం నరసింహారెడ్డి కోట్ల శ్రీనివాసులు మండల శాఖ అధ్యక్షులు బలరాం ప్రధాన కార్యదర్శి ఈ తిమ్మన్న గౌరవ అధ్యక్షులు శ్రీనివాసు లు జిల్లా మహిళా అసోసి యేట్ అధ్యక్షురాలు సంధ్య జిల్లా ఉపాధ్యక్షురాలు హిందువు రాణి జిల్లా ఆర్గనై జింగ్ కార్యదర్శి ప్రశాంత్ కుమార్ సీనియర్ సభ్యులు పురుషోత్తం ప్రాణే చారి శ్రీనివాసులు రాజిరెడ్డి శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి చేసుకున్న పేద ఆడ బిడ్డ కు ప్రభుత్వం అండ




నారాయణపేట అగస్టు 1 :పెళ్లి చేసుకున్న ప్రతి ఆడబిడ్డ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. శనివారంకృష్ణ మండల కేంద్రం రైతు వేదిక వద్ద కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, 18 చెక్కులను లబ్ధిదారులకు అందజేశా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రిష్ణ మండలానికి ఇప్పటి వరకు సుమారు మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందజేశరని అన్నారు. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండని ఏ అమ్మాయికైనా 21 సంవత్సరాలు నిండని ఏ అబ్బాయి కైన వివాహం చేయరాదని అది చట్టరీత్యా నేరమని అన్నారు. కొత్తగా పెళ్లిళ్లు చేసుకున్న ప్రతి ఒక్క అర్హులు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లకు అప్లికేషన్ పెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు , పోలీస్ సిబ్బందిలు, లబ్ధిదారులు, మండల అధ్యక్షులు గౌడ ,, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ , కాంగ్రెస్ నాయకులు పల్లె సురేష్, సంతోష్ పాటిల్ , విజప్ప గౌడ , విజయ్ గౌడ్, ఎస్ లింగప్ప, నారాయణ, లక్ష్మి నారాయణ,సిద్రం, తదితరులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ 6వ తరగతి ప్రవేశాల గడువు పొడిగింపు

**నారాయణపేట ఆగస్టు 1:జవహర్ నవోదయ విద్యా లయాల్లో 2027--28 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తు గడువును ఆగస్టు 7 వరకు పొడిగించా రనీ జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 7 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువు తేదీలోగా దరఖాస్తులు సమర్పించా లని సూచించారు. ప్రవేశాలకు సంప్రదించవచ్చని తెలిపారు.**

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా ప్రారంభం
## జిల్లా కలెక్టర్ కే. హైమావతి చేత పోస్టర్ ఆవిష్కరణ

పుట్టిన గంటలోపు తల్లిపాలు ప్రారంభించి.. తొలి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలే ఇవ్వాలి: కలెక్టర్




సిద్దిపేట,ఆగస్టు 1(లోకల్ గైడ్): ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు--2026 సందర్భంగా శనివారం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ శ్రీమతి కే. హైమావతి ఐఏఎస్ అధికారిక ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఏడాది బ్రెస్ట్ ఫీడింగ్ ఫర్ ఏ సస్టేనేబుల్ స్టార్ట్ ఇన్ లైఫ్:స్ట్రింగ్దేన్ వాట్ వర్క్స్" అనే అంశంతో నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాల ఉద్దేశం ప్రతి శిశువుకు ఆరోగ్యకరమైన జీవితానికి బలమైన పునాది వేయడమేనని అన్నారు. పుట్టిన గంటలోపు తల్లిపాలను ప్రారంభించడం, తొలి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలే ఇవ్వడం, అనంతరం వయస్సుకు తగిన అనుబంధ పోషకాహారంతో పాటు రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించడం శిశువుల ఆరోగ్యానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో తల్లిపాలపై అవగాహన పెంపొందించి, బాలింతలకు అన్ని విధాలా సహకారం అందించాలని పిలుపునిచ్చారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుంచి 7 వరకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, గ్రామ ఆరోగ్య--పోషణ దినోత్సవాలు (ఎనూచీణ), గర్భిణీలు, బాలింతలు, కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్, కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమాలు, ఆసుపత్రుల్లో తల్లిపాల ప్రోత్సాహ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి శారద, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, పోషణ అభియాన్ సిబ్బంది, మహిళా--శిశు సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న
## ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

చికోడులో ఘనంగా మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు



దుబ్బాక, ఆగస్టు 1(లోకల్ గైడ్): దుబ్బాక నియోజకవర్గంలోని చికోడు గ్రామంలో శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పిస్తూ, డప్పు చప్పుళ్లు, జానపద పాటల మధ్య ఆలయానికి తరలివచ్చారు. గ్రామ పెద్దలు, యువకులు చైర్మన్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఆషాఢ మాసంలో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం వల్ల గ్రామాల్లో సుభిక్షం, ఆరోగ్యం, సుఖశాంతులు నెలకొంటాయని భక్తుల విశ్వాసమని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి చేరేలా కమిషన్ కృషి చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని, ఎవరికీ అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ మహిళలు, యువకులు, విద్యార్థులతో ముచ్చటించిన ఆయన విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పిస్తూ, "చదువే నిజమైన ఆయుధం. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలి" అని ఆకాంక్షించారు. ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసిన పోలీసు, రెవెన్యూ, పంచాయతీ శాఖ అధికారులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి, మాజీ సర్పంచ్ తౌడ శ్రీనివాస్, దుబ్బాక మున్సిపల్ కౌన్సిలర్ మూర్తి శ్రీనివాస్, ఘాంపల్లి సర్పంచ్ జన్నారెడ్డి తదితరులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## చిన్నకోడూర్ ఎస్సీ కాలనీ
## రవాణా సమస్యకు శాశ్వత పరిష్కారం

కల్వర్టు, సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.60 లక్షలు మంజూరు చేయించిన హరీష్ రావు



చిన్నకోడూర్, ఆగస్టు 1(లోకల్ గైడ్):చిన్నకోడూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న రవాణా సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం లభించనుంది. స్థానికుల విజ్ఞప్తి మేరకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు చొరవతో ఎస్సీ కంపోనెంట్ నిధుల నుంచి కల్వర్టు, సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.60 లక్షలు మంజూరయ్యాయని గ్రామ సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాముని శ్రీనివాస్, కాముని ఉమేష్ చంద్ర తెలిపారు. శనివారం సంబంధిత ఇంజినీర్‌తో కలిసి నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, బ్రాహ్మణుల చెరువు నుంచి అమ్మగుంట వరకు ప్రవహించే నీటి కాల్వ కారణంగా ఎస్సీ కాలనీ ప్రజలు, రైతులు సంవత్సరాలుగా రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ సమస్యను హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి రూ.60 లక్షల నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. ప్రస్తుతం టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే కల్వర్టు, సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ పనులు పూర్తయితే ఎస్సీ కాలనీ ప్రజలతో పాటు రైతుల రవాణా సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీ ప్రజలు, రైతులు, గ్రామస్థులు హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలుపుతూ, పనులు త్వరగా ప్రారంభం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాముని శ్రీనివాస్, ఇట్టబోయిన శ్రీనివాస్, కాముని ఉమేష్ చంద్ర, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కర్నే కన్నారెడ్డి, పంపరి కనకయ్య, తడకమడ్ల శ్రీకాంత్, కొలను రఘువర్మ, టేకు తిరుపతి, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి తదితర స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సదరం--యూడీఐడీ కార్డుల జారీని
## వేగవంతం చేయాలి...జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం--యూడీఐడీ కార్డులు అందేలా చర్యలు

సదరం--యూడీఐడీ కార్డుల జారీపై సెర్ప్ సీఈఓ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఆగస్టు 1: లోకల్ గైడ్:అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం-- యూడీఐడీ కార్డులు సకాలంలో అందేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సెర్ప్ సీఈఓ దివ్య సదరం-- యూడీఐడీ కార్డుల జారీ పురోగతిపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారులు, ముఖ్య వైద్యాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. సదరం--యూడీఐడీ కార్డుల జారీ పురోగతి, జిల్లాల వారీగా నమోదవుతున్న దరఖాస్తులు, పెండింగ్ కేసులు, కేంద్రాల పనితీరు, మౌళిక వసతులపై సెర్ప్ సీఈఓ వీసీ ద్వారా సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వీసీ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లాకలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వం సదరం-- యూడీఐడీ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులలో అర్హులైన వారందరికీ సదరం ధృవపత్రాల జారీని వేగవంతం చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం-- యూడీఐడీ కార్డులు అందేలా క్షేత్రస్థాయిలో చురుకుగా పని చేయాలని సూచించారు. జిల్లాలో యూడీఐడీ మూల్యాంకన కేంద్రంలో అవసరమైన పరికరాలు, స్పెషలిస్ట్ వైద్యులు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకుని దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన సదరం కేంద్రం వల్ల ప్రక్రియ మరింత క్రమబద్ధీకరించ బడిందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సకాలంలో సదరం-- యూడీఐడీ ధృవ పత్రాలు జారీకి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, డిఆర్డిఓ శ్రీరామ్, సిపిఓ శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి


# జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ రికార్డ్ అసిస్టెంట్ యాదన్న అభినందనీయుడు.

జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. సుదీర్ఘ కాలం పాటు సమాచార శాఖ ద్వారా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో సేవలందించి పదవీ విరమణ చేస్తున్న జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ రికార్డ్ అసిస్టెంట్ యాదన్న అభినందనీయుడని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ అన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్ గా పనిచేస్తూ శుక్రవారం పదవి విరమణ పొందిన యాదన్నను జిల్లా కలెక్టర్ తన చాంబర్లో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. పదవి విరమణ అనంతరం కుటుంబంతో సుఖ ,సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.యాదన్న పదవీ విరమణ సందర్భాన్ని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ సిబ్బంది, పలువురు మీడియా ప్రతినిధులు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు , బందు మిత్రులు పెద్ద ఎత్తున శాలువాలు పూలమాలలతో యాదన్నను సన్మానించారు . ఈ సందర్భంగా యాదన్న సమాచార శాఖకు అందించిన సేవలను పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు ,డిపిఆర్ఓ కార్యాలయ సిబ్బంది భీమేష్ కుమార్, మల్లేష్, రాకేష్, రేణుక, పర్వీన్, సహదేవ్ తో పాటు, సూర్యాపేట ,యాదాద్రి భువనగిరి జిల్లాల సిబ్బంది, మీడియా ప్రతినిధులు, యాదన్న దంపతులను సన్మానించారు.తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు వారి పాటలతో అలరించారు.

# ఐటీఐ, ఏటీసీ విద్యార్థులకు అప్రెంటిస్‌షిప్ ప్లేస్‌మెంట్ జాబ్ మేళా....ప్రిన్సిపాల్ సక్రు

ఆగస్టు 6న ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీ, టేకులపల్లిలో నిర్వహణ

ఖమ్మం, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ పరిశ్రమల భాగస్వామ్యం

అర్హులైన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఖమ్మం, ఆగస్టు - 1: లోకల్ గైడ్:ప్రభుత్వ ఐటీఐ/అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ), టేకులపల్లి, ఖమ్మం ఆధ్వర్యంలో ఐటీఐ, ఏటీసీ విద్యార్థుల కోసం 100 శాతం అప్రెంటిస్‌షిప్ ఢ ప్లేస్‌మెంట్ జాబ్ మేళాను ఈ నెల 6వ తేదీన ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీ, టేకులపల్లి ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీ ప్రిన్సిపాల్ జి. సక్రు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళాలో ఖమ్మం, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ పరిశ్రమలు పాల్గొని అర్హులైన అభ్యర్థులకు అప్రెంటిస్‌షిప్‌తో పాటు ఉద్యోగ అవకాశాలను కల్పించ నున్నట్లు తెలిపారు. ఐటీఐ, ఏటీసీలో అర్హత సాధించిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.జాబ్ మేళాకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం అప్రెంటిస్‌షిప్ అడ్వైజర్ జి. రవి (టి.ఓ.), ఖమ్మంను 9989637594 నంబర్‌లో సంప్రదించాలని ఆ ప్రకటనలో సూచించారు.

# విద్యార్థులను ప్రోత్సహిస్తే ఆణిముత్యాలలా ఎదుగుతారు

-పరికిపండ్ల నరహరి, జాయింట్ సెక్రెటరీ కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ



పెద్దపల్లి, ఆగస్టు 1:(లోకల్ గైడ్ )ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహిస్తే వారు భవిష్యత్తులో ఆణిముత్యాలుగా ఎదుగుతారని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ (రూరల్ డెవలప్మెంట్), ల్యాండ్ అండ్ రిసోర్సెస్ సంయుక్త కార్యదర్శి ఐఏఎస్ పరికిపండ్ల నరహరి పేర్కొన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా పర్యటనలో భాగంగా ఆయన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి, అక్కడ అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వారి అభిప్రాయాలు, సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణ తీరును ప్రత్యక్షంగా పరిశీలించేందుకు విద్యార్థులతో కలిసి భోజనం చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికను పెంచడంలో నాణ్యమైన మధ్యాహ్న భోజన పథకం కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతో ప్రతిభ కలిగిన విద్యార్థులు ఉన్నారని, వారికి అవసరమైన ప్రోత్సాహం, అవకాశాలు కల్పిస్తే సమాజానికి ఆదర్శంగా నిలిచే ఆణిముత్యాలుగా ఎదుగుతారని ఆయన పేర్కొన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణ తనకు సంతృప్తినిచ్చిందని వెల్లడించారు.విద్యార్థులతో కలిసి భోజనం చేసే సమయంలో వారి సమస్యలతో పాటు పాఠశాలలో ఉన్న సౌకర్యాలపై ఆరా తీసినట్లు తెలిపారు. అలాగే మధ్యాహ్న భోజన నిర్వహణలో ఎదురవుతున్న కొన్ని సమస్యలను ఉపాధ్యాయులు, నిర్వాహకులు తన దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు.ఆ సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అవసరమైతే కేంద్ర ప్రభుత్వానికి కూడా నివేదించి పరిష్కారానికి కృషి చేస్తానని నరహరి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ చీకట్ల ముండయ్య, దేవస్థానం డైరెక్టర్లు, కూనారం పీహెచ్‌సీఐ డాక్టర్ భావన, మంగపేట సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, ఉపసర్పంచ్ గోపాల్, వార్డు సభ్యులు దాముక అచ్యుతు, గుర్రం శ్రీను, మంద రాజేందర్, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.

# సీతారాంపల్లిలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహణ

దళిత సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించిన హెచ్‌డబ్ల్యూఓ బి. మల్లేశం




సిద్దిపేట రూరల్, ఆగస్టు 1(లోకల్ గైడ్): సిద్దిపేట రూరల్ మండలంలోని సీతారాంపల్లి గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా ఎస్సీ వెల్ఫేర్ శాఖ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ (గ్రేడ్-×) బి. మల్లేశం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్య, ఉపాధి, వసతి తదితర సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పౌర హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించుకోవడంతో పాటు సామాజిక సమానత్వ సాధనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కవిత, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల ఇల్లు కూల్చివేత రాజ్యాంగ విరుద్ధం..

సంపూర్ణ న్యాయం చేయకపోతే రాహుల్ గాంధీ ఇల్లు ముట్టడి చేస్తాం...

డా,, భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్






ఖమ్మం ఆగస్టు1, లోకల్ గైడ్:ఖమ్మం : కేతవరపు కృష్ణారావు అధ్యక్షతన వెలుగుమట్ల మిగిలిన భూదాన బాధితులందరికీ వెలుగుమట్లలోనే ఇల్లు నిర్మించి ఇవ్వాలని వేలాది మందితో జేఏసీ జండాలతో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగినది . అనంతరం జరిగిన సభలో ముఖ్యఅతిథిగా హాజరైన అంబేద్కర్ మనవడు డాక్టర్ భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్ మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా బుధాన భూమిలో నివాసముంటున్న ప్రజల ఇల్లు కూల్చడం అత్యంత అమానుషం ఇది రాజ్యాంగ విరుద్ధం అని అన్నారు . కూల్చినవాడి కులం కూల్చి వేయబడ్డవాడి కులం వేరు కనుకనే ఈ దుర్మార్గం జరిగింది . స్థానిక ఎమ్మెల్యే దీనికి బాధ్యత వహించి రాజీనామా చేయాలి . ప్రభుత్వం తక్షణమే మేల్కొని మిగతా బాధితులందరికీ కూడా వెలుగుమట్లలోనే ఇల్లు నిర్మించి ఇవ్వాలి . లేనియెడల రాహుల్ గాంధీ ఇల్లు ముట్టడి చేస్తామని పేర్కొన్నారు . మా ఎంపీలతో పార్లమెంట్లో వెలుగుమట్ల అంశాన్ని లేవనెత్తి ఖమ్మం ఎంపీ రెడ్డి ని నిలదీస్తాము అన్నారు . రాష్ట్రపతిని స్వయంగా కలిసి ఏలాంటి పర్మిషన్ లేకుండా ఇల్లు కూల్చిన అధికారులను , ప్రజా ప్రతినిధులను తక్షణమే సస్పెండ్ చేసి కూల్చిన వారి ఇల్లు ఖరీదులను వీరి వద్దనే రికవరీ చేసేదాకా వెలుగుమట్ల బాధితులకు అండగా ఉంటానని అన్నారు . మరో గౌరవ అతిథి జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ వెలుగుమట్ల భూదాన విషయంలో నిజనిర్ధారణ కమిటీ వేసి మేము పరిశీలించగా ఇది కొందరు భూ బకాసురులు స్వాధీనం చేసుకునేందుకే అధికారులను బ్లాక్ మెయిల్ చేసి ఈ కుట్రకు పూనుకున్నారు . ఇప్పటికే బాధితులకు మద్దతుగా లీగల్ గా నేను మద్దతు ఇస్తూ వస్తున్నాను కానీ మిగతా బాధితులకు ఆ వెలుగుమట్లలోనే ఇల్లు నుంచి ఇవ్వకపోతే అందరిపై హైకోర్టులో కేసులు వేస్తాము అని అన్నారు . సుప్రీంకోర్టు దాకా ఈ విషయాన్ని తీసుకువెళతాము ప్రత్యక్షంగా నేనే అమర నిరాహార దీక్షకు పూనుకుంటాను అని తెలిపారు . పేద ప్రజల ఇల్లు కూల్చివేతకు ఆవేదన చెంది భారీ మహాధర్నాను కొనసాగించి వెలుగుమట్లలోనే వారికి ఇల్లు వచ్చేదాకా అమర నిరాహార దీక్ష చేసిన డా, విశారదన్ మహరాజ్ మాట్లాడుతూ బాధితులు జేఏసీ ఆధ్వర్యంలో చేసిన మహాధర్నా ఫలితంగానే ప్రభుత్వం దిగివచ్చి 311 ఇల్లు ఇచ్చిందని మిగిలిన వారికి తక్షణమే అదే వెలుగుమట్లలో నిర్మించి ఇవ్వాలని లేనియెడల బాధితులతో రేవంత్ రెడ్డి ఇంటిదాకా పాదయాత్ర కొనసాగిస్తామని అన్నారు . ఖమ్మంలో కొనసాగుతుంది కమ్మ కుల రాజకీయ ఆధిపత్యం అని దానికి ఆజ్య పోస్తుంది తుమ్మల నాగేశ్వరావు అని తన కులాన్ని ప్రేమగా చూడటం వారికి సౌకర్యాలు కల్పించడం రాజ్యాంగ స్ఫూర్తిగా విరుద్ధమన్నారు . ఈ వెలుగుమట్ల ఘటన వారి కురత్వాన్ని వెలుగు చాటింది . ఇక వారి రాజకీయ సమాధికి పునాదులు పడ్డాయని అన్నారు . బీసీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కార్యదర్శి పొడకంటి రాంబాబు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలో నాయకత్వం వహిస్తున్న వారి సామాజిక వర్గాన్ని కలుపుకొని తుమ్మల నాగేశ్వరరావు ఈ పేద ప్రజల ఇల్లు కూల్చివేతకు సిద్ధపడ్డాడు . ఇది జిల్లా కాదు అని ఇది ఒక కమ్మ దేశమని . ఇక్కడ 90% గా ఉన్న దళిత బహుజనులు ఆత్మగౌరవం లేకుండా బ్రతుకుతున్నారని వెలుగుమట్ల ఘటన చెప్పకనే చెబుతుందని అన్నారు . 729 ఇల్లు కూర్చోమని ప్రభుత్వమే స్వయంగా ఒప్పుకొని 311మందికి వెలుగుమట్లలో మిగతా వారిని పక్కకు పెట్టగా ఆరు నెలల సుదీర్ఘ మా జేసి పోరాటం ద్వారా మిగతా వారి గోడ ఇల్లు ఇస్తామని కానీ వేరే ప్రాంతంలో ఇస్తామని చెప్పటం మరో కుట్రకు పూనుకున్నారని అర్థమవుతుంది కనుక తక్షణమే వెలుగుమట్లలోనే మిగతా వారికి ఇల్లు ఇవ్వని ఎడల ఖమ్మంలో మరో భూకంపాన్ని చూస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో ఆర్పిఐ పార్టీ తెలంగాణ ఇన్చార్జ్ మేజర్ చంద్రకాంత్ , జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తోట్ల ముదిరాజ్ రాఘవేంద్ర , తెలంగాణ విఠల్ , ప్రముఖ న్యాయవాది పంజాకుల లక్ష్మీనారాయణ , జేఏసీ ఖమ్మం జిల్లా నాయకత్వం , భూదాన బాధితులు , ఆయా ప్రజా సంఘాల నాయకత్వం హాజరైంది .

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సమీక్షా సమావేశం



ఇబ్రహీంపట్నం ఆగష్టు 1( లోకల్ గైడ్ ) ఇబ్రహీంపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాచకొండమైలారం సహకార సంఘ అధ్యక్షులు శ్రీమతి మంచాల అంజమ్మ ఇబ్రహీంపట్నం మండల మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం సమావేశంలో భాగంగా మంచాల అంజమ్మ మాట్లాడుతూ.. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే మన అందరి బాధ్యత అని అన్నారు. మన రైతులకు లబ్ధి చేకూర్చే రైతు భరోసా, రైతు భీమా వంటి పథకాలతో పాటు, పంట పెట్టుబడికి అవసరమైన ఎరువులను సకాలంలో అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అర్హులైన ప్రతి ఒక్క రైతుకు, ప్రజలకు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.ముఖ్య ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో ఈ ఉన్నత స్థాయి సమీక్షా కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ అధికారి విద్యాధరి పాల్గొని రైతులకు అందుతున్న సేవలపై సమీక్ష జరిపారు. వీరితో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.

# స్నేహం మానవత్వానికి చిరునామా జీవితానికి చిరస్థాయి బలమైన బంధం

స్నేహ దినోత్సవ శుభాకాంక్షలు డాక్టర్ కాపా మురళి కృష్ణ



ఖమ్మం జిల్లా వైరా లోకల్ గైడ్:ఆగస్టు 01 స్నేహం అనేది జీవితాన్ని ఆనందమయం చేసే అమూల్యమైన అనుబంధమే కాకుండా సమాజంలో మానవీయ విలువలను పరస్పర విశ్వాసాన్ని పెంపొందించే గొప్ప అరుదైన బంధం అని ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు ఆదివారం అంతర్జాతీయ స్నేహ దినోత్సవం ఆగస్టు ఫస్ట్ సందర్భంగా చిరుకాల మిత్రులకు విద్యార్థులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు పట్టణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ నిజమైన స్నేహం కష్టకాలంలో తోడుగా నిలిచి మనిషికి ధైర్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని అందిస్తుందన్నారు స్నేహ బంధాలు కుటుంబాల మధ్య సమాజంలోని వివిధ వర్గాల మధ్య ఐక్యతను పెంపొందించి శాంతియుత వాతావరణం నెలకొల్పడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు విద్యార్థి దశలో ఏర్పడే నుంచి స్నేహాలు వ్యక్తిత్వం వికాసానికి బలమైన పునాదిగా నిలుస్తాయని విద్యతో పాటు క్రమశిక్షణ పరస్పర గౌరవం సహకార భావనలు అలవర్చుకోవాలని సూచించారు నేటి డిజిటల్ యుగంలో ప్రత్యక్ష మానవ సంబంధాలు ఆప్యాయత పరస్పర ఆదరణ మరింత అవసరమని డాక్టర్ కాపమురళీకృష్ణ ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ప్రేమ స్నేహం సేవాభావాన్ని జీవితంలో భాగంగా చేసుకుని సమాజ అభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ అంతర్జాతీయ స్నేహ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ప్రతి కుటుంబంలో ఆనందం ప్రతి స్నేహబంధం లో విశ్వాసం ప్రతి జీవితంలో విజయాలునిండాలని ఆకర్షించారు

# ఎవరి పై చేద్దాం యుద్ధం ఇంకా ఎవరిపై చేద్దాం...

రాజేంద్ర నగర్ ఆగస్టు 1, (
లోకల్ గైడ్
పాలించేవాడు మనవాడే
పంచేవాడు మనవాడే
అయినా మారని గతులు
మధ్యతరగతి జీవితాలు.
ఎవరిపై చేద్దాం !!
ఇంకా ఎవరిపై చేద్దాం !!
కొనబోతే కొండెక్కే
కడుపుఏమో పస్తుండే
కష్టపడే వాడు
కష్టపడుతూనే ఉండే
దోచుకునే వాడు
దొరై తిరుగుతుండే.
విద్యచోరి,జమీనుచోరి
నమ్మినవాడి నమ్మకంచోరి
బక్కపల్చని వాని బ్రతుకేచోరి.
బలిచినవాడు వీటిపైనగురి
ఎక్కడ సమన్యాయం
ఇంకెక్కడి సమసమాజం.
రచన: జిల్లేపల్లి ఉపేందర్.

మధ్యతరగతి బతుకులపై ప్రశ్నల వర్షం కురిపించిన “ఎవరిపై చేద్దాం యుద్ధం” కవిత

నేటి సమాజంలో మధ్యతరగతి ప్రజలు ఎదు ర్కొంటున్న ఆర్థిక, సామాజిక ఇబ్బందులను ప్రతిబింబిస్తూ రచయిత జిల్లేపల్లి ఉపేందర్ రచించిన “ఎవరిపై చేద్దాం యుద్ధం” కవిత ప్రజల్లో ఆలోచన రేకెత్తిస్తోంది. పాలకులు మారుతున్నా ప్రజల జీవితాల్లో ఆశించిన మార్పు కనిపించడం లేదని, నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం, ఉపాధి అవకాశాలు తగ్గడం, విద్యా--వైద్య ఖర్చులు భరించలేని స్థాయికి చేరుకోవడం వల్ల మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని కవితలో ప్రస్తావించారు. కష్టపడి పనిచేసే వ్యక్తి శ్రమకు తగిన గుర్తింపు లభించకపోవడం, అక్రమాలకు పాల్పడే వారు సుఖవంతమైన జీవితాలు గడపడం, విద్య, భూములు, ప్రజల నమ్మకం, పేదల జీవనోపాధి వరకు దోపిడీకి గురవుతున్న పరిస్థితులను రచయిత ప్రశ్నించారు."ఎక్కడ సమాన న్యాయం? ఇక ఎక్కడ సమసమాజం?” అనే ప్రశ్నల ద్వారా సమాజంలో విలువలు, నైతికత, ప్రజాస్వామ్య బాధ్యతలపై చర్చ జరగాల్సిన అవసరాన్ని కవిత గుర్తు చేస్తోంది. సమాజంలో మార్పు రావాలంటే ప్రతి పౌరుడు చైతన్యవంతుడై అన్యాయాన్ని ప్రశ్నించాలని, నిజాయితీ, సమానత్వం, సామాజిక న్యాయం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని రచయిత పిలుపునిచ్చారు. ఈ కవిత నేటి సమాజానికి అద్దం పట్టే సందేశాత్మక రచనగా పలువురు అభిప్రాయపడుతున్నారు.



## క్యాబినెట్ హోదా పొందిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావును ఘనంగా సన్మానించిన టీఎన్జీఓలు



పెద్దపల్లి,ఆగష్టు: 1,(లోకల్ గైడ్ )పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయరమణ రావు గారికి రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ హోదా కల్పించిన సందర్భంగా, అలాగే పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ భవన నిర్మాణానికి మొదటి విడతగా రూ.10 లక్షలు మంజూరు చేసినందుకు తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీఎన్జీఓ), పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు మరియు ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ అధ్యక్షతన కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి మరియు టీఎన్జీఓ జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ శాఖల ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి మొదట రంగాచార్యులు, పవన్ హరీశ్ బ్రాహ్మణ పండితుల త్రయం వేదోచ్చారణతో ఆశీర్వచనాలు అందించి , తదుపరి శాలువ, గజమాల, తలపాగాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా టీఎన్జీఓ నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే విజయరమణ రావు గారు ఎల్లప్పుడూ సానుకూలంగా స్పందిస్తూ, జిల్లా టీఎన్జీఓ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం ఉద్యోగులందరికీ ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఉద్యోగుల సంక్షేమం, జిల్లా అభివృద్ధికి ఆయన మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమం, టీఎన్జీఓ భవన నిర్మాణం కోసం తన వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ అనిత రెడ్డి , ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు ప్రవీణ్, శ్రీధర్, కార్యవర్గ సభ్యులు శిల్పారెడ్డి , స్వప్న, పెద్దపల్లి అర్బన్ యూనిట్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, పెద్దపల్లి రూరల్ యూనిట్ కార్యదర్శి ప్రేమ్ సాగర్, సుల్తానాబాద్ యూనిట్ అధ్యక్ష, భాగ్యమ్మ , వెటరినరీ ఫోరమ్ నుండి సయ్యద్ సాధిక్, అశోక్, మల్లికార్జున్, వెంకన్న వివిధ శాఖల ఉద్యోగులు లక్ష్మణ్ , సంతోష్, రవి, కె శ్రీనివాస్, యు శ్రీనివాస్, అరవింద్, చంద్రశేఖర్, శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, పొలుసాని సాయి, ఓమేష్, అర్జున్, రాజేష్, రాజశేఖర్, ప్రశాంత్, వెంకటేశం, మధుకిరణ్, అరుణ్, ఉద్యోగ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సామాజిక సమరసతకు ప్రతీక సంత్ గురు రవిదాస్ మహారాజ్: జిల్లా బిజెపి దళిత మోర్చా అధ్యక్షులు మచ్చ విశ్వాస్



పెద్దపల్లి , ఆగస్ట్ 01:(లోకల్ గైడ్ )సమానత్వం, సామాజిక న్యాయం, మానవత్వం మరియు భక్తి మార్గాలకు సంత్ గురు రవిదాస్ మహారాజ్ ప్రతీకగా నిలిచారని జిల్లా బిజెపి దళిత మోర్చా అధ్యక్షులు మచ్చ విశ్వాస్ కొనియాడారు. సంత్ గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతిని పురస్కరించుకుని, జిల్లా బిజెపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు మచ్చ విశ్వాస్ మహనీయుని చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుల, మత, వర్గ వివక్షలకు అతీతంగా ప్రతి మనిషి సమానుడనే గొప్ప సందేశాన్ని ఆయన సమాజానికి అందించారని తెలిపారు. ప్రేమ, సోదరభావం, సేవా తత్వం, నిజాయితీతో కూడిన జీవన విధానాన్ని తన బోధనల ద్వారా చాటిచెప్పారని, సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. నేటి సమాజంలోనూ ఆయన బోధనలు సమానత్వం, సామాజిక సామరస్యం, మానవ విలువలను పెంపొందించే మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయని అన్నారు. యువత ఆయన ఆదర్శాలను అనుసరిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.సంత్ గురు రవిదాస్ మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, సామాజిక న్యాయం, మానవ గౌరవం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఆయన ఆశయ సాధన కోసం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగానే దేశవ్యాప్తంగా రథయాత్ర చేపట్టినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో కారెంగుల నవీన్, మల్లరపు అరుణ్, జనగామ శివ రామకృష్ణ, మాట్లా మహేష్, కాదసి శంకర్, పొట్నూరి నవీన్, కల్లేపల్లి దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట ఆగస్టు 1:మక్తల్--నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకం లో భాగంగా నారాయణ పేట, దామరగిద్ద, కోస్గి మండలాల్లో గుర్తించిన గ్రామాల్లో భూసేకరణ సర్వేను మరింత వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికా రులను ఆదేశించారు.శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబ ర్‌లో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, నీటిపారుదల శాఖ అధికారులు, తహసీల్దార్లతో కలిసి ఎంఎన్‌కేఎల్ ప్రాజెక్టు భూసేకరణ పురోగ తిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా దామరగిద్ద మండలంలోని వితలాపూర్, గదప, కాన్‌కూర్తి, అన్నాసా గర్, ఉలిగుండం గ్రామాల్లో సర్వే, భూసేకరణ ప్రక్రియ ఎంతవరకు పూర్తయిందో అధికారులను ఆమె అడిగి తెలుసుకున్నారు. అలాగే కోస్గి మండలంలోని నాచారం, తోగాపూర్ గ్రామాల సర్వే పూర్తయిందా లేదా అని సర్వే ల్యాండ్ ఏడీని ప్రశ్నించారు. ఈ రెండు గ్రామాల్లో సర్వేను రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.ముశ్రీఫా, మీర్జాపూర్ గ్రామాల్లో ఎంజాయ్‌మెంట్ సర్వేను వేగవంతం చేయా లని సూచించారు. అలాగే చంద్రవంచ, ముక్తిపాడ్, చెన్నారం గ్రామాల్లోనూ వారం రోజుల్లో సర్వే పూర్తి చేసి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.అవసరమైతే ఆయా గ్రామాల సర్పంచుల తో మాట్లాడి భూసేకరణ ప్రక్రియ మరింత వేగంగా ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో రమేష్‌కు కలెక్టర్ సూచిం చారు. భూసేకరణలో అర్హులైన భూ యజమా నులకు నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలనిఅధికారులను ఆదేశించారు.వచ్చే శనివారం ఆయా గ్రామాల్లో సర్వే, భూసేకరణ పురోగ తిపై మరోసారి సమీక్ష నిర్వహిస్తానని జిల్లా కలెక్టర్ ప్రియాంక స్పష్టం చేశారు.

## చెత్త సేకరణపై పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్



నారాయణపేట ఆగస్టు 1:స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు. ఎస్ డబ్ల్యూ ఎం రూల్స్ 2026 లో భాగంగా నాలుగు విధాల చెత్త సేకరణ విధానం గురించి జిల్లా కలెక్టర్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఇందులో గ్రీన్ కలర్ డబ్బాలో తడి చెత్త, బ్లూ కలర్ డబ్బాలో పొడి చెత్త, రెడ్ కలర్ డబ్బాలో శానిట రీ వేస్ట్, బ్లాక్ డబ్బాలో స్పెషల్ కేర్ వేస్ట్ వేసే విధం గా ప్రతి గ్రామపంచాయ తీలో అమలు కావాలని ఎంపీవో లకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీను, డి .ఆర్ డి ఓ, ఎంపి ఓలు, స్వచ్ఛభారత్ మిషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత మెరుగుపర్చాలి

# ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు, అవసరమైన మందులు, ఆధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచాలి

హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి, ఆగస్టు-1:(లోకల్ గైడ్ )ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు నాణ్యమైన, అందుబాటు వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆసుపత్రిలో అవసరమైన సౌకర్యాలు, వైద్య పరికరాలు, మందులు, మానవ వనరులు సమృద్ధిగా ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వ విప్ శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు అధికారులను ఆదేశించారు.శనివారం పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ (హెచ్‌డీఎస్) సమావేశంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావుతో కలిసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని ఆసుపత్రి అభివృద్ధి, వైద్య సేవల విస్తరణ, రోగులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, గతంతో పోలిస్తే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు గణనీయంగా మెరుగుపడ్డాయని, జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ఈ ఆసుపత్రి సేవలను వినియోగిస్తున్నారని తెలిపారు. ఈ సేవల ప్రమాణాన్ని మరింత పెంచేందుకు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఆసుపత్రిలో నిర్వహిస్తున్న సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను నిరంతరంగా కొనసాగించాలని, వివిధ రకాల శస్త్రచికిత్సలకు అవసరమైన ఆధునిక వైద్య పరికరాల కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని, రోగులకు వైద్యులు సూచించిన అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ ఛార్జీల సవరణ, మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలకు అనుమతి, అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన మందుల కొనుగోలు, స్పెషలిస్ట్ వైద్యుల నియామకం, ఆరోగ్యశ్రీ బడ్జెట్ సమకూర్చడం, నూతన ఆసుపత్రి భవనం పూర్తైన అనంతరం సీటీ స్కాన్ యంత్రం ఏర్పాటు వంటి అంశాలపై సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.నర్సింగ్ సిబ్బంది కొరత నివారణకు చర్యలు చేపట్టాలని, రోగులకు అందించే డైట్ ఫుడ్ నాణ్యతను ప్రతిరోజూ ఆర్‌ఎంఓ పరిశీలించాలని, ఆసుపత్రి పరిశుభ్రతను రోజువారీగా తనిఖీ చేయాలని ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని, నర్సింగ్ సిబ్బంది రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.డాక్టర్లు, ఇతర సిబ్బంది విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని, 36 వారాలు దాటిన గర్భిణులను ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించకుండా తప్పనిసరిగా ఆసుపత్రిలో చేర్చి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో తాగునీటి నాణ్యతను ప్రతి నెల మిషన్ భగీరథ అధికారులతో పరీక్షించించాలని, జిల్లా ప్రారంభ జోక్యం కేంద్రం (డీఈఐసీ) సేవలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. గర్భిణీ స్త్రీలను తీసుకువచ్చే 102 అంబులెన్స్ ప్రతిరోజూ ఉదయం 9.30 గంటలలోపు ఆసుపత్రికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో పనిచేసే ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా గుర్తింపు కార్డు ధరించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చేందుకు ప్రతి విభాగం బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మందులు, వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ నిధులను ప్రజలకు నేరుగా ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని తెలిపారు.ఆసుపత్రి పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రతి వార్డు, ఆపరేషన్ థియేటర్, అత్యవసర విభాగంలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి పట్ల వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు సానుభూతితో, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఓపీ, ఐపీ విభాగాల్లో రోగులు ఎక్కువసేపు నిరీక్షించాల్సిన పరిస్థితులు రాకుండా సేవలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఫిర్యాదులు వచ్చిన వెంటనే పరిష్కరించే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు.మాతా-శిశు ఆరోగ్య సేవలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, 36 వారాలు దాటిన ప్రతి గర్భిణికి అవసరమైన వైద్య సేవలు అందించి సురక్షిత ప్రసవానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. డీఈఐసీ సేవలను మరింత విస్తరించి చిన్నారులకు అవసరమైన ప్రత్యేక వైద్య సేవలు సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని, ఆసుపత్రి సేవలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ కే.శ్రీధర్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర,మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్ ,సెక్రటరీ పెద్దపల్లి జిల్లా కావేటి రాజగోపాల్,లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మీసాల సత్యనారాయణ,ప్రెసిడెంట్ జిల్లా మహిళా సమాఖ్య స్వప్న , జిల్లా ఆసుపత్రి =మీా డాక్టర్ విజయకుమార్ ,హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు ,పాల్గొన్నారు.

## అచ్యుతాపురంలో బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

ముగ్గురు అనారోగ్య బాధితులకు ఆర్థిక సాయం, పండ్ల పంపిణీ

అధైర్యపడొద్దని, అండగా ఉంటామని హామీ



లోకల్ గైడ్ :అశ్వారావుపేట అశ్వారావుపేట మండలంలోని అచ్యుతాపురం గ్రామంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పలు కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం పరామర్శించారు. బాధితుల ఇళ్లకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా బాధితులకు అవసరమైన ఆర్థిక సహాయంతో పాటు పండ్లను అందజేశారు. ?కొనకళ్ల వెంకటేశ్వరరావు సోరియాసిస్ వ్యాధితో బాధపడుతున్న ఎల్ఐసి ఏజెంట్ కొనకళ్ళ రమేష్ తండ్రి వెంకటేశ్వరరావు నివాసానికి వెళ్లిన నాయకులు, ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ?పాస్టర్ దుక్కిపాటి సారిలేశుకుమార్ క్యాన్సర్‌తో చికిత్స పొందుతున్న ఆర్ సిఎం చర్చి పాస్టర్ దుక్కిపాటి సారిలేశుకుమార్‌ను పరామర్శించి, ఆయనకు పండ్లు, బ్రెడ్ అందజేయడంతో పాటు రూ.3,000 ఆర్థిక సాయం అందించారు. ?గుండె సమీపంలో ట్యూమర్‌తో బాధపడుతున్న బొమ్మగాని లచ్చిబాబును పరామర్శించి, ఆయనకు పండ్లు, బ్రెడ్ అందజేసి రూ.5,000 నగదు సహాయాన్ని అందజేశారు. ?ఈ పరామర్శ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ డా. ఉదయ జ్యోతి, డా. ప్రసాద్, కాసాని చంద్రమోహన్, కాసాని పద్మ, అశ్వారావుపేట మాజీ టౌన్ ప్రెసిడెంట్ సంపూర్ణ, జజ్జురపు శ్రీరామమూర్తి, అచ్యుతాపురం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పంబి శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ పాకనాటి నాగేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ తగరం జగన్నాథం, సొసైటీ డైరెక్టర్ తెల్లమేకల కన్నయ్య, మాజీ సర్పంచ్ బెల్లం గణేష్, సంతపూరి కొండ, తెల్లమేకల మారేషు, ఎర్రగొర్ల ఆది, నక్కా చిరంజీవి, కొనకళ్ళ చిన్నారావు, వార్డు సభ్యులు కోటమర్తి అప్పారావు, కాసిన చిన్ననాయుడు, నారం రామకృష్ణ, రాంబాబు, కొనకళ్ళ గంగాధర్, పెంటపాటి సతీష్, జూపల్లి భుజంధర్, వేదాంతపురం మాజీ సర్పంచ్ ప్రసాద్, ఆరేపల్లి గోవింద్, మాటూరి మోహన్, పాలవలస జీవనరావు, తగరం హరి, శ్రీను, ఉపసర్పంచ్ సంగీత వీరరాజు, రాజనాల గంగాధర్, పండు, శివ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశంలో పలు ప్రజా సంక్షేమ అంశాలపై సమీక్ష

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.



కామారెడ్డి ఆగస్టు 1 లోకల్ గైడ్‌జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ, సంక్షేమ పథకాల అమలు, దివ్యాంగుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశం శనివారం జిల్లా కలెక్టర్ జిల్లా ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన ఐడీఓసీలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ సమావేశానికి వివిధ శాఖల జిల్లా అధికారులు, కామారెడ్డి జిల్లా దివ్యాంగుల సంఘం ప్రతినిధులు హాజరయ్యారు. సమావేశంలో హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలలు, మైనారిటీ, బీసీ, గిరిజన సంక్షేమ విద్యాసంస్థలకు ఆవిరితో ఉడికించిన బియ్యం (స్టీమ్ రైస్) సరఫరా, విద్యాసంస్థలకు గ్యాస్ సిలిండర్ల సరఫరా, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం దివ్యాంగులకు కొత్త చౌక ధరల దుకాణాల ఏర్పాటు, ఈ-కేవైసీ నమోదులో ఇబ్బందులు ఎదుర్కొంటున్న దివ్యాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ, దీపం పథకం ప్రయోజనాల బదిలీ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను మానవీయ దృక్పథంతో పరిశీలించి, వారికి అవసరమైన సేవలు సులభంగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ-కేవైసీ నమోదులో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి నిత్యావసర సరుకులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిరంతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.హాస్టళ్లు, ప్రభుత్వ విద్యాసంస్థలకు నాణ్యమైన ఆవిరితో ఉడికించిన బియ్యం, గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా సంబంధిత శాఖలు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. రిజర్వేషన్ నిబంధనల ప్రకారం దివ్యాంగులకు చౌక ధరల దుకాణాల కేటాయింపు ప్రక్రియను నిబంధనల మేరకు వేగవంతం చేయాలని తెలిపారు.జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు సమావేశంలో ప్రస్తావించిన ప్రతి సమస్యను ప్రాధాన్యతతో పరిగణించి, సంబంధిత శాఖలు త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమానికి. సంబంధించిన ప్రతి అంశంలో పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి. ట్రైనింగ్ కలెక్టర్ రవితేజ. ఐవీ శ్రీకాంత్. రవీందర్. జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 20 28 ఆగస్టు నాటికి ఎస్ఎల్బీసీ సొరంగం ద్వారా

నల్లగొండ జిల్లాలోని నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే తన లక్ష్యం.

రాష్ట్ర రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్.2028 ఆగస్టు నాటికి ఎస్ఎల్ బి సి సొరంగం ద్వారా నల్గొండ జిల్లాలోని నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే తన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. రెండు రోజుల నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా శనివారం అయన నల్గొండ, తిప్పర్తి మండలాలలో విస్తృతంగా పర్యటించారు. తిప్పర్తి మండలం పజ్జూరు గ్రామంలో గ్రామస్తులతో మంత్రి సమావేశమై మాట్లాడుతూ గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పజ్జూరు ఎర్రగండ్ల గూడెం మధ్యలో 30 కోట్ల రూపాయలతో 132 కె వి సబ్‌స్టేషన్ ను మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. అంతేకాక పజ్జూరు గ్రామానికి 8 ఎంవిఏ ట్రాన్స్ఫార్మర్ ను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.132 కెవి సబ్ స్టేషన్ ద్వారా చుట్టుపక్కల 10 గ్రామాలలో విద్యుత్ సమస్య ఉండదని, అంతేకాక స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సొంత ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని, ఫజ్జూరు గ్రామంలో ఇంకా ఇండ్లు రాని వారి కోసం స్థలాన్ని పరిశీలించి ఎంపిక చేయాలని, ఇండ్లు లేని వారందరికీ అక్కడ ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు. గ్రామానికి ఇదివరకే 30 ఇండ్లు మంజూరయ్యాయని, ఎర్రగడ్డలగూడెంలో బోర్లు కావాలని, డ్రైనేజీ సమస్య ఉందని, విద్యుత్ సమస్య ఉందని గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకురాగా, మూడు కోట్ల రూపాయలతో గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎల్ నినో కారణంగా గ్రామంలో విద్యుత్, తాగు, సాగునీటి సమస్యలు ఉన్నాయని , ఒకవేళ ఇప్పటి వరకే ఎస్ ఎల్ బిసి సొరంగ మార్గం పూర్తయి ఉంటే ఈ ప్రాంతం మొత్తానికి సాగు నీరు అంది రెండు పంటలు పండేవని, గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉండేవి కాదని అన్నారు.ఎస్ఎల్ బీసీ ద్వారా సాగునీరు అందించడమే తన ఆశయమని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. రైతు బాగుంటేనే అందరూ బాగుంటారని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 13 వేల కోట్ల రూపాయలతో హ్యాం రోడ్ల నిర్మాణాన్ని చేపట్టిందని, గ్రామాల నుండి మండలాలకు, మండలాల నుండి జిల్లా కేంద్రానికి లింకు రోడ్లన్నింటిని వేస్తున్నట్లు తెలిపారు.రెండు ,మూడు నెలల్లో ప్రతి గూడెంకు బీటి రోడ్డును వేస్తామని తెలిపారు.ఎర్రగడ్డలగూడెంలో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. వెంకటాద్రిపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని మంత్రి పరిశీలించారు. ఇండ్లూరు గ్రామం లో 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గ్రామానికి 63 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. రోడ్లు బాగుంటే అభివృద్ధి అవుతుందని, ప్రజలకు ప్రయాణ సౌకర్యం తో పాటు, పరిశ్రమలు, మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపడతాయని, దీన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా హ్యాం రోడ్లు చేపట్టినట్లు చెప్పారు. అంతేకాక మరో 7 వేల కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రోడ్లు చేపట్టామని వెల్లడించారు. ఇండ్లూరు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. మామిడాల గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని మంత్రి ప్రారంభించారు. అంతకుముందు ఎర్రగడ్డల గూడెంలో మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నదని, నల్గొండ జిల్లాలో ఇదివరకే 60 కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందని, అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డుతో పాటు, సన్న బియ్యం ఇస్తున్నామని చెప్పారు. 2007లో మొదలుపెట్టిన ఎస్ఎల్ బి సి సొరంగ మార్గం దురదృష్టవశాత్తు కూలిపోవడం జరిగిందని, అమెరికా నుండి బేరింగ్ లను తెప్పించి తిరిగి పనులు ప్రారంభించామని, 2028 ఆగస్టు నాటికి సొరంగాన్ని పూర్తిచేస్తామని, నిర్మాణం పూర్తయిన తర్వాత అతి పొడవైన ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గం ప్రపంచంలోనే మొదటి సొరంగంగా నిలుస్తుందని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం సొరంగ మార్గాన్ని పూర్తి చేయకపోవడం వలన తన కోరిక నెరవేరలేదని, శ్రీశైలంలో డెడ్ స్టోరేజీ ఉన్నప్పటికీ ఎస్ ఎల్ బి సి సొరంగం ద్వారా నల్గొండ జిల్లాలోని 4 లక్షల ఎకరాలకు రెండు పంటలకు సాగునీరు అందేదని అన్నారు.ఎస్ ఎల్ బి సి సొరంగం పూర్తి చేసినప్పుడే తన లక్ష్యం నెరవేరుతుందని, రైతుల సంక్షేమం కోసం తన సొంత నిధులతో ఎంఆర్పి కాలువల డీసిల్టింగ్, పైపుల పని చేపట్టామని, రైతులు బాగుంటేనే రైతు కూలీలు,ఇతరులు బాగుంటారని మంత్రి తెలిపారు. స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి,నల్గొండ ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి, పంచాయతీరాజ్ ఈ ఈ గిరిధర్, ఆర్ అండ్ బి ఎస్ ఈ మోహన్ ,ఈఈ శ్రీధర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు లక్ష్మయ్య గుమ్మల మోహన్ రెడ్డి ,విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ధనలక్ష్మి ,వివిధ శాఖల అధికారులు , మండల స్థాయి అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు మంత్రి వెంట ఉన్నారు.

## నానో యూరియా అమ్మకాలు పెరగాలి.

రైతులు ఆరుతడి పంటలు సాగు చేసేలా కృషి చేయాలి :జిల్లా కలెక్టర్..




జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ఆగస్టు 01 జోగులాంబ గద్వాల జిల్లా లో యూరియాను అధిక మొత్తంలో వినియోగిస్తుండడంతో వ్యవసాయ క్షేత్రాలు సారవంతతను కోల్పోతున్నాయని, అన్నదాతలు నానో యూరియా ఎక్కువగా వినియోగించేలా వాటి అమ్మకాలను పెంచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.శనివారం ఎర్రవల్లి మండల కేంద్రంలోని వెంకటరమణ పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్స్,. సీడ్స్ దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ రకాల విత్తనాలు, ఎరువుల విక్రయాలు, వాటి ధరల గురించి దుకాణ యజమానిని అడిగారు. వివిధ స్టాక్ రిజిస్టర్ లను, పలు కూరగాయల విత్తనాల ప్యాకెట్లను పరిశీలించారు. యూరియాను ఆన్లైన్లో బుక్ చేస్తుండడంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సరఫరా చేయాలని ఆదేశించారు. రైతులు ఎక్కువగా నానో ఏరియా వినియోగించేలా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎల్ నినో నేపథ్యంలో వర్షాలు తక్కువగా కురుస్తుండడంతో రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటలైన కందులు, కూరగాయలు, తదితర సాగుపై ఎక్కువగా దృష్టి సారించేలా ప్రోత్సహించాలన్నారు. పెస్టిసైడ్స్, సీడ్స్, ఫర్టిలైజర్స్ దుకాణాలను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## గాదేపాడులో గ్రామసభలో... మహిళల భద్రత, జీపీడీపీ ప్రణాళికలు, పారిశుద్ధ్యంపై కీలక నిర్ణయాలు

సర్పంచ్ రంజిత్ కుమార్ అధ్యక్షతన సమావేశం -- తల్లిపాల వారోత్సవాలు, వర్షాకాల పారిశుద్ధ్య చర్యలపై చర్చ



ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ): లోకల్ గైడ్, ఆగస్టు 1 :గాదేపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం గౌరవ సర్పంచ్ రంజిత్ కుమార్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామాభివృద్ధి, మహిళల భద్రత, పారిశుద్ధ్యం, జీపీడీపీ (గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక) తదితర అంశాలపై విస్తృతంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఈ గ్రామసభలో ఉపసర్పంచ్ ఉపేందర్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ముఖ్యంగా మహిళల భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పిస్తూ, గ్రామంలో మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.అంగన్వాడీ శాఖ ప్రతినిధులు తల్లిపాల వారోత్సవాల ప్రాముఖ్యతను వివరించి, శిశువుల ఆరోగ్య పరిరక్షణలో తల్లిపాల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. తల్లులు తప్పనిసరిగా శిశువులకు తల్లిపాలు అందించాలని, గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అనంతరం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ)పై గ్రామ కార్యదర్శి ఈ ఆర్థిక సంవత్సరానికి గ్రామపంచాయతీకి అందనున్న నిధులు, వాటిని ఏయే అభివృద్ధి పనులకు ఎంత మేర కేటాయించాలనే అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చారు. సర్పంచ్ రంజిత్ కుమార్ అధ్యక్షతన సభ్యులు చర్చించి పలు అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపును ఆమోదించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రాబోయే మూడు నెలల పాటు గ్రామంలో స్వచ్ఛత, పరిశుభ్రత కార్యక్రమాలను ప్రత్యేకంగా చేపట్టాలని నిర్ణయించారు. ప్రతి శుక్రవారం "డ్రై డే -- ఫ్రైడే" కార్యక్రమాన్ని నిర్వహించి దోమల నివారణ చర్యలు చేపట్టాలని తీర్మానించారు. గ్రామంలోని వీధుల్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి, చెత్త నిల్వ ప్రాంతాల్లో మందులు పిచికారీ చేయడంతో పాటు ఫాగింగ్ యంత్రం ద్వారా దోమల నివారణ మందు పిచికారీ నిర్వహించాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. గ్రామసభలో తీసుకున్న నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేసి గాదేపాడును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## జోగుళాంబ గద్వాల్ పోలీస్ ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం జిల్లా ఎస్పీ. టి. శ్రీనివాసరావు, ఐపీఎస్.,

జిల్లాలో 113 మంది బాలబాలికల రక్షణ.. బాల కార్మిక త్వం పై పోలీసుల ఉక్కుపాదం.



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ఆగస్టు 01 జూలై నెలంతా గద్వాల్, అలంపూర్ శాసనసభ నియోజకవర్గాల వారీగా ప్రత్యేక తనిఖీలు.. నిబంధనలు ఉల్లంఘించిన యజమానులపై 35 కేసులుజోగుళాంబ గద్వాల్ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా జూలై 1 నుంచి జూలై 31 వరకు నిర్వహించినవ ఆపరేషన్ ముస్కాన్ విజయవంతంగా పూర్తయిందని జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. గద్వాల, అలంపూర్ శాసనసభ నియోజకవర్గాల వారీగా ఒకొక్క శాసనసభ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి హోటళ్లు, వర్క్‌షాపులు, పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు, దుకాణాలు, ఇతర ఉపాధి కేంద్రాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. వ ఆపరేషన్ ముస్కాన్ సందర్భంగా మొత్తం 35 ఎఫ్ఐఆర్‌లు/చట్టపరమైన కేసులు నమోదు చేసి, బాల కార్మికత్వాన్ని ప్రోత్సహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో మొత్తం 113 మంది బాలబాలికలను గుర్తించి రక్షించినట్లు వెల్లడించారు. రక్షించిన వారిలో 109 మంది బాలురు, 4 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. వీరిలో 91 మంది తెలంగాణ రాష్ట్రానికి చెందినవారు కాగా, 22 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన పిల్లలు ఉన్నారని పేర్కొన్నారు. ఆపరేషన్ ముస్కాన్ సందర్భంగా 14 సంవత్సరాల లోపు వయస్సు గల 12 మంది చిన్నారులను పనిలో పెట్టుకున్న యజమానులపై 11 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే 15 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల 34 మంది బాలబాలికలను పనిలో పెట్టుకున్న 24 మంది యజమానులపై జిల్లా కార్మిక శాఖ ద్వారా ఐఆర్ నమోదు చేసి, చట్టప్రకారం జరిమానాలు విధించినట్లు వెల్లడించారు. మరికొంతమంది పిల్లలు కుటుంబ సభ్యులతో కలిసి లేదా సొంత కుటుంబ వ్యాపారాల్లో పనిచేస్తున్నట్లు గుర్తించడంతో వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) ఎదుట హాజరుపరిచామని తెలిపారు. అనంతరం తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి, పిల్లలను తిరిగి విద్యాభ్యాసం వైపు మళ్లించేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.ఈ ఆపరేషన్‌లో టీమ్–ఏ తరపున ఎస్ఐ శేఖర్, పోలీసు సిబ్బంది, లేబర్ శాఖ, డీసీపీయూ, చైల్డ్ హెల్ప్‌లైన్–1098, ఆర్డీఎస్ (ఎన్జీవో) ప్రతినిధులు పాల్గొన్నారు.అలాగే టీమ్–బి తరపున ఎస్ఐ సురేష్, పోలీసు సిబ్బంది, లేబర్ శాఖ, డీసీపీయూ, చైల్డ్ హెల్ప్‌లైన్–1098, ఆర్డీఎస్ (ఎన్జీవో) ప్రతినిధులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు.

## జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి రమణ



నారాయణపేట ఆగస్టు 1:రాష్ట్ర స్థాయిలో రాణించి నారాయణపేట జిల్లా కు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రమణ అన్నారు.శనివారం నారాయణపేట మినీ స్టేడియం లో నిర్వహించిన జిల్లా స్థాయి సబ్ జూని యర్ అండర్ 6,8,10,12 మరియు అండర్ 18 యూత్ ఛాంపియన్షిప్ పోటీలను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ రమణ జెండా ఊపి పరుగు ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్ర స్థాయి లో పథకాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపా రు. ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుంచి దాదాపు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారని, ఎంపికైన విద్యార్థులు ఈ నెల 7 న హన్మకొండలో నిర్వహించే 5 వ జావెలిన్ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా అథ్లెటిక్స్ కోచ్ హారిక దేవి , ఈనాడు లక్ష్య కోచ్ జగదీష్ , పీడీ బీరప్ప , రాజశేఖర్ , అక్తర్ పాషా, విద్యా సాగర్, సరిత, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.ూ

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జిల్లా వైద్యధికారి డాక్టర్ కే సుధాకర్ లాల్



లోకల్ గైడ్, వికారాబాద్ :ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు (ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు) పురస్కరించుకొని వికారాబాద్ పట్టణంలోని రామయ్యగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలకు సంబంధించిన బ్యానర్ ను ఆవిష్కరించారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఉప కేంద్రాలకు తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేసే ఐ ఈ సి మెటీరియల్ అందజేస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం రామాయగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన గర్భవతులు మరియు తల్లుల మీటింగ్ లో మాట్లాడుతూ ప్రతి ఒక్క తల్లి బిడ్డకు జన్మనిచ్చిన వెంటనే నవజాత శిశువుకు మొదటి గంటలో వచ్చే ముర్రుపాలను తప్పక త్రాగించాలని ఈ ముర్రు పాలు పిల్లల పాలిట అమృతంతో సమానం అని, పిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే సంపూర్ణ ఆహారమని కచ్చితంగా తల్లిపాలు మాత్రమే ఆరు నెలల వరకు తాగించాలని, ఆరు నెలల అనంతరం తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారాన్ని ప్రారంభించాలని సూచించారు. తల్లిపాలు ఇవ్వడం వలన పిల్లలలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, మెదడు మరియు శారీరక ఎదుగుదలకు తోడ్పడుతుందని, తల్లి బిడ్డల మధ్యలో అనుబంధం పెరుగుతుందని సూచించారు. ప్రతి ఒక్క తల్లి వారి బిడ్డలకు కచ్చితంగా ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని తెలిపారు. మీటింగ్ కు హాజరైన తల్లులు మరియు గర్భవతులకు పళ్ళు మరియు బిస్కెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ అమృత లక్ష్మి, వైద్యాధికారి డాక్టర్ సౌమ్య, డిప్యూటీ డెమో శ్రీనివాసులు, మురళి, మహేష్ కుమార్ వైద్యారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు మానసిక స్తైర్యా న్ని కోల్పోకూడదు మారుతున్న పరిస్థితులకు తట్టుకొని ఒత్తిడి జాయించాలి

విద్యార్థులు తమ తల్లిదండ్రుల

ఆశయాలను నెరవేర్చాలి నోడల్ ఆఫీసర్ ఎంహృదయ రాజు



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ ఆగస్టు 01 అలంపూర్ :విద్యార్థులు జీవితంలో ఎంత క్లిష్ట సమయంలోనైనా మానసికస్థైర్యాన్ని కోల్పోకూడదని, మారుతున్న సమాజంలో ఒత్తిళ్లు జయించి నడుచుకోవాలని జోగులాంబ గద్వాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యా నోడల్ ఆఫీసర్ శ్రీ ఎం.హృదయ రాజు అన్నారు.శనివారశీ ప్రభుత్వ జూనియర్ కళాశాల అలంపూర్ ను సందర్శించి విద్యార్థులతో అసెంబ్లీలో మాట్లాడారు. విద్యార్థులు మారుతున్న సమాజంలో ఒత్తిడిని జయించి నడుసుకోవాల్సిన విధానంపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులు తమ జీవిత దశలో భాగమైన కౌమార దశలో ఏ విధమైన మనోవ్యాకులత ఏర్పడిన తమ తల్లిదండ్రులకు లేదా ఇష్టమైన గురువులతో పంచుకోవడం ద్వారా స్వాంతనను పొంది ఒత్తిడిని జయించవచ్చని తెలియజేశారు. విద్యార్థులు



తల్లిదండ్రుల కలలను నెరవేర్చవలసిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. అనంతరరం స్టాఫ్ తో సమావేశమై మారుతున్న సమాజంలో ఇంటర్మీడియట్ విద్యార్థుల మానసిక స్థైర్యాన్ని నింపే విషయంలో పలు సూచనలు చేశారు. ముఖ్యంగా తరగతి గదిలో వెనకబడిన విద్యార్థులను తరగతి గదిలోనే విద్యార్థుల అందరి ముందు కాకుండా ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని హిత బోధ చేశారు. విద్యార్థి పట్ల తల్లిదండ్రుల తీరును మమేకమై ఒత్తిడి లేని విద్యా విధానాన్ని అవలంబించాలని తెలియపరిచారు.అలంపూర్ కళాశాలలో ఈ అకాడమిక్ ఇయర్ లో విద్యార్థుల అడ్మిషన్ సంఖ్యను పెంచడం సంతోషమని అభినందనలు తెలిపారు.ఇదే స్పీరిటు తో విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు నేర్పి, 100% ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు ఉన్నారు.

## జన్మదిన సందర్భంగా ఏడుపాయల వనదుర్గామాతను దర్శించుకున్న కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు



(సదాశివపేట టౌన్ రిపోర్టర్ లోకల్ గైడ్ తెలంగాణ సదాశివపేట మున్సిపాలిటీలో 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు తన జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుటుంబ సభ్యులతో కలిసి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, సదాశివపేట పట్టణం మరింత అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి మమత మాట్లాడుతూ ఆశాడ మాసంలో అమ్మవారి ఉత్సవాలలో భాగంగా తన పుట్టినరోజు రావడం ఎంతో సంతోషంగా ఉందని వారి అభిప్రాయాన్ని తెలియపరిచారు. వర్షాలు సకాలంలో పడి పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వన దుర్గ మాతను కొరుకున్నానని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు కుటుంబ సభ్యులు అంజలి నాగరాజ్, సాయి, మధు, పద్మ, అఖిల్, సోమశంకర్ తదితరులు పాల్గొన్నారు.జన్మదిన సందర్భంగా పులిమామిడి మమతకు 12వ వార్డు ప్రజలు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేసి, ఆమె ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## సయ్యద్ షఫీ మృతి బాధాకరం.. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన రవీందర్ యాదవ్



( లోకల్ గైడ్ షాద్నగర్ )కొత్తూర్ మండలం ఇన్ముల్ నర్వ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రషీద్ సోదరుడు సయ్యద్ షఫీ ప్రమాదవశాత్తు మేడపై నుంచి కిందపడి మృతి చెందిన విషయం తీవ్ర విషాదకరమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న రవీందర్ యాదవ్ వెంటనే వారి స్వగృహానికి వెళ్లి సయ్యద్ షఫీ పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, భగవంతుడు మృతుని ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబానికి ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. పరామర్శించిన వారిలో గ్రామ సర్పంచ్ లలిత గోపాల్ నాయక్, మాజీ మండల అధ్యక్షులు పెంటనోళ్ళ యాదగిరి, తస్లీమ్, యాదగిరి తదితరులు ఉన్నారు..

## ఉత్తర తెలంగాణ రైతులకు గరిష్టంగా సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం : రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

గోదావరి జలాల వినియోగంపై సమగ్ర అధ్యయనం చేస్తున్నాం

ఎల్లంపల్లి రిజర్వాయర్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మితమైన ప్రాజెక్టు

ఎల్లంపల్లి రిజర్వాయర్‌ను సందర్శించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్



అంతర్గాం ఆగస్టు–1:(లోకల్ గైడ్ )ఉత్తర తెలంగాణ రైతులకు గరిష్టంగా సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అందుకు గోదావరి నదిపై నిర్మితమైన వివిధ ప్రాజెక్టులను పరిశీలిస్తూ నీటి లభ్యత, ప్రవాహ పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేస్తున్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.శనివారం అంతర్గాం మండలంలోని ఎల్లంపల్లి రిజర్వాయర్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, 1963లో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేశారని, 1959లో కడెం ప్రాజెక్టుకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే శంకుస్థాపన జరిగిందన్నారు. 2004 జూలై 28న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఎల్లంపల్లి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులు దశాబ్దాలుగా రైతులకు సాగునీరు అందిస్తుండగా, గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీలు దెబ్బతిన్నాయని విమర్శించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణంలో మెజారిటీ పనులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పూర్తయ్యాయని, ఈ ప్రాజెక్టుకు దివంగత శ్రీపాదరావు పేరు పెట్టడం జరిగిందని తెలిపారు.ఎల్లంపల్లి రిజర్వాయర్ అప్పటి ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టులో అంతర్భాగంగా ఉండేదని, ఇక్కడి నీటిని కాళేశ్వరం నీరుగా ప్రచారం చేయడం సరికాదన్నారు. ఈ ప్రాజెక్టును అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ప్రారంభించాల్సి ఉన్నప్పటికీ పలు కారణాల వల్ల సాధ్యపడలేదన్నారు.జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్డీఎస్ఏ) మూడు బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయవద్దని లిఖితపూర్వకంగా సూచించిందని తెలిపారు. ఇటీవల జరిగిన సాంకేతిక సమావేశంలో కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), ఎన్డీఎస్ఏ అధికారులు కూడా నిపుణుల కమిటీ సూచనల మేరకు పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారని పేర్కొన్నారు.డీపీఆర్ ప్రకారం షీట్‌పైల్ ఫౌండేషన్ నిర్మించాల్సి ఉండగా సెకాంట్ పైల్ ఫౌండేషన్ నిర్మించారని, మూడు బ్యారేజీల పునాదుల నాణ్యతపై నిపుణులు అభ్యంతరాలు వ్యక్తం చేశారని తెలిపారు. గత రెండు నెలలుగా ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం, అంతర్జాతీయ నిపుణుల కమిటీ సూచనల మేరకు మూడు బ్యారేజీల పునరుద్ధరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరు వరకు గంట గంటకు నీటిని ఎత్తిపోస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం నీటిపారుదల రంగంపై రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసినప్పటికీ దేవాదుల, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్, పాలమూరు–రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో పూర్తి చేయలేదని విమర్శించారు.ఉత్తర తెలంగాణ రైతుల ప్రయోజనాలే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న మంత్రి, గత 34 నెలలుగా కాళేశ్వరం మూడు బ్యారేజీల నుంచి ఒక్క చుక్క నీటిని కూడా ఎత్తిపోకపోయినా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించి 340 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి సాధించామని, 150 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు రూ.80 వేల కోట్లకు పైగా చెల్లింపులు చేసినట్లు తెలిపారు.రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, శ్రీరాంసాగర్, కడెం, ఎల్లంపల్లి ప్రాజెక్టులను సందర్శించి ప్రస్తుత జలస్థితిని పరిశీలించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రకృతి అనుగ్రహంతో మంచి వర్షాలు కురిసి ప్రాజెక్టులు నిండుతున్నాయని, రైతులకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిస్థితులను వివరించి ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పిస్తోందన్నారు.కాళేశ్వరం బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయడానికి ఎన్డీఎస్ఏ అనుమతించలేదని, దీనిపై అనవసర రాజకీయాలు చేయడం సరికాదన్నారు. ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరు వరకు నీటి తరలింపు పనులు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టులో భాగమేనని, మిడ్ మానేరు, ఫ్లడ్ ఫ్లో కాలువ కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిర్మించబడినవేనని పేర్కొన్నారు.కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీలు నాసిరకంగా నిర్మించడంతోనే దెబ్బతిన్నాయని అన్నారు. గురుత్వాకర్షణ ద్వారా నీరు వచ్చే అవకాశమున్నప్పటికీ భారీ ఎత్తిపోతల ద్వారా వేల కోట్ల రూపాయల విద్యుత్ వ్యయం జరిగేలా ప్రాజెక్టు రూపొందించారని విమర్శించారు. నీటిపారుదల రంగంలో తుగ్లక్ నిర్ణయాలతో లక్షల కోట్ల రూపాయలు వృథా అయ్యాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్, గడ్డం వినోద్ కుమార్, వెడ్మ బొజ్జు , మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాలొనారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: ఇలకమర్రి రాంరెడ్డి



## రేపటి విద్యాచక్రం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న దేవినేని ధర్మతేజ



కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు జులై 31 అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండలం తిమ్మాపురం, ములకనూరు, పాళ్లూరు గ్రామాల్లో రేపటి రోజున జరగనున్న విద్యాచక్రం విద్యార్థులకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అందజేయనున్న సైకిళ్ల పంపిణీ ఏర్పాట్లను మండల,స్థానిక నాయకులతో కలసి పర్యవేక్షించి రేపు నాయకులు అనుసరించాల్సిన విషయాలను తెలియజేసిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ ,టీడీపీ నాయకులు..

## ప్రజల సమస్యల పరిష్కారానికి (పీజీఆర్ఎస్) స్పందన -- ప్రతి పౌరుడు తెలుసుకోవాల్సిన వ్యవస్థ




కౌతాళం ప్రతినిధి జూలై 31 ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ (పి జి ఆర్ ఎస్) -- "స్పందన" ఒక ముఖ్యమైన వేదిక. ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వానికి నేరుగా తెలియజేసి, నిర్ణీత సమయంలో పరిష్కారం పొందేందుకు ఈ వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.గ్రామంలో తాగునీరు లేకపోవడం, రోడ్లు దెబ్బతినడం, వీధి దీపాలు పనిచేయకపోవడం, పెన్షన్ సమస్యలు, రేషన్ కార్డు, భూ సమస్యలు, ఉపాధి హామీ వేతనాలు, పారిశుద్ధ్యం, ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్లక్ష్యం వంటి అనేక అంశాలపై (పి జి ఆర్ ఎస్,) ద్వారా ఫిర్యాదు నమోదు చేయవచ్చు.ఫిర్యాదు నమోదు చేసిన వెంటనే ఒక గ్రీవెన్స్ నంబర్ ఇవ్వబడుతుంది. ఆ ఫిర్యాదు సంబంధిత శాఖకు పంపబడుతుంది. అధికారులు నిర్ణీత గడువులోగా విచారణ చేసి చర్యలు తీసుకుని నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. ఫిర్యాదుదారు కూడా తన ఫిర్యాదు ఏ దశలో ఉందో గ్రీవెన్స్ నంబర్ ద్వారా తెలుసుకోవచ్చు.అయితే కొన్నిసార్లు సమస్య పూర్తిగా పరిష్కారం కాకపోయినా "పరిష్కరించాం" అంటూ ఫిర్యాదును మూసివేసే ఘటనలు కూడా కనిపిస్తున్నాయి. అలాంటి సందర్భాల్లో ప్రజలు మళ్లీ అదే గ్రీవెన్స్‌పై అభ్యంతరం తెలియజేయడం, రీఓపెన్ చేయించడం లేదా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం ద్వారా న్యాయం కోరే అవకాశం ఉంది.

### ప్రజలు గుర్తుంచుకోవాల్సిన విషయాలు:

- సమస్యకు సంబంధించిన ఫోటోలు, ఆధారాలు జతచేయాలి.- సరైన వివరాలతో ఫిర్యాదు నమోదు చేయాలి.- గ్రీవెన్స్ నంబర్‌ను భద్రంగా ఉంచుకోవాలి.- సమస్య పరిష్కారం కాకపోతే మళ్లీ ఫిర్యాదు చేయాలి లేదా ఉన్నతాధికారులను ఆశ్రయించాలి.ప్రభుత్వం కల్పించిన ఈ ప్రజా ఫిర్యాదుల వేదికను ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకుంటే ప్రభుత్వ సేవలు మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో అందే అవకాశం ఉందని అధికారులు సూచిస్తున్నారు.

## గురుకులంలో సీట్ల భక్తికి దరఖాస్తుల ఆహ్వానం



కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు జులై 31కంబదూరు మండలంలో ఆంధ్రప్రదేశ్ నూతిమడుగు ఏపీ గురుకుల బాలుర పాఠశాలలో 2026- 27 విద్యా సంవత్సరానికి మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు6వ తరగతిలో రెండు 8వ తరగతిలో రెండు సీట్లు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు అర్హత కలిగిన విద్యార్థులు ఆగస్టు 1వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు పాఠశాలలు దరఖాస్తులు సమర్పించాలని సూచించారుఆగస్టు 7న నిర్వహించే రాత పరీక్షలో ప్రతిభ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు దరఖాస్తుల తో పాటు విద్యార్థి తల్లిదండ్రుల ఆధార్ కార్డులు స్టడీ సర్టిఫికేట్ కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను తప్పనిసరిగా జత చేయాలని పేర్కొన్నారుమరిన్ని వివరాలను నూతిమడుగు లోని ఏపీ గురుకుల బాలుర పాఠశాల కార్యాలయాన్ని సంప్రదించాలని ప్రిన్సిపల్ కోరారు"

## డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి - మాజీ ఎంపీ తలారి రంగయ్య

- మంత్రి లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్



కళ్యణదుర్గం గోవిందు జులై 31అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ కు వైసీపీ నేతల వినతిపత్రంకూటమి ప్రభుత్వ హయాంలో జరిగిన డీఎస్సీ పరీక్షల్లో భారీ అక్రమాలు జరిగాయని, దీనిపై తక్షణమే సీబీఐ (సిబిఐ ) విచారణ జరిపించాలని మాజీ పార్లమెంట్ సభ్యులు, కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య డిమాండ్ చేశారు. ఈ అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలన్నారు.ల్లా కలెక్టరేట్ లో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత



వెంకట్రామిరెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, మాజీ ఎమ్మెల్యేలు వై. విశ్వేశ్వర్ రెడ్డి, కే. పెద్దారెడ్డి, గుంతకల్లు నాయకురాలు నైరుతి రెడ్డి, జిల్లా పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి, వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, ఇతర నాయకులతో కలిసి జాయింట్ కలెక్టర్ కు విజ్ఞాపన పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ.లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని మండిపడ్డారు. విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3,000 భృతిని తక్షణమే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు వైసీపీ పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు.

## ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సీపీఆర్ అవేర్‌నెస్ కార్యక్రమం - ప్రాణం కాపాడటమే పరమావధి




విజయవాడ జులై 31(విజయవాడ (ఆంధ్రప్రదేశ్):అత్యవసర పరిస్థితుల్లో ఒకరి ప్రాణాన్ని కాపాడేందుకు ఉపయోగపడే 'సీపీఆర్' (కార్డియో పల్మనరీ రిససిటేషన్) విధానంపై ప్రజలు, విద్యార్థుల్లో అవగాహన పెంచడం ఎంతో అభినందనీయమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. గ్రో రైట్స్ , శ్వాస ఫ్యూచర్ రూట్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక హర్ష వాస్కులర్ సెంటర్ హాస్పిటల్‌లో ప్రత్యేకంగా సీపీఆర్ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ లక్ష్మీశ ఆధ్వర్యంలో సదస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహకులు కలెక్టర్ లక్ష్మీశను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గుండెపోటు లేదా ఊపిరి ఆగిపోయిన అత్యవసర సమయాల్లో ప్రాథమిక చికిత్సగా అందించే సీపీఆర్ ఒకరి అమూల్యమైన ప్రాణాన్ని కాపాడగలదని స్పష్టం చేశారు. ప్రమాదాలు జరిగినప్పుడు వైద్యులు వచ్చేలోపు చేసే ఈ చిన్న ప్రక్రియ ఎంతోమందిని బ్రతికిస్తుందని చెప్పారు.ఇలాంటి అవగాహన సదస్సులు విద్యార్థులకు, సాధారణ ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, ప్రతి ఒక్కరూ సీపీఆర్ చేయడం నేర్చుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమాజానికి ఎంతో ఉపయోగపడే ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టిన గ్రూ రైట్స్, శ్వాస, ఫ్యూచర్ రూట్స్ సంస్థల ప్రతినిధులను, హర్ష వాస్కులర్ సెంటర్ యాజమాన్యాన్ని ఆయన అభినందిస్తూ.. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరుకుంటూ 'ఆల్ ది బెస్ట్' తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు, నిర్వాహక సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలు జరగకుండా భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి రీజినల్ ఫైర్ ఆఫీసర్ రత్నబాబు



విజయవాడ జులై 31 విజయవాడ నగరపాలక సంస్థ రీజినల్ ఫైర్ ఆఫీసర్ రత్నబాబు ఆధ్వర్యంలో ఎం.జి.రోడ్డులోని ఆర్ఎస్ బ్రదర్స్ షోరూమ్‌లో శుక్రవారం ఉదయం ఆకస్మిక అగ్నిమాపక భద్రతా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా భవనంలో ఏర్పాటు చేసిన పలు అగ్నిమాపక పరికరాలు సక్రమంగా పనిచేయడం లేదని అధికారులు గుర్తించారు.ఈ సందర్భంగా రీజినల్ ఫైర్ ఆఫీసర్ రత్నబాబు మాట్లాడుతూ, ప్రజలు అధిక సంఖ్యలో రాకపోకలు సాగించే వాణిజ్య సముదాయాలు, షోరూములు, షాపింగ్ మాల్స్‌లో



అగ్నిమాపక భద్రతా పరికరాలు ఎల్లప్పుడూ పనిచేసే స్థితిలో ఉండాలని తెలిపారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించడంలో అగ్నిమాపక పరికరాల నిర్వహణ అత్యంత కీలకమని పేర్కొన్నారు.తనిఖీలలో గుర్తించిన లోపాలను ఆర్ఎస్ బ్రదర్స్ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి, పని చేయని అగ్నిమాపక పరికరాలను వెంటనే మరమ్మతులు చేయించి పూర్తి స్థాయిలో పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా అన్ని అగ్నిమాపక వ్యవస్థలను నిర్వహించాలని సూచిస్తూ యాజమాన్యానికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, వీఎంసీ ఫైర్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## స్పెయిన్ లో చదరంగం పోటీలో అత్యుత్తమ రేటింగ్ సాధించిన శ్యామ్యూల్..

కోచింగ్ కోసం ఏడాది పాటు స్వంత నగదు అందించిన ఎమ్మెల్యే అమిలినేని



కళ్యణదుర్గం పతినిధి బి గోవిందు జులై 31అనంతపురం జిల్లా కు చెందిన 13 ఏళ్ల శ్యామ్యూల్ నోబుల్ చదరంగం క్రీడలో రాణిస్తున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు బాలుడి ప్రతిభను గుర్తించి మరింత మెరుగైన శిక్షణ కోసం ఏడాది పాటు కోచింగ్ ఫీజు మొత్తం తానే అనేదించగా మెరుగైన రేటింగ్ సాధించేందుకు స్పెయిన్ దేశంలో జరిగే రేటింగ్ పోటీల్లో పాల్గొని ఒక నెలలోనే అత్యుత్తమ రేటింగ్ ఏలో పాయింట్లు సాధించడం గొప్ప విషయంఆంధ్రప్రదేశ్‌కు చెందిన అత్యంత ప్రతిభావంతులైన యువకులలో ఒకరైన సీఎం (కాండిడేట్ మాస్టర్) శామ్యూల్ స్టీఫెన్ నోబుల్ నమ్మశక్యం కాని ఘనత సాధించాడు. శామ్యూల్ కేవలం ఒకే నెలలో ఆడిన మూడు టోర్నమెంట్‌లలో ఏకంగా 453.2 ఎలో పాయింట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. జూలై నెల ప్రారంభంలో శామ్యూల్ రేటింగ్ 2011 కాగా, ఇప్పుడు ఈ భారీ 453.2 ఎలో పాయింట్ల పరుగుతో అతని లైవ్ రేటింగ్ 2464.2 కి చేరుకుంది.జూలై 4 నుండి 12 వరకు జరిగిన విఐఐ ఓపెన్ ఇంటర్నేషనల్ వాలెన్సియా క్యూనా డెల్ అజెడ్రెజ్ - గ్రూప్ ఏ' లో అతను 6/9 స్కోరు చేసి 178.80 ఎలో పాయింట్లను సాధించాడు. ఆ వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా, జూలై 13 నుండి 21 వరకు జరిగిన 'శశ వి.ఐ ఓబర్ట్ ఇంటర్నేషనల్ సంత్ మార్టి 2026 గ్రూప్-ూా' లో పాల్గొని, 6.5/9 స్కోరుతో 181.6 ఎలో పాయింట్లను సంపాదించాడు. ఆ తర్వాత కూడా అస్సలు అలసట లేకుండా, జూలై 22 నుండి 30 వరకు జరిగిన '50 ఓపెన్ ఇంటర్నేషనల్ డి'ఎస్కాక్స్ విలా డి సిట్జెస్ గ్రూప్ ఎ' లో ఆడి, 5/9 స్కోరుతో మరో 92.8 ఎలో పాయింట్లను సాధించాడు.రేస్ (=ూజజు) అకాడమీలో శామ్యూల్‌కు శిక్షణ ఇవ్వడం కోసం ఒక సంవత్సరం కోచింగ్ ఫీజును చెల్లించిన కల్యాణదుర్గం (ఆంధ్రప్రదేశ్) ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి,వారి ఎస్ఆర్సి (ఎస్.ఆర్.సి) ట్రస్ట్‌కు ప్రత్యేక అభినందనలు. ఈ మద్దతు ఇలాగే కొనసాగాలని, శామ్యూల్ మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుందాం.

## లింగపాలెం మండలంలో కల్రాయనగూడెం హిందూ స్మశాన వాటికని అభివృద్ధి పనులను పరిశీలించిన టిడిపి యువ నాయకులు నందిగామ సీతారామ్ తిలక్



ఏలూరు జిల్లా ,లింగపాలెం ,ఏలూరు జిల్లా లింగపాలెం మండలం కలరాయనగూడెంలో హిందూ స్మశానవాటిక అభివృద్ధి పనులను టిడిపి యువ నాయకులు నందిగం సీతారాం తిలక్ (బాబి) దగ్గర ఉండి పరిశీలించారు. కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, హిందూ స్మశానవాటికల అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించే లక్ష్యంతో చేపట్టిన ఈ పనులు స్థానికుల ప్రశంసలు అందుకుంటున్నాయని బాబి తమ హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో యువ నాయకులు నందిగం సీతారాం తిలక్ (బాబి) తో పాటు ముసునూరి.రాము, నందిగం చినబాబు, బొల్లిన సుధ తదితర టిడిపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రోత్సహించేందుకే విద్యాచక్రం ద్వారా కానుకగా సైకిల్ అందిస్తున్నాం..ఎమ్మెల్యే అమిలినేని



కళ్యణదుర్గర్ ప్రతినిధి బి గోవిందు జులై 31మధ్యాహ్న భోజనం దగ్గర నుంచి గరిట, జగ్గు, గుడ్డుపైన కూడా తన పేరు, బొమ్మతో నీచ రాజకీయం చేశాడు.విద్యార్థులకు సేవ చేసే భాగ్యం కలగడం నా అదృష్టంచిన్నారులు బ్యాగులు మోసుకుని నడుచుకుంటూ వెలుతుంటేచూసి బాధ కలిగి నేడు సైకిళ్లు అందిస్తున్నావైసీపీ ప్రభుత్వంలో విద్యావ్యవస్థను నాశనం చేశారు.అందరికి అమ్మవడి అని ఒక్కరికి ఇచ్చి నమ్మక ద్రోహం చేశారు.కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా ఒక ఇంట్లో ఎంతమంది చదువుతుంటే అందరికీ తల్లికివందనం అందించాంనాలుగవ రోజు గ్రామీణ విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యేవైసీపీ ప్రభుత్వం అమ్మవడి 5500 కోట్లు ఇస్తే కూటమి ప్రభుత్వం తల్లికివందనం 10,190 కోట్లు అందించాం30,000 మంది అంగన్వాడీ టీచర్లకు కూడా తల్లికివందనం ఇచ్చాంఎస్సార్సీ సంస్థ తరుపున ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు 5కోట్ల రూపాయల ఖర్చుతో 7300 సైకిళ్లు పంపిణీవిద్యార్థుల భవిష్యత్తుకు తోడుగా ఉండి విద్యకు ప్రాధాన్యత కల్పించి వారికి మరింత ప్రోత్సాహం అందించడం కోసం సరైన రవాణా సౌకర్యం లేక పాఠశాలలకు నడుచుకుంటూ వెళ్తున్న గ్రామీణ ప్రాంతాల 9,10 తరగతి, ఇంటర్ విద్యార్థులకు కానుకగా సైకిళ్లు అందిస్తున్నామని గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి మధ్యాహ్న భోజనం పేరును కూడా జగన్ పేరుపెట్టుకుని, చివరికి గుడ్డు,గరిట, జగ్గుపై బొమ్మలు వేయించుకోవడమే కాకుండా పిల్లలకు ఇచ్చే బ్యాగు, పుస్తకాలు, బెల్టు, టై పై కూడా బొమ్మలు వేసుకుని రాజకీయం చేసాడని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.నేడు నాలుగవ రోజు గ్రామీణ విద్యార్థులకు ప్రోత్సాహక కానుకగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అందిస్తున్న సైకిళ్ల పంపిణీ బ్రహ్మసముద్రం మండలం గుండిగానిపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించగా టీడీపీ మండల, స్థానిక నాయకులు ఎమ్ ఈ ఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందంతో కలసి పాల్గొని సైకిళ్లు విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో అందరికి అమ్మవడి అని చెప్పి తీరా అందించే సమయానికి ఒక్క ఇంట్లో ఒక్కరికే ఇచ్చి వారి చదువులను తుంగలో తొక్కాడన్నారు.కేవలం అమ్మవడి పథకం ద్వారా కేవలం 5500 కోట్లు అందించారని,కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు తల్లిదండ్రుల బాధలు తెలుసుకుని అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంట్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్ చదివే విద్యార్థులు ఎంతమంది ఉంటే అందరికి తల్లికివందనం అందిస్తామని హామీ ఇచ్చి నేడు 10,190 కోట్లు కేటాయించి ప్రతి తల్లి ఖాతాకు జమ చేసి నిబద్ధత చాటుకున్నారని అందులో కూడా చాలీ చాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న 30,000 మంది అంగన్వాడీ ఉపాధ్యాయులకు అందించి కూటమి ప్రభుత్వం గొప్ప మనసు చాటుకుందని తెలిపారు..అంతే కాకుండా గతంలో విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేసి ఉపాధ్యాయులను బ్రాంది షాపుల వద్ద ఉంచారని అన్నారు..ఎన్నికల ముందు గ్రామాలకు వెళ్లిన సందర్భంలో చాలా చోట్ల విద్యార్థులు పుస్తకాల బ్యాగులు మోసుకుని నడుచుకుంటూ రావడం చుసి బాధ కలిగి అనాడే అనుకున్నా విద్యార్థులకు ఏదో ఒక రాకంగా వారి ఇబ్బందులు తొలగించాలని నిర్ణయించుకున్నానని నేడు వారికి సైకిళ్లు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ప్రతి విద్యార్థి భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని, వారికి అనవసరపు పనులకు కేటాయించకుండా చదువుకునేందుకు ఎక్కువ సమయం కేటాయించి వారి బంగారు భవిష్యత్తుకు బాసటగా నిలవాలన్నారు.మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ దేశ విదేశాలు తిరిగి లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని, మన ప్రాంతంలో ఎంతో మంది ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాల వెళుతున్నారని, తిమ్మసముద్రం ప్రాంతంలో ఇప్పటికే ఉన్న 1200 ఎకరాలను మరో 3000 ఎకరాలు భూమి తీసుకుని రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటు చేయబోతున్నారని తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని అంతే కాకుండా ఈ ప్రాంథంలో భూములు ధరలు పెరుగుతాయన్నారు.బీటీపీ పనులు ఆలస్యం కావడానికి కారణం భూములు కోల్పోయిన రైతులకు పరిహారం ఇవ్వడంలో నిర్లక్ష్యం కారణంగా ఆలస్యం అయిందని, దాదాపు15 నెలల కాలంలో ప్రతి ఎకరాను గుర్తించి పూర్తి స్థాయిలో ప్రభుత్వానికి పంపామని త్వరలోనే వారికి పరిహారం అందిస్తామని, ముఖ్యమంత్రి ఇప్పటికే ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల చేసి 2028 నాటికి బీటీపీ పూర్తిచేసేలా ప్రకటించారని తెలిపారు.కుందుర్పి మండలం వెంకటంపల్లి గ్రామం నుంచి నిజవల్లి గ్రామానికి రోడ్డు వేయించమని ఒక ఇంటర్ అమ్మాయి ఏడ్చి అడిగిందని వెంటనే ఎస్సార్సీ సభ్యులను పిలిచి సమస్య పరిష్కరించాలని సూచించగా ఒక నెలలోపు బస్సులు నడిచేలా రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చానన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



## కమీషనర్ ఆదేశాలతో దేవరకొండ రోడ్డులో భారీ ఎత్తున ఆక్రమణల తొలగింపు.

### ఫుట్‌పాత్‌లు పాదచారుల కోసమే... ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి. వంశీ కృష్ణ ఆదేశాల మేరకు నగరంలో ట్రాఫిక్‌ను సజావుగా నిర్వహించడం, పాదచారులకు సురక్షితమైన రాకపోకలు కల్పించడం, ప్రజా రహదారులను ఆక్రమణల నుంచి విముక్తం చేయడం లక్ష్యంగా నేడు ప్రత్యేక ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా డీఈఓ కార్యాలయం నుండి దుప్పలపల్లి రోడ్డు వరకు ప్రధాన రహదారిపై నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో సుమారు 46 ఆక్రమణలను తొలగించడంతో పాటు మూడు ప్రధాన జంక్షన్లను పూర్తిగా క్లియర్ చేశారు.రహదారులు, కూడళ్లు మరియు ఫుట్‌పాత్‌లపై ఏర్పాటుచేసిన అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రజల రాకపోకలకు అనువుగా మార్చారు.ఈ సందర్భంగా ప్రధాన రహదారుల వెంట ఉన్న దుకాణాలు, వాణిజ్య సంస్థల యజమానులకు మున్సిపల్ అధికారులు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. షెడ్లు, సైన్ బోర్డులు, ఫ్లెక్సీలు, డబ్బా బంకులు, ప్రకటన బోర్డులు, వస్తువుల ప్రదర్శనలు, ఇతర తాత్కాలిక నిర్మాణాలను ఫుట్‌పాత్‌లు లేదా రహదారులపై ఏర్పాటు చేయరాదని హెచ్చరించారు.ఫుట్‌పాత్‌లు పూర్తిగా పాదచారుల వినియోగం కోసమే అని, వాటిపై ఎటువంటి ఆక్రమణలు ఉండకూడదని అధికారులు పేర్కొన్నారు.ఫుట్‌పాత్‌లు ఆక్రమించబడటంతో ప్రజలు రోడ్డుపై నడవాల్సిన పరిస్థితి ఏర్పడి ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ సౌలభ్యం మరియు నగర క్రమబద్ధీకరణ దృష్ట్యా ఇటువంటి ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.ప్రధాన రహదారుల వెంట వ్యాపారం నిర్వహిస్తున్న ప్రతి దుకాణదారుడు తమ ఆక్రమణలను స్వచ్ఛందంగా వెంటనే తొలగించుకోవాలని, లేనిపక్షంలో మున్సిపల్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆక్రమణలను తొలగించడంతో పాటు సంబంధిత చట్టాల ప్రకారం జరిమానాలు విధించడం, అవసరమైతే తదుపరి చట్టపరమైన చర్యలు కూడా చేపడతామని హెచ్చరించారు.నగర ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పరిశుభ్రమైన, క్రమబద్ధమైన, సురక్షితమైన రహదారులు ఫుట్‌పాత్‌లను అందుబాటులో ఉంచేందుకు ఇటువంటి ప్రత్యేక డ్రైవ్‌లు నగరంలోని అన్ని ప్రధాన రహదారులు, కూడళ్లు మరియు రద్దీ ప్రాంతాల్లో నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు, వ్యాపారులు మున్సిపల్ కార్పొరేషన్‌కు సహకరించి ప్రజా స్థలాలను ఆక్రమణల రహితంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ జి. శ్రీనివాస్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, మున్సిపల్ జవాన్లు మరియు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## గోదావరి వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది -- మంత్రిడాక్టర్ ధనసరి అనసూయ సీతక్క



ములుగు జిల్లామంగపేట లోకల్ గైడ్రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,మహిళా,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్,ఐటిడిఏ పిఓ లెనిన్ వస్తల్ టోప్పో లతో కలిసి మంగపేట లో గోదావరి వరద ప్రవాహాన్ని,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు.అనంతరం వరద ముంపు ప్రాంతాల బాధితులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు.ఈ సందర్భంగా మంగపేట గోదావరి కరకట్ట నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి,బ్యాక్‌వాటర్ ప్రభావంతో ముంపునకు గురయ్యే ప్రాంతాలకు చెందిన 28 కుటుంబాల 112 మందిని పునరావాస కేంద్రాలకు తరలించి కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు.ఇంగా గోదావరి నదిలో వరద ప్రవాహం క్రమంగా పెరుగుతున్నందున,నది పరివాహక ప్రాంతాల్లోకి వరద నీరు చేరే అవకాశం ఉందని మంత్రి తెలిపారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయక చర్యలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న వరద బాధితులకు ఆహారం,తాగునీరు,వైద్య సేవలు,పారిశుద్ధ్య సౌకర్యాలు సహా అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.బాధితులను పరామర్శించిన మంత్రి,వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ముంపు బాధితులకు శాశ్వత ప్రాతిపదికన ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని హామీ ఇచ్చారు.ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం మంగపేట గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ సతీమణి,ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన క్రీస్తుశేషులు హైమదీ కుటుంబాన్ని మంత్రి సీతక్క పరామర్శించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్,మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి,ఆర్డీవో కృష్ణవేణి,తహసిల్దార్ తోట రవీందర్,పంచాయతీ రాజ్ స్టేట్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య,మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెట్టిపల్లి వెంకటేశ్వర్లు,జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు మురుకుట్ల నరేందర్, జిల్లా ఆత్మ కమిటీ సభ్యులు గాదె శ్రావణ్ కుమార్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాడిషా ఆదినారాయణ, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ పాయం అనిత, మండల మహిళా అధ్యక్షురాలు శానం నిర్మల, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షులు హిదయతుల్ల, ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లికొండ యాదగిరి,స్థానిక ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు,నాయకులు,అన్ని అనుబంధ సంఘాల నాయకులు,మహిళ నాయకురాళ్ళు,తదితరులు పాల్గొన్నారు.

## కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన మున్సిపల్ వైస్ చైర్మన్- రాజా ప్రసాద్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిని నందికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రాజా ప్రసాద్ సందర్శించారు, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ఆదేశాల మేరకు హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ హరికృష్ణతో రోగులకు అందించే మందులు , డ్యూటీ డాక్టర్ల సమయపాలనపై సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి సీఎంఓ డాక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగులకు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని ఎటువంటి వదంతులను నమ్మవద్దని ఆసుపత్రిలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు, అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావలసిందిగా సూచించారని, అలాగే రోగులకు నాణ్యమైన వైద్యం అందించవలసిందిగా కోరారని తెలిపారు, ప్రతిపక్ష పార్టీలు నిరాధరణ ఆరోపణలు చేయవద్దని, ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతీసే విధంగా ఆరోపణలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని వచ్చే ఎన్నికలలో ఓటుతో బుద్ధి చెప్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ చందులాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి డాక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీని సందర్శించిన మంత్రులు, ఎమ్మెల్యేలు వరద నీటి చేరికపై ప్రాజెక్టు అధికారులతో సమీక్ష



నిజామాబాద్ జిల్లా ప్రతినిసి (లోకల్ గైడ్ ), ఆగస్టు 01 : నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం పోచంపాడ్ లో గల శ్రీరాంసాగర్ రిజర్వాయర్ ను శనివారం రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐ.టీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, మైనింగ్, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, కలెక్టర్ భవేష్ మిశ్రా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తదితరులు జిల్లా ఉన్నతాధికారులతో కలిసి సందర్శించారు. ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలతో ఎగువ ప్రాంతం నుండి ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్న వరద ప్రవాహాన్ని (ఇన్ ఫ్లో) పరిశీలించారు. రిజర్వాయర్లో నీటి మట్టాన్ని పరిశీలించి ప్రాజెక్టుకు చెందిన అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎగువన గల గైక్వాడ్, విష్ణుపురి ప్రాజెక్టులు, బాలేగాం, బాబ్లీ బ్యారేజీలతో పాటు కడెం తదితర ప్రాజెక్టుల మిగులు జలాలు గోదావరి ద్వారా వచ్చి చేరుతుండటంతో ఎస్సారెస్పీలో నీటి మట్టం పెరిగిందని అధికారులు మంత్రుల దృష్టికి తెచ్చారు. ఇప్పటికిప్పుడు వర్షాలు నిలిచిపోయినా, మరో 48 గంటల వరకు వరద నీరు ఇన్ ఫ్లో రూపంలో వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్సారెస్పీ పూర్తి స్థాయి నీటి మట్టం1091.00 అడుగులు, 80 టీఎంసిలకు గాను, ప్రస్తుతం 1072.30 అడుగులు, 27.376 టీఎంసిల వద్ద నీరు నిలువ ఉందని తెలిపారు. పరీవాహక ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో ఎగువ ప్రాంతాల నుండి శనివారం మధ్యాహ్నం సమయానికి85వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోందన్నారు. ప్రాజెక్టులో నీటి నిల్వలను బట్టి ఆయకట్టు పంటలకు ఏ మేరకు నీటిని విడుదల చేయాలని అన్న విషయమై రెండు మూడు రోజులలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అయితే, గత మూడు సంవత్సరాలతో పోలిస్తే ఎస్సారెస్పీలో ఈసారి కొంత తక్కువ మేరకే నీటి నిల్వలు ఉన్నాయని, ఆయకట్టు రైతులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. గత సంవత్సరం ఇదే సమయానికి రిజర్వాయర్ లో 38 టీఎంసీల నీరు నిలువ ఉండగా, ప్రస్తుతం 27 టీఎంసీలకే పరిమితం అయ్యిందన్నారు. నిజానికి 112 టీఎంసీల పూర్తి స్థాయి సామర్థ్యంతో నిర్మించబడిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో పూడిక చేరడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం 80 టీఎంసీలకు పడిపోయిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఎస్సారెస్పీ లో పూడిక తొలగింపు ప్రక్రియను చేపట్టి నీటి నిల్వ సామర్థ్యాన్ని పునరుద్ధరించేందుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, ఈ విషయమై అతి త్వరలోనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడించారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఎస్సారెస్పీ, శ్రీశైలం, నాగార్జున సాగర్ తదితర ప్రాజెక్టులు దశాబ్దాల కాలంగా చెక్కు చెదరకుండా లక్షలాది ఎకరాల ఆయకట్టుకు నీరందిస్తున్నాయని గుర్తు చేశారు. కానీ గత ప్రభుత్వ హయాంలో 2019 లో నిర్మించిన మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం బ్యారేజీలు మాత్రం 2022 నాటికే కూలిపోయాయని మంత్రి ఉత్తమ్ కుమార్ ఆక్షేపించారు. వీటి అవసరం లేకుండానే ఎల్లంపల్లి రిజర్వాయర్ లోకి 20 టీఎంసీ ల నీరు వచ్చి చేరిందని అన్నారు. మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం బ్యారేజీల విషయంలో తమ ప్రభుత్వానికి ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. పై బ్యారేజీలలో నీటిని నిలువ చేసే పరిస్థితి లేదని నిపుణులు చెబుతున్నారని, అన్ని విషయాలను శాస్త్రీయంగా, సాంకేతికపరంగా సమగ్ర పరిశీలన జరిపి మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం బ్యారేజీలను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ బ్యారేజీల విషయంలో తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఇటీవల ఢిల్లీలో అత్యున్నత స్థాయిలో జరిగిన నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ, కేంద్ర జల సంఘం సమావేశాల్లోనూ ఏకీభవించడం జరిగిందని మంత్రి తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలతో ప్రజలపై ఎనలేని భారం మోపిందని ఆక్షేపించారు. మేడిగడ్డ పంప్ హౌజ్ ల ద్వారా గత ప్రభుత్వం 60 టీఎంసీల నీటిని ఎత్తిపోస్తే ఒక్క కరెంట్ బిల్లు రూపంలోనే 3వేల కోట్ల రూపాయల ఛార్జీలు అయ్యాయని అన్నారు. పంప్ హౌజ్ ల ద్వారా నీటిని ఎత్తిపోస్తే బ్యారేజీలను ఎందుకు నిర్మించారని ప్రశ్నించారు. అసంబద్ధ నిర్ణయాలతో ప్రజాధనం వృథా చేసిన వారే, ప్రస్తుతం తమ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాగా, ఎస్సారెస్పీ సందర్శనకు వచ్చిన మంత్రులకు కలెక్టర్ భవేష్ మిశ్రా, సీ.పీ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ భుజంగరావు, ఎస్సారెస్పీ సీ.ఈ సునితాదేవి తదితరులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ మాజీ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.




## నాలుగు దశాబ్దాలకు పైగా ఇన్నాసమ్మ సేవలు చిరస్మరణీయం..

### పెద్దవూర మండల విద్యాశాఖ అధికారి తరి రాము

### పాఠశాలలో రికార్డ్ అసిస్టెంట్ ఇన్నాసమ్మ పదవీ విరమణ




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ .నాగార్జునసాగర్ సెయింట్ జోసెఫ్ పాఠశాలలో సుదీర్ఘకాలం పాటు సేవలందించిన రికార్డ్ అసిస్టెంట్ ఇన్నాసమ్మ పదవీ విరమణోత్సవం శనివారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం భావోద్వేగ వాతావరణం మధ్య అభినందనల వేదికగా మారింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దవూర మండల విద్యాశాఖ అధికారి తరి రాము,తిరుమలగిరి సాగర్ విద్యాశాఖ అధికారి శ్రీను ప్రత్యేకంగా పాల్గొని సాలువాతో ఘనంగా సన్మానించి,పదవి విరమణ శుభాకాం క్షలు తెలిపారు,అనంతరం మాట్లాడు తూ ప్రభుత్వ,ప్రైవేట్ రంగాలలో ఏదైనా ఉద్యోగంలో సుదీర్ఘకాలం పాటు ఒకే నిబద్ధతతో పనిచేయడం అంత సులభం కాదు.కానీ,ఇన్నాసమ్మ సుమారు 42 సంవత్సరాల సుదీర్ఘ సేవా కాలంలో ఏనాడు విధుల్లో అలసట ప్రదర్శించ కుండా,ఎంతో బాధ్యతా యుతంగావ్యవహరించారు పాఠశాల అభివృద్ధిలో,విద్యార్థుల ప్రగతిలో సిబ్బంది పాత్రఎంత ముఖ్య మో ఇన్నాసమ్మ పనితీరు నిరూపించిం ది,ఉద్యోగ విరమణ తర్వాత సంపూర్ణ ఆరోగ్యంతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు,ఈ వేడుకకు అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధా నోపా ధ్యాయులు,సిస్టర్ లలిత మాట్లాడుతూ మా పాఠశాలలో గత నాలుగు దశాబ్దాలకు పైగా ఒక కుటుంబ సభ్యురాలిగా ఇన్నాసమ్మ సేవలు అందించడం మాఅందరికీ గర్వకారణం పాఠశాలకు సంబంధిం చిన ప్రతీ రికార్డును,పనులను ఎంతో నిజాయితీతో,బాధ్యతగా పూర్తి చేసేవారు,వారి సేవలను పాఠశాల యాజమాన్యం ఎప్పటికీ మరువలేదువారు చూపిన అంకితభావం రాబోయే తరాలకు,తోటి సిబ్బందికి ఎంతో ఆదర్శప్రాయం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ఎంతగానో అలరించాయి,ఈ వీడ్కోలు కార్యక్రమం లో కుర్మా రెడ్డి,పైలాన్ కాలనీ ప్రభుత్వ మోడల్ హై స్కూల్ ప్రధానోపాధ్యా యులు శేషు,పాఠశాల ఉపాధ్యాయ బృందం,స్థానిక ప్రము ఖులు,విద్యార్థులు పాల్గొని ఇన్నాస మ్మకు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

## కాళేశ్వరం రివర్స్ పంపింగ్ లో భాగమైన రాంపూర్ పంపు హౌజ్ మోటార్లు నడపడాన్ని స్వాగతిస్తున్నాం

**రివర్స్ పంపింగ్‌ను వృథా అని విమర్శించిన వారే ఇప్పుడు నా=న్రా వరద కాలువకు రివర్స్ పంపింగ్ చేస్తున్నారు.**

**వరద కాలువను నిండుగా నింపి జగిత్యాల, నిజామాబాద్ జిల్లాలో సుమారు 2 లక్ష ల ఎకరాల ఆయకట్టుకు నిరంతర సాగునీరు అందించాలి.**

**ఐ మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగష్టు 01: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన రాంపూర్ పంప్‌హౌస్‌ను ప్రారంభించి వరద కాలువలోకి నీటిని ఎత్తిపోస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నామని, ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.కూలిపోయిందని, ఉపయోగం లేదని, లక్ష కోట్ల రూపాయలు వృథా అయ్యాయని కాళేశ్వరం ప్రాజెక్టుపై నిరంతరం దుష్ప్రచారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వమే నేడు అదే కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన రాంపూర్ పంపు హౌజ్ మోటార్లు స్టార్ట్ చేయడం వారు చేస్తున్న దుష్ప్రచారం అంతా తప్పని తేలిపోయింది అని మాజీ మంత్రి అన్నారు.శనివారం రాంపూర్ పంప్‌హౌస్ మోటార్లను ప్రారంభించి గోదావరి జలాలను ఎస్ ఆర్ ఎస్పీ వరద కాలువలోనికి ఎత్తిపోస్తున్నారని, రాంపూర్ పంప్‌హౌస్ కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమనే విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తించాలన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం దూరదృష్టితో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అవసరాన్ని నేడు ప్రభుత్వ చర్యలే మరోసారి రుజువు చేస్తున్నాయని పేర్కొన్నారు.అలాగే వరద కాలువపై ఉన్న రాజేశ్వర్ రావు పేట పంప్‌హౌస్ ను కూడా వెంటనే ప్రారంభించి శ్రీ రాం సాగర్ ప్రాజెక్టు వరకు మొత్తం వరద కాలువను పూర్తి నీటితో నింపి తద్వారా వరద కాలువ నుండి చెరువులు కూడా నింపాలని ప్రభుత్వాన్ని కోరారు.గత వారం రోజులుగా సమృద్ధిగా కురిసిన వర్షాల కారణంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు లోకి నీటి ప్రవాహం పెరిగి ప్రస్తుతం 25 టి ఎం సి లకు చేరుకుందని , ఇంకా ఇన్‌ఫ్లో కొనసాగుతున్న నేపథ్యంలో ఎస్ ఆర్ ఎస్ పి పై ఉన్న లక్ష్మి లిఫ్ట్, వేంపల్లి లిఫ్ట్, బోదేపల్లి లిఫ్ట్, చౌట్పల్లి హన్మంత్ రెడ్డి,గుత్ప లిఫ్ట్,అలీసాగర్ లిఫ్ట్ లను అన్నింటిని వెంటనే ప్రారంభించి నిజామాబాద్ జిల్లాలోని చెరువులు నింపి రైతాంగానికి నిరంతర సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాజకీయ విమర్శలకు అతీతంగా రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యంగా ఉండాలని, కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి సామర్థ్యాన్ని వినియోగించి తెలంగాణ రైతాంగానికి సమృద్ధిగా సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కోరారు.

## బస్టాండ్ లో ఏర్పడిన గుంతతో పొంచి ఉన్న ప్రమాదం...




బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఆర్టిసి బస్టాండ్ ఆవరణలో ఏర్పడిన గుంతవలన పెను ప్రమాదం పొంచి ఉందని బెల్లంపల్లి కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు గౌస్,నాయకులు అజ్గర్,షకీల్ లు ఆందోళన వ్యక్తం చేశారు.గత మూడు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా బస్టాండ్ లోపటి భాగంలో ఆర్టీసీ కంట్రోలర్ డ్రైవర్ లు,కండక్టర్ లు నిలబడే చోట భారీ గుంత పడిందని,దీంతో ప్రయాణికులకు భద్రత లేకుండా పోయిందని వారు పేర్కొన్నారు.బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ శనివారం బస్టాండ్ ను సందర్శించారు,సంతోషం కానీ బస్టాండ్ వద్ద ఏర్పడిన గుంత ప్రాంతాన్ని పూర్తిగా సంరక్షించేందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని అడిగారు. బెల్లంపల్లి సింగరేణి ఏరియా స్టోర్స్ వద్ద బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని కోరారు.ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ పక్షాన మీతో విన్నవించుకుంటున్నాం సింగరేణి జీఎం మందమరి ఏరియా జి ఎం రాధాకృష్ణ,ఆర్టీసీ ఎండి వచ్చి సందర్శించారు కానీ ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. గుంత ఏర్పడిన ప్రాంతంలో పూర్తి రక్షణ చర్యలు తీసుకొని ప్రయాణికుల ప్రాణాలు కాపాడాలని కోరారు.గతంలో సింగరేణి ప్రాంతమైన పట్టణంలో గతంలో బొగ్గు బావులైన 24డీప్ 35డీప్ బొగ్గు బావులు అండర్ గ్రౌండ్ లో నడిచాయని,అవి బంద్ అయిన తర్వాత ఆ ఏరియా సింగరేణి అధికారులు లాంగ్వార్ ఏరియాగా ప్రకటించారని,ఈ విధంగా 2వసారి గుంత పడిందని,ఇప్పటికైనా ప్రయాణికులకు ప్రాణ నష్టం జరగకుండా ఎమ్మెల్యే చొరవతో ఆ బస్టాండ్ ను అక్కడ నుంచి తొలగించి సురక్షితమైన స్థలానికి మార్చాలని నూతన బస్టాండ్ నిర్మించేందుకు పట్టణంలో అనువైన ఎన్నో ప్రభుత్వ స్థలాలు ఉన్నాయని ఆయన తెలిపారు.

## రొంపల్లిలో నకిలీ డీఏపీ కలకలం.

### - 49 బస్తాల ఎరువులు స్వాధీనం.

### - వ్యవసాయ అధికారుల ఫిర్యాదుతో కేసు నమోదు.

- బంట్వారం ఎస్ఐ విమల.



లోకల్ గైడ్/బంట్వారం: మండలంలోని రొంపల్లి గ్రామంలో నకిలీ డీఏపీ ఎరువుల విక్రయం వెలుగులోకి రావడం రైతుల్లో ఆందోళనకు గురిచేసింది. పెద్దెముల్ గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద నుంచి పలువురు రైతులు కొనుగోలు చేసిన డీఏపీ ఎరువులను మండల వ్యవసాయ అధికారి శ్రావ్య పరిశీలించగా అవి నకిలీవని ప్రాథమికంగా గుర్తించారు. వెంటనే అధికారులు అప్రమత్తమై మొత్తం 49 బస్తాల డీఏపీ ఎరువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై వ్యవసాయ అధికారి శ్రావ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెద్దెముల్ గ్రామానికి చెందిన పోలరాజు తండ్రి పోల నర్సింలుపై కేసు నమోదు చేసినట్లు బంట్వారం ఎస్ఐ విమల తెలిపారు. నకిలీ ఎరువుల విక్రయం వెనుక మరెవరైనా ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచిస్తూ, లైసెన్స్ ఉన్న ఎరువుల దుకాణాల నుంచే ఎరువులు కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని కోరారు. నాణ్యతపై అనుమానం వచ్చిన వెంటనే వ్యవసాయ శాఖకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\